RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 20.04.2024 | సంపుటి : 10 సంచిక : 281 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

మా ఎమ్మెల్యేలను ముట్టుకుంటే జాగ్రత్త

నేను హైటెన్షన్ వైర్ లాంటి వాడిని ● ఇక్కడున్నది రేవంత్ అని తెలుసుకో ● పాలమూరు నుంచి గెలిచినా కేసీఆర్ చేసిందేమీ లేదు

ప్రాజెక్టులు కట్టకుండా ఎండబెట్టిన ఘనుడు ఆయన ● కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్‌తో కలసి బీజేపీ కుట్రలు

ప్రజలను బానిసలు చేసిన గజ్వేల్ దొరలు, గద్వాల గడీల దొరసాని ● మహబూబ్‌నగర్ ర్యాలీలో ముఖ్యమంత్రి విమర్శలు

మహబూబ్‌నగర్‌బ్యూరో(జనంసాక్షి): కేసీఆర్‌కు కాలం చెల్లిందని.. కారు షెడ్డుకు పోయిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ వార్నింగ్ ఇచ్చారు. మా ఎమ్మెల్యేలను కంచె వేసి కాపాడుకుంటాం. ఇక్కడున్నది రేవంత్ రెడ్డి. ఈ సాయం త్రానికి నీ దొడ్లో ఎంతమంది ఎమ్మెల్యేలు ఉంటారో లెక్క పెట్టుకో అని కేసీఆర్‌కి రేవంత్ సవాల్ విసిరా రు. మహబూబ్‌నగర్‌లో ఎంపీ అభ్యర్థి వంశీచం ద్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. మా ఎమ్మెల్యేలను ముట్టుకో.. మాడి మసైపోతావు అంటూ హెచ్చరిం చారు. పార్లమెంటులో నోరు లేకపోయినా పాల మూరులో ఇల్లు లేకపోయినా 2009 లోక్‌సభ ఎన్నికల్లో కేసీఆర్‌ను పాలమూరు ప్రజలు గెలి పించారని చెప్పారు. కృష్ణానది పక్కనే ప్రవహి స్తున్న పాలమూరులో ఎందుకు ప్రాజెక్టులు కట్టలేదని ప్రశ్నించారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి అవ కాశాల్లో సహకరించలేదన్నారు. పరిశ్రమలను జిల్లాకు తీసుకురాలేదని కానీ మళ్లీ కేసీఆర్ ఓట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. ఎంపీ శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్‌లో పాలమూరు గురించి మిగతా 2లో..

మాడి మసై పోతారు:రేవంత్

భారాస, భాజపాలను హెచ్చరించిన సీఎం

ఎర్రకోటపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే

- జూన్ 9న రాహుల్ ప్రధాని కావడం ఖాయం
- కేసీఆర్ మోడీ తెలంగాణను దోచుకున్నారు
- మానుకోటలో కాంగ్రెస్ జెండా ఎగరాలి
- రుణమాఫీ, 500 బోనస్ ఇచ్చి తీరుతాం
- తెలంగాణలో పదేళ్లు కాంగ్రెస్‌దే ప్రభుత్వం
- కేసీఆర్ ఆటలు ఇక సాగనీయం
- కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్

మహబూబాబాద్(జనంసాక్షి): ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని, రాహుల్‌గాంధీ ప్రధానిగా జూన్ 9న ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించడం చాలా అవసరమన్నారు. అలాగే ఇచ్చిన హామీ మేరకు మిగతా 2లో..

ఓటేస్తే ఒట్టు..

నాగాలాండ్ ఎంపీ స్థానంలో పోలింగ్‌శాతం 'సున్నా'

ఆరు జిల్లాల్లో ఓటేయని 4 లక్షల మంది ఓటర్లు

20 మంది ఎమ్మెల్యేలు కూడా..

- ప్రత్యేక రాష్ట్ర డిమాండే కారణం
- ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది లేదు
- ముఖ్యమంత్రి నెయిఫియు రియో

కోహిమా(జనంసాక్షి): సార్వత్రిక ఎన్నికలు తొలి దశలో భాగంగా దేశవ్యాప్తంగా 102 స్థానాలకు శుక్రవారం పోలింగ్ జరిగింది. బెంగాల్, మణిపుర్‌లలో పలుచోట్ల స్వల్ప ఘర్షణలు మినహా ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. అయితే, నాగాలాండ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఎన్నికల్లో మాత్రం 6 జిల్లాల్లో 'సున్నా శాతం' పోలింగ్ నమోదుకావడం గమనార్హం. స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు లక్షల మంది ఓటర్లు ఈ ప్రక్రియకు దూరంగా ఉన్నారు. దీంతో ఎన్నికల సిబ్బంది తొమ్మిది గంటలపాటు నిరీక్షించి వెళ్లిపోయారు. నాగాలాండ్‌లో ఆరు జిల్లాల పరిధిలో నాగా తెగకు చెందిన వారున్నారు. రాష్ట్రంలో మొత్తం 13.25 లక్షల ఓటర్లు ఉండగా.. మిగతా 2లో..

ముగిసిన తొలి విడత ఎన్నికల సమరం

పలుచోట్ల స్వల్ప హింసాత్మక ఘటనలు మినహా ప్రశాంతం..

60శాతం పోలింగ్ నమోదు

దిల్లీ(జనంసాక్షి): సార్వత్రిక ఎన్నికల సమరంలో తొలి విడత పోలింగ్ శుక్రవారం ముగిసింది. పలుచోట్ల స్వల్ప హింసాత్మక ఘటనలు మినహా ప్రశాంతంగా జరిగింది. సాయంత్రం 5గంటల వరకు 59.7% పోలింగ్ నమోదైనట్లు మిగతా 2లో..

ధనిక రాష్ట్రం ఉత్తిమాటలు

- వంద రోజుల్లో రుణమాఫీ చేస్తామని చెప్పలేదు
- ఇచ్చిన హామీని త్వరలో అమలు చేస్తాం
- తప్పుడు ప్రచారం చేస్తే కేసులే..
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్(జనంసాక్షి): రుణమాఫీ వంద రోజుల్లో చేస్తాం అనలేదని.. కానీ రుణమాఫీకి కట్టుబడి ఉన్నాం.. త్వరలోనే రుణమాఫీ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆర్థిక వెసులుబాటు చూసుకుంటున్నామని తెలిపారు. మేడిగడ్డ కూలింది అంటే.. అది ప్రజల లక్ష కోట్ల సొమ్ము ఉందన్నారు. ప్రజలకు తెలియకూడదా..? దాచి పెటడం సరికాదన్నారు. ఫోన్ ట్యాపింగ్ అత్యంత ప్రమాదకరమని, ఆర్థిక ప్రయోజనాల కోసం పౌరుల జీవితల్లోకి చొరబడ్డారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌లో చాలా మంది బ్లాక్ మెయిల్ చేశారని.. ఫోన్ లు విని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు అనేది తప్పు కాదా? అని ప్రశ్నించారు. పరిశ్రమలకు క్వాలిటీ కరెంట్ ఇస్తున్నామన్నారు. ఎవరికైనా సమస్య వస్తే..నా దృష్టికి తెండి ..పరిష్కారం చేస్తా అన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. అలాంటి వారిపై కేసులు పెడతామన్నారు. సమస్యలు పరిష్కారం చేసే ప్రభుత్వమ్ ఉండదని అంటున్నాడు కేసీఆర్.. లకిందులు తప్పన్సు చేసినా ధోకా లేదన్నారు. ట్యాక్స్.. ట్యాక్స్ పై భట్టి మిగతా 2లో..

రైతు రుణమాఫీపై మాట తప్పారు:కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): కపట నీతికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు.. ముఖ్యంగా యువతకు అరచేతిలో వైకుంఠం చూపించి తెలంగాణలో అధికారంలోకి వచ్చిందన్నారు. తమ 120 రోజుల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులతో సహా అందరికీ ద్రోహం చేయడం ప్రారంభించిందని ఎక్స్ వేదికగా విమర్శించారు. ప్రియాంక గాంధీ వంటి కాంగ్రెస్ అగ్రనాయకులు అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చారని, కానీ.. అధికారంలోకి వచ్చాక అసలు అటువంటి హామీ ఏమివ్వలేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట మార్చారని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ఫిబ్రవరి 1 నుంచి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అన్ని వార్తాపత్రికల మొదటి పేజీల్లో తమ జాబ్ క్యాలెండర్ గురించి ప్రకటనలు ఇచ్చింది. వాస్తవానికి బీఆర్ఎస్ హయాంలో భర్తీ చేసిన 30 వేల ఉద్యోగాలకు కేవలం నియామక పత్రాలను ఇచ్చి ఆ ఉద్యోగాలను కాంగ్రెస్ పార్టీ నిస్సిగ్గుగా తమ ఖాతాలో మిగతా 2లో..

శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో పంటలు దెబ్బతిన్నాయి. దీంతో శ్రీశైలం జాతీయ రహదారిపై నాలుగు చోట్లచెట్లు కూలాయి. మహేశ్వరం మండలం తుమ్మలూరు- కందుకూరు రహదారిపై నాలుగు కి.మీ మేర వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు పోలీసులు శ్రమించాల్సివచ్చింది ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షంలో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.



ప్రతీకార దాడులు

ఇరాన్‌పై ఇజ్రాయిల్ క్షిపణి దాడులు

ప్రకటించిన అమెరికా

ఎలాంటి మిసైల్ దాడి జరగలేదు: ఇరాన్

దాడులపై స్పందించని టెల్ అవీవ్

టెహ్రాన్(జనంసాక్షి): ఇజ్రాయెల్ అన్నంత పనీ చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల ఇరాన్ చేసిన దాడులకు ప్రతీకారంగా ఆ దేశం క్షిపణలను ప్రయోగించినట్లు అమెరికాకు చెందిన ఓ సైనికాధికారి వెల్లడించారు. ఇరాన్‌లో శుక్రవారం తెల్లవారుజామున పెద్ద ఎత్తున పేలుడు శబ్దాలు వినిపించినట్లు వార్తలు వెలువడిన కాసేపటికే సదరు అధికారి ఈ విధంగా స్పందించారు. తమ దేశంపై పరిమిత స్థాయిలో దాడికి దిగినా.. పరిణామాలు తీవ్రంగానే ఉంటాయని ఇజ్రాయెల్‌ను ఇరాన్ ప్రధాని ఇబ్రహీం రైసీ హెచ్చరించిన రోజు వ్యవధిలో ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. తాము మరింత భారీ దాడులకు దిగితే ఇజ్రాయెల్ మిగలదని ఆయన తేల్చి చెప్పారు. ఇరాన్‌లో మిగతా 2లో..

బీఆర్ఎస్‌కు మరో షాక్

సీఎం రేవంత్‌తో ఆ పార్టీ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ భేటీ

నేడు కాంగ్రెస్‌లో చేరుతారని ప్రచారం

లోక్ సభ ఎన్నికల ముందు గ్రేటర్‌లో బీఆర్ఎస్ కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారు. తాజాగా రాజేంద్ర నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మరోసారి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. శనివారం రేవంత్ సమక్షంలో చేరనున్నట్టు తెలుస్తోంది.

పూర్తి కథనం 12లో..

రెండోరోజూ అదే జోరు

కొనసాగిన నామినేషన్ల సందడి..

అసదుద్దీన్ ఒవైసీ, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, కిషన్‌రెడ్డి తదితరులు నామినేషన్‌లు దాఖలు

అనంతరం ర్యాలీలతో అభ్యర్థుల హోరు

మహబూబ్‌నగర్ లోక్‌సభ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా వంశీచంద్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి, తదితరులు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీ చంద్‌రెడ్డి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు భారాస అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్ రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతుకు రెండు సెట్ల నామినేషన్లు అందించారు. మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్,ప్రశాంత్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు కేఆర్ మిగతా 2లో..

కేసీఆర్ బస్సుయాత్ర

పర్యటన షెడ్యూల్ ఖరారు

22 నుంచి మే 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం

హైదరాబాద్(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అధినేత, కె.చంద్రశేఖర్‌రావు ఈనెల 22 నుంచి మే 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించనున్నారు. కెసిఆర్ బస్సు యాత్రకు అనుమతి మిగతా 9లో..

సీబీఐ కేసులోనూ అప్రూవర్‌గా శరత్ చంద్రారెడ్డి

లిక్కర్ కేసులో మరో కీలక పరిణామం

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఢిల్లీ లిక్కర్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీబీఐ నమోదు చేసిన కేసులో శరత్ చంద్రారెడ్డి అప్రూవర్ గా మారారు. ఈ కేసులో పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న శరత్ చంద్రారెడ్డి అప్రూవర్ గా మారినట్లు సీబీఐ వర్గాలు తాజాగా వెల్లడించాయి. ఆ మేరకు ఈ రోజు ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ముందు 164 సెక్షన్ కింద శరత్ చంద్రారెడ్డి వాంగ్మూలం మిగతా 2లో..

చేనేత కార్మికులకు తీపికబురు

బకాయిల కింద రూ.50 కోట్లు విడుదల

హైదరాబాద్(జనంసాక్షి): చేనేత కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. చేనేత కార్మికులకు చెల్లించాల్సిన బకాయిల్లో రూ.50 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. పెండింగ్‌లో ఉన్న మిగతా బకాయిలను కూడా వీలైనంత త్వరలోనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది బతుకమ్మ చీరలకు సంబంధించి మిగతా 2లో..

ప్రసాదం కోసం అష్టకష్టాలు

- చిలుకూరు ఆలయానికి పోటెత్తిన భక్తులు
- భారీగా ట్రాఫిక్ జామ్‌తో తీవ్ర ఇబ్బందులు
- ప్రసాద వితరణ నిలిపివేసిన అర్చకులు

హైదరాబాద్(జనంసాక్షి): నగర శివారులోని చిలుకూరు బాలాజీ ఆలయం వైపు వెళ్లే మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. గరుడ ప్రసాద వితరణపై విస్తృత ప్రచారం నేపథ్యంలో చిలుకూరు బాలాజీ ఆలయానికి మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
20.04.2024

ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తాం

ఉప్పల శ్రీనివాస్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): ఆర్యవైశ్యుల అభ్యున్నతికి అన్నివిధాలుగా కృషి చేస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన పూర్వ తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్(ఐవీఎఫ్) అంతర్జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఉప్పల ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ముఖ్యమంత్రి రేవంత్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి, ఆయా వర్గాల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేద, పేద ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా నిలవాలన్న ఉద్దేశంతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఆర్యవైశ్యులంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని, లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలని ఈ సందర్భంగా సీఎం పిలుపునిచ్చారు. ఉప్పల శ్రీనివాస్ గుప్తా కాంగ్రెస్ గూటికి చేరడం శుభపరిణామనని తెలిపారు. అనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. అక్కడే ఉన్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావులను వారు కలిశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఐవీఎఫ్ స్టేట్ జనరల్ సెక్రెటరీ పబ్బా చంద్రశేఖర్, ట్రెజరర్ కొడిపాక నారాయణ, కటకం శ్రీనివాస్, ఐవీఎఫ్ యూత్ ప్రెసిడెంట్ కట్టా రవికుమార్, ట్రెజరర్ నరేష్ గుప్తా తదితరులున్నారు.

రెండోరోజూ అదే జోరు

సురేష్ రెడ్డి, ఎమ్మెల్యే, డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, గణేశ్ గుప్తా, నిజామాబాద్, జగిత్యాల జడ్పీ చైర్మన్లు పాల్గొన్నారు. ఈ పసందర్భంగా బిఆర్ఎస్ మాత్రమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. అలాగే పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ నామినేశన్ వేశారు. ఈ సందర్భగా మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అనంతరం మాట్లాడిన ఆయన.. ఎంపీగా గెలిపిస్తే పెద్దపల్లి ప్రజలకు సేవ చేస్తానన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో తుపాకీ తూటాలకు ఎదురు నిలిచిన వ్యక్తి కాకా వెంకటస్వామి అన్నారు. నిరుపేదలకు పట్టాలు ఇచ్చి గుడిసెలు వేయించిన ఘనత కాకా వెంకట స్వామి దన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని చూసి కన్నుమూస్తానని కాక చెప్పారు..కానీ వచ్చిన తెలంగాణను కేసీఆర్ సర్వనాశనం చేశారని విమర్శించారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వ లేదన్నారు. వచ్చిన తెలంగాణను కేసీఆర్ అప్పుల పాలు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఒక్క సారి అవకాశం ఇస్తే..పెద్దపల్లి ఎంపీగా ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు.హైదరాబాద్ లోక్‌సభ ఎంఐఎం అభ్యర్థిగా అసదుద్దీన్ ఒవైసీ, నాగర్‌కర్నూల్ భారాస అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, సికింద్రాబాద్ భాజపా అభ్యర్థిగా కిషన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.ఖమ్మం భాజపా అభ్యర్థి వినోద్‌రావు, పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీ కృష్ణ, భారాస అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, నిజామాబాద్ భారాస అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్, భువనగిరి సీపీఎం అభ్యర్థిగా ఎండీ జహంగీర్, భాజపా అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్, మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీ చంద్‌రెడ్డి నామినేషన్ పత్రాలు సమర్పించారు.నామినేషన్ దాఖలు చేసిన అనంతరం సికింద్రాబాద్ భాజపా అభ్యర్థి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎంపీగా మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. చివరి శ్వాస వరకు భాజపా జెండా కోసం పని చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణలో అన్ని పార్టీల కంటే భాజపా ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, భాజపా మధ్యే పోటీ అని, భారాసకు డిపాజిట్లు కూడా దక్కవని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతికహక్కు లేదన్నారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

మా ఎమ్మెల్యేను ముట్టుకుంటే జాగ్రత్త

ఏనాడు మాట్లాడలేదన్నారు. ప్రజలు కారును బొంద తీసి పాతి పెట్టారని ఎద్దేవా చేశారు. కారును తూకం పెట్టి అమ్ముడేనని సెటైర్లు గుప్పించారు. రేవంత్ రెడ్డి హై టెన్షన్ వైర్ అని చెప్పారు. ఎమ్మెల్యేలను కంచె వేసి కాపాడుకుంటానని స్పష్టం చేశారు. ఇది ఆడబిడ్డల ప్రభుత్వమని.. స్వయం సహాయక బృందాలతో మహిళా సంఘాలను ఆదుకున్నామని తెలిపారు.కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోయినా తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టంచేశారు. కేంద్రం నుంచి రూ.30 వేల కోట్లు రాబట్టి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. గజ్వేల్ దొరలు - గద్వాల గడీల దొరసాని ప్రజలను బానిసల్లాగా మార్చుకున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో పాలమూరుకి మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. పాలమూరుకి ఇప్పుడు సువర్ణ అవకాశమొచ్చిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధించే బాధ్యత తమదని తెలిపారు. మా బిడ్డగా అడుగుతున్న...ఒక్కసారి పాలమూరులోని రెండు పార్లమెంటు స్థానాలను గెలిపించాలని కోరారు. బీజేపీ నేత డీకే అరుణ మోదీ పార్టీలో ఉందన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు తేలేకపోయిందని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద శాపనార్థాలు పెడుతున్నారని మండిపడ్డారు. 100 రోజులు కాకమునుపే ప్రభుత్వాన్ని కులదోయాలని బీఆర్ఎస్, బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. పదేళ్లు రాష్ట్రంలో కేసీఆర్, కేంద్రంలో మోదీ పాలమూరుకు చేసిందేమీ లేదన్నారు. నాడు పలుగు, పారాబట్టి పాలమూరు నుంచి వలసలు పోయేవారని చెప్పారు. నేడు అదే పాలమూరు బిడ్డ నాయకుడై దేశం నలుమూలలు తిరిగి పాలమూరు ప్రతిష్ఠ పెంచారని అన్నారు. వంశీ చంద్ రెడ్డి ని, మల్లు రవిని లక్ష మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ని గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.పాలమూరు కోసం అనేక ప్రాజెక్టులు చేపట్టాం. వేళ్లుగా ఈ జిల్లాను ఎడారిగా మార్చారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెచ్చారా? పార్లమెంటులో నిద్రపోవడానికా భారాసకు ఓటు వేయాలని రేవంత్ ప్రశ్నించారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కేవలం మూడునెలలు మాత్రమే అయ్యిందని, పిట్టల దొరకు తాతయ్యగా కేసీఆర్ తయారయ్యారని విమర్శించారు. పాలమూరుకు కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు. పనిలో పనిగా బీజేపీ అభ్యర్థి డీకే అరుణపైనా విరుచుకుపడ్డారు. పదేళ్లలో కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏం చేసిందని ప్రశ్నించారు. ఢిల్లీలో మోడీ, గల్లీలో కేసీఆర్ పాలనను చూశామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని, తమను ఓడించేందుకు ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. లక్ష మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంపీ ఎన్నికల్లో పాలమూరులో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ పాలమూరు నుంచి గెలిచి చేసిందేమి లేదని విమర్శించారు. పాలమూరును కేసీఆర్ నిర్లక్ష్యం చేశాడని... పాలమూరు లిఫ్ట్ ను కూడా పూర్తి చేయలేదన్నారు. గతంలో పాలమూరుకు మంత్రి పదవులు కూడా దక్కలేదని.. డీకే అరుణ కూడా ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని విమర్శించారు. పాలమూరు అభివృద్ధి కావలంటే 2 ఎంపీ సీట్లలో కాంగ్రెస్ గెలిపించాలని కోరారు సీఎం రేవంత్. వంశీచంద్ రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు.

ప్రసాదం కోసం అష్టకష్టాలు

భారీగా భక్తులు పోటెత్తారు. మాసబ్‌ట్యాంక్ నుంచి మెహదీపట్నం, నానల్ నగర్, లంగర్‌హౌస్, సన్‌సిటీ, అప్పా జంక్షన్ మీదుగా చిలుకూరు ఆలయం వరకు 10 కి.మీ పైగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. వాహనాదారులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలిలోని ఔటర్ రింగ్ సర్వీస్ రోడ్డు కూడా వాహనాలతో నిండిపోయింది. దాదాపు లక్ష మంది వరకూ వాహనాల్లో వెళ్లినట్లు అంచనా వేస్తుండగా.. పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దేందుకు యత్నించారు.

రుణమాఫీపై మాట తప్పారు

వేసుకుంటోంది. అన్ని పోటీ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తామన్న హామీపై యూ టర్న్ తీసుకుంటూ.. టెట్ పరీక్ష ఫీజును రూ.400 నుంచి రూ.2వేలకు పెంచింది. బల్మూరి వెంకట్ వంటి ఆ పార్టీ నాయకులను ఎన్నో కోర్టు కేసులు వేసి.. అనేక పోటీ పరీక్షలు రద్దవ్వడానికి కారణమయ్యారు. నిరుద్యోగుల ఉసురు పోసుకుని, ప్రతిఫలంగా వెంకట్ ఎమ్మెల్సీ పదవిని అందుకున్నాడు. కానీ.. ప్రభుత్వ ఉద్యోగ ఆశావహులను మాత్రం దిక్కుతోచని స్థితిలో వదిలేసింది కాంగ్రెస్. ఆ పార్టీ అసలు రంగు ఇప్పుడిప్పుడే బయటపడుతోంది. తమని నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగ యువత గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చింది' అంటూ ట్వీట్ చేశారు.

ఎర్రకోటపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే..



రైతులకు ఆగస్ట్ 15లోగా 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. అలాగే 500 రూపాయల బోనస్‌తో ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. శుక్రవారం సాయంత్రం మహబూబాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు.ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఐదు అమలు చేశామని అన్నారు. మీరు ఓటేస్తే కాంగ్రెస్ ఎంపిగా బలరామ్ నాయక్ గెలిచి రాహుల్ ప్రధానిగా అయ్యేందుకు తోడ్పడుతాడని అన్నారు. విభజన చట్టం ప్రకారం.. రాష్ట్రానికి ప్రకటించిన హామీలను భాజపా సర్కారు నెరవేర్చలేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. కాజీపేటకు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీని మోదీ.. లాతూర్‌కు తరలించుకుపోయారని ధ్వజమెత్తారు. ఇలాంటి వాళ్లను లాత్ తన్నాలని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో కేడీని బండకేసి కొట్టారని, ఈ ఎన్నికల్లో మోడీని కొట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉంటుందని, తమను ఎవ్వరూ ఏమీ చేయలేరని అన్నారు. మానుకోటలో అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. మానుకోట కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ కంచుకోట. ఎంపీ ఎన్నికల్లోనూ సీపీఐ, సీపీఎం, జనసమితి పార్టీల మద్దతు తీసుకున్నాం. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను బండకేసి కొట్టారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన మోదీని కూడా గద్దె దించాలి. రాష్ట్రంలో కేసీఆర్ దోపిడీకి దిల్లీలో మోదీ సహకరించారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల దోపిడీ జరిగినా మోదీ చూస్తూ కూర్చున్నారు. అధికారంలోకి వచ్చిన పదేళ్ల తర్వాత మోదీ ప్రభుత్వం రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ ప్రకటించింది. తెలంగాణ ఏర్పాటును ప్రధాని మోదీ ఎన్నోసార్లు అవమానించారు. రాష్ట్ర ఏర్పాటు చెల్లదని పార్లమెంట్ సాక్షిగా అన్నారు. రాష్ట్ర ఏర్పాటునే ప్రశ్నించిన భాజపాకి ఎందుకు ఓటు వేయాలన్నారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఖర్చు చేసిన మోదీ సర్కార్.. మేడారం జాతరకు రూ.3 కోట్లు మాత్రమే ఇచ్చింది. భారాస- భాజపా కుమ్మక్కయ్యాయి. కవిత బెయిల్ కోసం మోదీతో కేసీఆర్ చేతులు కలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఆయన కాళ్లదగ్గర కేసీఆర్ తాకట్టు పెట్టారు. 42 ఎంపీ సీట్లు ఉన్న తెలుగు రాష్ట్రాలకు ఒకే ఒక్క కేంద్ర మంత్రి పదవి ఇచ్చారు. తెలంగాణ ఇస్తే.. ఏపీలో పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియాగాంధీ రాష్ట్రం ఇచ్చారు. కొన్ని నెలలపాటు మణిపుర్ మండిపోతుంటే మోదీ అటువైపు కూడా వెళ్లలేదు. రాహుల్ మాత్రం మణిపుర్ వెళ్లి అందరితో మాట్లాడారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోదీ.. ఖర్చులు మాత్రమే రెట్టింపు చేశారని సీఎం విమర్శించారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని, ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజాపాలన అందిస్తామని రేవంత్ పునరుద్ఘాటించారు. ఈ సభలో కేసీఆర్, మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దిగిపో దిగిపో అంటున్నావ్... ఉత్తగ వచ్చామా బిడ్డా అని కేసీఆర్‌కు రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. ఆగష్టు 15వ తేదీలోగా రైతులకు రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతులకు రూ. 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ ప్రాంతం విధ్వంసమైందని దుయ్యబట్టారు. తండ్రి రెడ్యానాయక్‌ను ఇంటికి పంపినట్టే బిడ్డ మాలోతు కవితను కూడా ఇంటికి పంపాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రాంత ప్రజలను ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకి లేదని చెప్పారు. తల్లిని చంపి బిడ్డను ఇచ్చారని మోదీ తెలంగాణను అవమాన పరిచారని ధ్వజమెత్తారు. అప్పుడు పార్లమెంట్‌లోతానే ప్రత్యక్ష సాక్షినని గుర్తుచేశారు. మేడారం మహాజాతరకు జాతీయ గుర్తింపు ఇవ్వబోమని చెప్పిన బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి ఓట్లు అడగడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఢిల్లీలో రైతులను మోదీ ప్రభుత్వం కాల్చి చంపిందని ఆరోపించారు. 100రోజుల్లో ఐదు గ్యారంటీలు అమలు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మంత్రులు సీతక్క, పొంగులేటి, తుమ్మల మాట్లాడుతూ కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రాన్ని దోచుకుని కుటుంబ పాలనకు శ్రీకారం చుట్టిన బిఆర్ఎస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లోనూ బొందపెట్టాలన్నారు. .

చేనేత కార్మికులకు తీపికబురు

అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు రూ.351 కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయి పడింది. దీంతో వేలాది కార్మిక కుటుంబాలు ఆందోళనకు గురయ్యాయి. సిరిసిల్లలో కార్మికులు వరుసగా ఆందోళనలు చేయడంతో పాటు బకాయిలను చెల్లించి తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పలుమార్లు అక్కడి కార్మికులు, ఆసాములతో చర్చలు జరిపారు. కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బకాయిలు విడుదల చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బకాయిలను విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు.

సీబీఐ కేసులోనూ అప్రూవర్‌గా శరత్ చంద్రారెడ్డి

నమోదు చేసినట్లు సీబీఐ వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ లిక్కర్ కేసులో గతంలో ఈడీ కేసులోనూ శరత్ చంద్ర రెడ్డి అప్రూవర్ గా మారి పలు కీలక విషయాలను వెల్లడించారు. ఇప్పుడు సీబీఐ కేసులోనూ శరత్ చంద్రారెడ్డి అప్రూవల్ గా మారడం కీలకంగా మారింది. ఢిల్లీ లిక్కర్ కేసులో సీబీఐ నమోదు చేసిన కేసులో ఇప్పటికే మాగుంట రాఘవ, దినేష్ అరోరాలు అప్రూవర్లుగా మారారు. తెలంగాణలో భూముల కొనుగోలు లావాదేవీల వ్యవహారాల్లో శరత్ చంద్రారెడ్డిని, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెదిరించారని ఇప్పటికే సీబీఐ ఆమెపై అభియోగాలు మోపింది. దీంతో ఈ కేసులో శరత్ చంద్రారెడ్డి అప్రూవర్ గా మారడంతో కవితకు సంబంధించిన పలు విషయాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

అబద్దాలతో పోటీపడుతున్న కాంగ్రెస్:హరీశ్

హైదరాబాద్(జనంసాక్షి): కాంగ్రెస్ పాలనలో అబద్దాల పోటీ కొనసాగుతోందని బిఆర్ఎస్ అగ్రనేత, సిద్దిపేట ఎంఎల్ఎ టి.హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతుల రుణమాఫీపై సిఎం, డిప్యూటీ సిఎం పోటీపడి అబద్దాలు మాట్లాడుతున్నారని ఎక్స్ వేదికగా విమర్శించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, నూరు అబద్దాలతో సమానమని మరోసారి నిరూపితమైందని వ్యాఖ్యానించారు. అబద్దాల్లో సిఎం రేవంత్ రెడ్డితో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క పోటీ పడుతున్నారన్నారు.

ఓటేస్తే ఒట్టు..

ఈ ఆరు జిల్లాల్లో 4,00,632 మంది ఉన్నారు. 20 శాసనసభ స్థానాల పరిధిలో మొత్తంగా 738 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ సమయం కేటాయించినప్పటికీ.. ఒక్కరు కూడా ఓటు వేయడానికి ముందుకురాలేదు. 20 మంది ఎమ్మెల్యేలూ ఓటు హక్కును వినియోగించుకోలేదని అధికార వర్గాలు పేర్కొన్నాయి .ప్రత్యేక రాష్ట్రం డిమాండు చేస్తూ నాగా తెగ ప్రజలు 2010 నుంచి పోరాటం చేస్తున్నారు. ఏడు గిరిజన తెగలు కలిసి ఈస్టర్న్ నాగాలాండ్ పీపుల్స్ ఆర్గనైజేషన్‌గా ఏర్పడి తమ గళాన్ని వినిపిస్తున్నాయి. ఎన్నోఏళ్లుగా తమ ప్రాంతం నిర్లక్ష్యానికి గురయ్యిందని చెబుతోన్న ఈఎన్‌పీవో.. ఏప్రిల్ 18 సాయంత్రం నుంచే నిరవధిక బంద్ పాటించాలని ఇటీవల ప్రకటించింది. దీంతో పోలింగ్ రోజున లక్షల మంది ఓటర్లు ఇళ్లకే పరిమితమయ్యారు. అధికారులు, అత్యవసర సేవలు మినహా రోడ్లపై ఏ ఒక్క వ్యక్తి, వాహనం కనిపించలేదు. అయినప్పటికీ అక్కడ శాంతియుత వాతావరణమే నెలకొందని అధికారులు వెల్లడించారు.తాజా పరిణామంపై నాగాలాండ్ ముఖ్యమంత్రి నెయిఫియు రియో స్పందించారు. ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది లేదని.. ఫ్రంటియర్ నాగాలాండ్ టెరిటరీ స్వయంప్రతిపత్తి కల్పించాలని ఇప్పటికే సిఫార్సు చేశామన్నారు. అయితే, 20 మంది ఎమ్మెల్యేలూ ఓటు వేయకపోవడంతో వారిపై చర్యలు తీసుకుంటారా? అన్న ప్రశ్నకు బదులిస్తూ.. తాము ఘర్షణ కోరుకోవడం లేదని సీఎం రియో స్పష్టంచేశారు.ఎన్నికల వేళ బంద్‌కు పిలుపునివ్వడాన్ని నాగాలాండ్ ఎన్నికల అధికారులు తప్పుపట్టారు.

ధనిక రాష్ట్రం ఉత్తిమాటలు

మాట్లాడుతూ.. తన లాంటి వాళ్ళు తపనతో రాష్ట్రాన్ని నిర్మించే పనిలో ఉన్నామన్నారు. తన లాంటి వాళ్ళను అడ్డుకోవడానికి కొందరు కుట్ర దారులు ట్యాక్స్.. %దీ% ట్యాక్స్ అని ఆరోపిస్తున్నారని తెలిపారు. ని పదేళ్ళలో అసలు పట్టించుకోలేదు.. డిండి.. నక్కల గండి లాంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. 10 లక్షల కోట్లు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాటలకు బట్టి కౌంటర్ ఇచ్చారు. నిజంగా తెలంగాణ మీద ప్రేమ ఉంటే.. ఖమ్మంలో 2 లక్షల ఎకరాల భూమి ఏపీకి ఇచ్చిందని తెలిపారు. ఆర్డినెన్స్ ఇచ్చి భూములు ఇచ్చేసిందన్నారు. అంబేద్కర్ ప్రాణహిత పూర్తి చేయడానికి 3 వేల ఎకరాలు భూ సేకరణ చేయాల్సి వుండే.. 10 ఏండ్లలో 10 లక్షల కోట్లు కాదు ఇచ్చిందని క్లారిటీ ఇచ్చారు. వాటా గా వచ్చిన డబ్బు 3 లక్షల 70 వేళా 235 కోట్లు అని తెలిపారు. నదిలో నా వాటా ఎంత అనేది తేల్చాలన్నారు. కానీ పదేళ్లు తేల్చలేదని, కేసీఆర్ ఢిల్లీకి వెళ్లినా.. నాజోలికి నువ్వు..నీ జోలికి నేను రాను అని మాట్లాడుకున్నారు తప్పితే.. వాటా కోసం అడగలేదన్నారు. పేదల నుండి తీసుకున్న అసైన్డ్ భూములు వెనక్కి ఇచ్చే ప్లాన్ చేస్తున్నామని భట్టి శుభవార్త చెప్పారు. పాదయాత్రలో హామీల అమలుకు శ్రీకారం చుడతామన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. అలాంటి వారిపై కేసులు పెడతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని.. ప్రజలు కూడా సరైన నిర్ణయం తీసుకోవాలి అంటే వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. ప్రజలను ఆందోళన కలిగించే ప్రచారం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.7 వేల కోట్ల బ్యాలెన్స్ ఉంది అంటున్నారు బీఆర్ఎస్ వాళ్ళు.. కాని అప్పటికే ఖజానా %-% 3960కోట్లు ఉందని తెలిపారు. రూ. 7 వేళా కోట్లు ఎవరు తిన్నారు.. ఎటు పోయాయి.. ఎవరి అకౌంట్ లోకి పోయాయి ? అని ప్రశ్నించారు. వాస్తవాలు కప్పిపుచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. నాలుగు నెలల్లో మేము రూ.26 వేళా కోట్ల అప్పులు కట్టినామన్నారు. రూ.3927 కోట్ల పవర్ సబ్సిడీ చెల్లించామన్నారు. డైట్.. మధ్యాహ్నం భోజనం నిధులు.. మహిళా సంఘాలకు నిధులు ఇచ్చామన్నారు. ఆర్థిక పరిస్థితిపై చర్చకు నేను సిద్ధమన్నారు. మార్చి నుండి 15673 మెగావాట్ల డిమాండ్ వచ్చిందని, అయినా.. కట్ లేకుండా పవర్ అందించామని క్లారిటీ ఇచ్చామన్నారు. ఏప్రిల్..మే లో కూడా పవర్ డిమాండ్ ఎంత పెరిగినా.. అందుబాటులో ఉంచాం విద్యుత్ అని తెలిపారు. ఎన్టీపీసీ నుండి విద్యుత్జ్ ఉత్పత్తి చేసి వినియోగదారులకు అందిస్తే.. 8 నుండి 9 రూపాయల యూనిట్ ఖర్చు అవుతుందన్నారు. కానీ సోలార్ పవర్ పెడితే.. 5 రూపాయలకే వచ్చే 25 ఏళ్లకు సప్లై చేస్తాం అంటున్నాయని, అధిక రేటు ఎందుకు పెట్టినట్టు అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వ్యవహారం పైశాచికతత్వం ఉందన్నారు. రూ. 20 కి యూనిట్ విద్యుత్ కొన్నదని అన్నారు. గ్రీన్ పవర్ ని రాష్ట్రానికి తక్కువ ధరకు అందిస్తామన్నారు. ఏడాది కూడా ఉండదు అంటాడు ఒకాయన.. సమస్యలు పరిష్కారం చేసే ప్రభుత్వమ్ ఉండదని అంటున్నాడు కేసీఆర్.. లకిందులు తప్పస్సు చేసినా ధోకా లేదన్నారు. అంబేద్కర్ ప్రాణహిత పూర్తి చేయడానికి 3 వేల ఎకరాలు భూ సేకరణ చేయాల్సి వుండే.. 10 ఏండ్లలో 10 లక్షల కోట్లు కాదు ఇచ్చిందని క్లారిటీ ఇచ్చారు. వాటా గా వచ్చిన డబ్బు 3 లక్షల 70 వేళా 235 కోట్లు అని తెలిపారు. నదిలో నా వాటా ఎంత అనేది తేల్చాలన్నారు. కానీ పదేళ్లు తేల్చలేదని, కేసీఆర్ ఢిల్లీకి వెళ్లినా.. నాజోలికి నువ్వు..నీ జోలికి నేను రాను అని మాట్లాడుకున్నారు తప్పితే.. వాటా కోసం అడగలేదన్నారు. పేదల నుండి తీసుకున్న అసైన్డ్ భూములు వెనక్కి ఇచ్చే ప్లాన్ చేస్తున్నామని భట్టి శుభవార్త చెప్పారు. పాదయాత్రలో హామీల అమలుకు శ్రీకారం చుడతామన్నారు. రుణమాఫీ వంద రోజుల్లో చేస్తాం అనలేదని.. కానీ రుణమాఫీకి కట్టుబడి ఉన్నాం.. త్వరలోనే రుణమాఫీ చేస్తామన్నారు. ఆర్థిక వెసులుబాటు చూసుకుంటున్నామని తెలిపారు. మేడిగడ్డ కూలింది అంటే.. అది ప్రజల లక్ష కోట్ల సొమ్ము ఉందన్నారు. ప్రజలకు తెలియకూడదా..? దాచి పెట్టడం సరికాదన్నారు. ఫోన్ ట్యాపింగ్ అత్యంత ప్రమాదకరమని, ఆర్థిక ప్రయోజనాల కోసం పౌరుల జీవితల్లోకి చొరబడ్డారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ లో చాలా మంది బ్లాక్ మెయిల్ చేశారని.. ఫోన్ లు విని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు అనేది తప్పు కాదా? అని ప్రశ్నించారు. పరి

మోడీ నియంతృత్వ పాలన పోవాలి

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- అంబేద్కర్ స్టేడియంలో ఎన్నికల ప్రచారం

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 19 (జనం సాక్షి) : మోడీ నియంతృత్వ పాలన పోవాలని, మానవతావాది రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అంబేద్కర్ స్టేడియంలో మంత్రి కాంగ్రెస్ నేతలతో కలిసి మార్నింగ్ వాక్ చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుతో కలిసి ప్రచారం ప్రారంభించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు వెలిచాల రాజేందర్‌రావులతో కలిసి శుక్రవారం నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో మార్నింగ్ చేశారు. ఇండోర్ స్టేడియం, యోగా సెంటర్లో క్రీడాకారులతో కలిసి ఆడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వివిధ సంస్థల ద్వారా నల్లధనాన్ని తీసుకోవడానికి ఎలక్ట్రోరల్ బాండ్లను రూపొందించామని నరేంద్ర మోడీ చెప్పడం నేరుగా అవినీతిని ప్రోత్సహించినట్టేనన్నారు. భారతీయ జనతా పార్టీ బలంగా ఉన్నామని చెప్పుకునే ఉత్తర భారత దేశంలో బిజెపి కోటలు బద్దలవుతుంటే, దక్షిణ భారతదేశం మీద అమిత్ షా నిఘా పెట్టి ఏర్పాట్లు చేయిస్తూ ఉన్నారని కిషన్ రెడ్డి అన్ని రాష్ట్రాలకు వచ్చిన మాదిరిగానే తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన నిధులు తప్ప, రాష్ట్రానికి ప్రత్యేకంగా తీసుక వచ్చిన నిధులు ఏమీ లేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం కూలిపోతుందని శాపనార్థాలు పెడుతున్నాడని, ఇంత ఈర్ష ఎందుకని, నిజంగా రైతుల మీద ప్రేమ ఉంటే, బిజెపి నల్ల చట్టాలను తెస్తామంటే వ్యతిరేకించినట్టు నటించి, మళ్లీ మద్దతు ఎందుకు ప్రకటించారని ప్రశ్నించారు. బిఆర్ఎస్, బిజెపి వారు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అంటే రైతులని, రైతులంటే కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. భారతీయ జనతా పార్టీ చెప్పినట్టు రెండు కోట్ల ఉద్యోగాలు ఏవి? నల్లధనం ఎటు పోయింది? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ , బిజెపి 10 సంవత్సరాల పాలనలో చేసిన అభివృద్ధి చెప్పి ఓట్లు అడగాలని రాముడు అందరివాడు రాముడిని రాజకీయాల్లోకి లాగి ఓట్లు అడుగుతున్నారన్నారు.

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బిజెపి వారు దేవుడి పేరు చెప్పి ఓట్లు అడగటం కాదు, గుడిలో ఉన్న దేవుడిని బజారులోకి తెచ్చారని మీరు చేసిన అభివృద్ధిని చెప్పి ఓట్లు అడగండని అవినీతిని ఎంతమంది ఇస్తామన్న నరేంద్ర మోడీ ఈరోజు మళ్లీ నల్లధనం గురించి మాట్లాడుతూ ఒక విధంగా నల్లధనాన్ని ప్రోత్సహిస్తూ ఉన్నాడని మెగా ఇండస్ట్రీస్ కృష్ణారెడ్డి 900 కోట్ల రూపాయల బాండ్లు, శరత్ చంద్రారెడ్డి 500 కోట్ల రూపాయల బాండ్లు, డిఎల్ఎఫ్ వారు 272 కోట్ల బాండ్లు బిజెపి ప్రభుత్వానికి ఇచ్చినారన్నారు. మొన్ననే రాష్ట్రంలో కెసిఆర్ అనే నియంతకు ప్రజలు బుద్ధి చెప్పినారని మే 13న మోడీ అనే నియంతకు ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాలా రాజేందర్ రావు మాట్లాడుతూ రాముడి ఫోటోలు బిజెపి వారి దగ్గర ఉంటే , రాముడు ఆత్మ కాంగ్రెస్ పార్టీ వైపు ఉందన్నారు. రెజ్లింగ్ ఫెడరేషన్ లో మహిళలు లైంగిక వేధింపులకు లోనైతే దేశం మొత్తం మీడియా రియాక్ట్ అయినంత ఎవరు కాలేదు, రెజ్లింగ్ ఫెడరేషన్ లో బిజెపికి చెందిన పార్లమెంటు సభ్యులు లైంగిక వేధింపులకు పాల్పడ్డారని గోల్డ్ మెడల్స్ సాధించిన రెజ్లర్లు ధర్నా చేస్తే వేధింపులకు పాల్పడ్డ బిజెపి పార్లమెంటు సభ్యుడిని పదవి నుండి తీసివేయకుండా చేస్తే ఢిల్లీలోని రేస్ కోర్స్ లోని ప్రధానమంత్రి ఇంటి ముందు పథకాలు ఉంచి ఏడ్చినారాన్నారు. కరీంనగర్లో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం మూడు సంవత్సరాల లో పూర్తి చేయాలనుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ల్యాండ్ ఇప్పించి, ఉడత భక్తిగా నా వంతు కోటి రూపాయల విరాళం ఇస్తానని అన్నారు. ఈ మార్నింగ్ వాకులో మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్ , నాయకులు వైద్యుల అంజన్ కుమార్ లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ యోగ , వాకార్లు, తదితరులు పాల్గొన్నారు.

రన్నింగ్ కామెంటరీ

తనిఖీల్లో జప్తు
రోజుకు వంద కోట్లు
కండ్లముందే ప్రత్యక్షం
ప్రజాస్వామ్యానికి తూట్లు
వెతుకుతున్నారు
పక్కదారులు
ఓటర్లు పారాహుషార్
చూడబోకండి నోట్లు
- పీఎస్ రవీంద్ర

కాసాని తరుఫున నామినేషన్ దాఖలు

చేవెళ్ల, ఏప్రిల్ 19 (జనంసాక్షి) : చేవేళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి బీ.ఆర్.ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తరపున శుక్రవారం ఆయన కుమారులు కాసాని వీరేష్, కాసాని సాయి రాజేంద్ర ప్రసాద్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు జి.నాగేందర్ గౌడ్, చినంగి వెంకటేశం ముదిరాజ్, మేకల భిక్షపతి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక గారికి ఒక సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. మరో దఫాలో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నామినేషన్ వేయనున్నారు. చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేరు మీద శుక్రవారం మంచి ముహూర్తం ఉన్నందున ఆయన తరపున కుమారులు కాసాని వీరేష్, సాయి రాజేంద్రప్రసాద్ ఒక సెట్ నామినేషన్‌ను రాష్ట్ర విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ జి.నాగేందర్ గౌడ్, కేంద్ర మత్స్యకారుల బోర్డు డైరెక్టర్, మాజీ ఎంపీపీ చినంగి వెంకటేశం ముదిరాజ్, సీనియర్ నాయకులు మేకల భిక్షపతి ముదిరాజ్ లతో కలిసి రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంకకు అందేశారు. కాగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మరో దఫాలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణుల ర్యాలీతో ఈ నెల 24 లేదా 25న నామినేషన్ దాఖలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ ర్యాలీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

గడపగడపకు పంచన్యాయాలు

- బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థుల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తాం
- కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కృషి చేస్తాం
- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో , ఏప్రిల్ : 19 (జనం సాక్షి) : తుక్కుగూడ సభలో రాహుల్ గాంధీ ప్రకటించిన పంచ న్యాయాల గ్యారంటీ కార్డు ప్రతి గడపకు చేరే విధంగా కార్యాచరణ తీసుకున్నామని సుడా చైర్మన్ , నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు పరచనున్న పంచ న్యాయాలను గడప గడపకు చేరే విధంగా బిజెపి, బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ శ్వేత పత్రం రిలీజ్ చేస్తానన్నట్టు చూశామని దామాషా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే నిధులు కాకుండా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో సంజయ్ చేసిన అభివృద్ధి ఏమీలేదన్న సంగతి ప్రజలకు వివరిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ ఎంపిగా ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షుడిగా పూర్తిగా వైఫల్యం చెందాడని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కరీంనగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం వల్లనే కరీంనగర్ స్మార్ట్ సిటీ కి సెలెక్ట్ అయ్యిందని దాన్ని వినోద్ కుమార్ తీసుకువచ్చినట్టు ప్రచారం చేసుకుంటున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇవన్నీ ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్, శ్రవణ్ నాయక్, బొబ్బిలి విక్టర్, సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, నేహాల్ అహ్మద్, కుర్ర పోచయ్య, జీడి రమేష్ , దండి రవీందర్, లయక్, మేకల నర్సయ్య, ఊరడి లత, ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, మహాలక్ష్మి, హసీనా, దన్న సింగ్, పొరండ్ల రమేష్ , విద్యాసాగర్, కాంతయ్య, కూన దామోదర్, పెద్దిగారి తిరుపతి, అస్తపురం రమేష్, షేహెన్న, నెల్లి నరేష్ , శిల్ప, మాసుంఖాన్, జిలకర రమేష్ , బషీర్, ఖలీల్, సిరాజొద్దిన్, ఇమామ్, సాయిరాం, సోహెల్, జమీల్, నేరెళ్ళ లక్ష్మణ్, శ్రీకాంత్ యాదవ్, మామిడి సత్యనారాయణ రెడ్డి, పున్న అనిల్, మంద మహేష్ ,ఇమ్రాన్, జమీల్, రాజ్ కోటి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీల్లో వేర్వేరుచోట్ల 16 లక్షల నగదు పట్టివేత

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 19 (జనం సాక్షి) : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ వెలువడినందున అక్రమ డబ్బు , మద్యం సరఫరా అరికట్టేందుకు కరీంనగర్ లోని పలుచోట్ల నిర్వహించిన వాహన తనిఖీల్లో సరైన ఆధారాలులేని 16,93,800 రూపాయలను పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని కరీంనగర్ 1,2,3 పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్ లు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ వన్ టౌన్ పరిధిలోని రాజీవ్ చౌక్ వద్ద కరీంనగర్ దుర్గమ్మగడ్డకు చెందిన జనగం సుమన్ కళ్యాణ్, (తండ్రి లింగయ్య) నుండి 7,00,000 రూపాయలు, కరీంనగర్ టూ టౌన్ పరిధిలోని గీతాభవన్ చౌరస్తా వద్ద మానకొండూర్ కి చెందిన నెల్లి భాస్కర్ నుండి 1,11,900 రూపాయలు, ఐబీ చౌరస్తా వద్ద, కరీంనగర్ కోతిరాంపూర్ కు చెందిన కొల ప్రదీప్ కుమార్, (తండ్రి సత్యనారాయణ) వద్ద నుండి 6,81,900. రూపాయలు, కరీంనగర్ త్రీ టౌన్ పరిధిలోని నిర్వహించిన తనిఖీల్లో కట్టారాంపూర్ కి చెందిన గాండ్ల సురేష్ (తండ్రిఅంత స్వామి) నుండి 2,00,000 రూపాయలను స్వాధీన పరుచుకుని తదుపరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు పంపించామని మూడు పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు జె.సరిలాల్, విజయ్ కుమార్, జాన్ రెడ్డి లు తెలిపారు.

దాడికి కుట్రనా? హత్యా పథకమా?

తుమ్మలపై దాడి కుట్రలో భాగం ఎవరిది?

- అన్ని వ్యూహాలు నేలకొండపల్లి మండల కేంద్రంగానే..
- ఆ వైద్యుడిని విచారిస్తే నిజాలు బట్టబయలు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, రాజకీయ దురంధరుడు తుమ్మల నాగేశ్వరరావు పై దాడి చేయాలనే నీతి మాలిన కుట్రలో బాగం పంచుకున్నది ఎవరనే ప్రశ్న ఖమ్మం జిల్లా ప్రజలను తీవ్రంగా వేధిస్తోంది. కేవలం అల్లరి మూకలు దాడి చేయడంతోనే ఆగిపోయేవారా? హత్య పథకం ఏమైనా వేశారా? అనే వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది. తుమ్మల నాగేశ్వరరావు గత 40 ఏళ్లుగా రాజకీయాలు చేస్తున్నారు. నాడు ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టులు బలంగా ఉండేవారు. వీరితోపాటు నక్సలైట్ల ప్రభావం సైతం జిల్లాపై అధికంగానే ఉండేది. అయిన ప్పటికీ తుమ్మలపై ఇలాంటి కుట్రలు ఏనాడు జరగలేదు. అధికార పార్టీలో ఉన్నా ప్రతిపక్ష పార్టీలతో ఘర్షణ వైఖరి అవలంబించేవారు కాదు. అన్ని పార్టీల నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉండి అజాత శత్రువుగా పేరు పొందారు. తుమ్మలకు నాడు తెలుగుదేశం పార్టీతో పాటు అన్ని పార్టీల్లోనూ అభిమానులు ఉండేవారు. ముఖ్యంగా ఆయన ఎజెండా అభివృద్ధి. దీంతో తుమ్మలను కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా అభిమానిం చేవారు వేల సంఖ్యలో ఉన్నారు. అలాంటి నాయకుడు పై దాడి చేయాలనే కుట్ర జరిగిందని తెలిసి అందరూ ఆశ్చర్యపోతున్నారు.

- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి) :

తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా గత ఎన్నికల్లో పోటీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఖమ్మం ఎమ్మెల్యే అభ్యర్థిగా తుమ్మల పేరు ప్రకటించిన నాటి నుండి ఆయనకు అనుకూలంగా పరిస్థితులు మారిపోయాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ తుమ్మల నెగ్గుతారని, ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తారనే ప్రచారం జోరందుకుంది. అందుకు తగినట్లుగానే ఖమ్మం నియోజకవర్గం లో ప్రజలు తుమ్మలకు బ్రహ్మరథం పట్టారు. ప్రచారానికి ఏ వీధికి వెళ్ళినా తుమ్మలకు ఘన స్వాగతం లభించింది. ఈ విషయాన్ని పసిగట్టిన అధికార పార్టీ నాయకులు కొందరు తుమ్మలపై దాడి చేయాలని కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. ఈ దాడికి వేరే వ్యక్తులు వ్యూహరచన చేస్తే బయటపడే అవకాశం ఉందని, నాడు ఉన్నతాధికారి నేతృత్వంలో నేలకొండపల్లి మండల పరిధిలో వైద్యునికి చెందిన మామిడి తోటలో ఈ కుట్రకు పురుడు పోశారు. అందుకు ఖమ్మం మార్కెట్ యార్డ్ వద్ద పలుమార్లు అల్లరి మూకలు రెక్కి నిర్వహించడం విస్మయానికి గురిచేస్తుంది. వారు అనుకున్న కుట్ర అనుకున్నట్లు సాగినట్లయితే తుమ్మల తీవ్ర గాయాల పాలై ఉండేవాడు. ప్రజల మనిషిపై ప్రజల మధ్యే దాడి చేయాలని చేసిన కుట్రలు భగ్నమయ్యాయి. అయితే కొత్తగా మరో అంశం తేరి మీదకు వచ్చింది. అసలు కుట్ర కేవలం దాడేనా..? లేకుంటే దాడి ముసుగులో అల్లరి మూకలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అంతమొందించాలని చూశారా అనే ప్రశ్న అందరి మనసులో మెదులుతుంది. ఈ విషయం బట్టబయలు కావాలంటే నాడు ఈ కుట్రకు వ్యూహరచన చేసిన అధికారిని, ఆ వైద్యుడిని కటకటాల్లోకి నెట్టి పూర్తిస్థాయి విచారణ జరిపిస్తే రాష్ట్రమే అవాక్కయ్యే సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

రైతు ముసుగులో దాడికి యత్నం.. ?

ఖమ్మం మార్కెట్ యార్డ్ వద్ద దాడి చేసి ఆ దాడిని రైతులపైకి నెట్టాలని వ్యూహరచన చేసినట్లు తెలుస్తోంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సమయంలో నాడు కొంతమంది రైతులను అరెస్టు చేశారు. నాడు రైతుకు సంకెళ్లు వేసింది నీ హయాంలోనే, మళ్లీ రైతులను ఓట్లు అడగడానికి ఎలా వస్తావు అంటూ దాడికి శ్రీకారం చుట్టాలని కుట్రపన్నారు. ఇలా చేస్తే అది సాధారణ దాడిగా ఉంటుందని, అధికార పార్టీ నాయకుల పై ఎంత మాత్రం అనుమానం రాదు అనేది వారి ఆలోచనగా తెలుస్తోంది.

ఆ ఇద్దరు జర్నలిస్టులు పాత్రధారులేనా..?

బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఆ రాజకీయ పార్టీతో అంట కాగిన ఇద్దరు జర్నలిస్టులు ఫోన్ టాపింగ్ వ్యవహారంలో పాలుపంచుకున్నట్లు సమాచారం. వారిలో ఒక జర్నలిస్టు భద్రాచలం కేంద్రంగా అనేక సెటిల్మెంట్లు చేసినట్లు సమాచారం. మరో జర్నలిస్టు అమాయక ప్రజల నుండి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పిస్తానని లక్షల్లో వసూలు చేసి కేసుల పాలయ్యాడు. ఆ కేసులు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయి. తుమ్మల గెలిస్తే వీరి భరతం పడతారని, ఎట్టి పరిస్థితుల్లో తుమ్మలను గెలవకుండా చేయాలని తమ వంతు ప్రయత్నాలు చేశారు. వారంలో మూడు రోజులపాటు ఇద్దరూ కలిసి నేలకొండపల్లి మండల పరిధిలోని ఫామ్ హౌస్ కి వెళ్లి అక్కడ రికార్డు అయిన నేతల వాయిస్ రికార్డులను తీసుకువచ్చి అధికారికి అందించినట్లు తెలుస్తోంది. అధికారితో ఇద్దరు ఎంతో అన్యోన్యమైన స్నేహ బంధాన్ని నేరుపుతూ తెలివిగా ఇతర సెటిల్మెంట్లు చేయించుకున్నారు. ఇదే నిజమైతే తుమ్మలపై దాడికి పన్నిన వ్యూహంలో సైతం ఆ ఇద్దరు భాగస్వాములే అయ్యే అవకాశం మెండుగా కనిపిస్తోంది. ఇప్పటికే దీనిపై పోలీసులు దృష్టి సారించినట్లు సమాచారం. కుట్ర జరిగిన రోజుల్లో వీరి ఫోన్ డేటా, సెల్ఫోన్ టవర్ లొకేషన్ లను సేకరిస్తున్నట్లు సమాచారం. పోలీసులు నేలకొండపల్లి మండల పరిధిలో ఉన్న ఆ ఫామ్ హౌస్ పై పూర్తిస్థాయిలో దృష్టి సారించి యజమానిని అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బండి సంజయ్ తరపున నామినేషన్

కరీంనగర్ బ్యూరో ఏప్రిల్ 19 (జనం సాక్షి) : కరీంనగర్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి బండి సంజయ్ తరపున బిజెపి నాయకుడు బండ రమణారెడ్డి శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతికి ఒక సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు. కలెక్టర్ ఛాంబర్ లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆయన అందించారు. రమణారెడ్డి వెంట మాజీ ఎమ్మెల్యే బుడిగే శోభ, బిజెపి నాయకులు గంగాడి కృష్ణారెడ్డి, ప్రతాప రామకృష్ణ , డి శంకర్ పాల్గొన్నారు. పోలీస్ అధికారులు మూడంచెల భద్రత వ్యవస్థను కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు. టౌన్ ఏసిపి నరేందర్ నేతృత్వంలో బందోబస్తు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కె.మహేశ్వర్, రమేష్ బాబు పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నామినేషన్

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 19 (జనంసాక్షి) : నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మొదటి సెట్ నామినేషన్ పత్రా లను నాగర్‌కర్నూల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి పీ ఉదయ్ కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్ హాజరయ్యారు.

కవిత స్వర విన్యాసం అశ్రుస్వరం

కవిత్వం, ఒక సామాజిక చైతన్య స్ఫూర్తిని నింపే అక్షరం ప్రవాహం. కవిత్వం లలిత కళా రంగంలో ఒక స్ఫూర్తిదాయకమైన అంశం. ఈ కవిత్వంతో పాటు శాస్త్రీయ సంగీతం చిత్రకళ నాటకం నృత్య ప్రదర్శనలు జానపద కళలు మిమిక్రీ గజల్ మొదలైన జానపద కళారూపాలు సమాజానికి స్ఫూర్తిని చైతన్యాన్ని అందిస్తున్నాయి. ఈ జానపద కవిత కళ రూపాలను నాలుగు దశాబ్దాల కాలంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ప్రస్తుత సూర్యాపేట జిల్లాలో ఈ కలలకు ప్రాణం పోస్తూ కలలను పోషిస్తున్న ప్రముఖ కవి సామాజిక చైతన్య స్ఫూర్తి బహుముఖప్రజ్ఞాకు, పర్యాయపదం పెద్దిరెడ్డి గణేష్.



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత సూర్యాపేట జిల్లాలో జానపద కళా పోషకుడుగా, కవితా సంపాదకుడుగా, సూర్యాపేట పట్టణ బ్రాండ్ అంబాసిడర్ గా, తనదైన శైలిలో సమాజానికి కవితాపరమైన సాహితీపరమైన సేవలందిస్తున్న పెద్దిరెడ్డి గణేష్ గారి కలం నుంచి జాలువారిన జీవిత తాత్విక అక్షర రూపమే అసురస్వరం.అశ్రుస్వరం కవిత సంపుటి జీవితానికి సంబంధించిన అనేక సామాజిక అంశాలను, కుటుంబం, ప్రకృతి, మానవ సంబంధాలను అందంగా చిత్రీకరిస్తుంది. ఈ కవితలలో రచయిత తన భావోద్వేగాలను, ఆలోచనలను స్పష్టంగా వ్యక్తపరచడానికి శక్తివంతమైన భాషను ఉపయోగించాడు. కొన్ని కవితలు ప్రియమైన వ్యక్తుల నుండి విడిపోవడం వల్ల కలిగే బాధను వ్యక్తపరుస్తాయి. కొన్ని కవితలు ప్రకృతి యొక్క అందం, శక్తిని వర్ణిస్తాయి.

పెద్దిరెడ్డి గణేష్ శక్తివంతమైన భాషను ఉపయోగించి తన భావోద్వేగాలను, ఆలోచనలను స్పష్టంగా వ్యక్తపరచడంలో నైపుణ్యం కలిగి ఉన్నాడు. అతను చాలా సరళమైన భాషను ఉపయోగిస్తూనే, అందమైన వాక్యాలను రూపొందించగలడు. రెండు ఊపిరితిత్తుల్లోకి రెండు వాయుగోళాలని ఆవాహన చేసుకుని పూరించిన బుగ్గల తో అతని అసమాన స్వర విన్యాసం శ్రోతల్ని ఓ తన్మయ ప్రపంచంలోకి తీసుకెళ్తుంది ఈ ప్రపంచాన్ని ఆశీర్వదిస్తుంది అని దేశ విదేశాలలో భారతీయ సంగీతానికి అత్యంత ప్రాచుర్యం సంపాదించిన కర్ణాటక విధ్వాంసలు పద్మశ్రీ పత్రి గోపాల్ నాథ్ స్మృతిలో కవిత్వాన్ని పూరించారు పెద్ద రెడ్డి గారు. అంతరాంతర ఆకాశ శూన్యాల్లో ఆలోచనల మబ్బుల మధనం జరగాలి లోపల్లోపలి పొరల మధ్య అనుభవాల అల్పపీడనంతో అనుభూతుల గాలులు వీయాలి అప్పుడు గాని చినుకు చినుకుగా అక్షర జల్లు భువి చేరుతుంది ప్రశాంతంగా సాగే పాట నది ఓ మలుపులో ఇరుకైన ఇరుగట్లను ఉరుసుకు సాగుతూ చిత్త చివరి ప్రవాహ ప్రయాణంలో చిన్న చిన్న పాయలుగా చీలి జన సముద్ర హృదయాలలో సంగమిస్తుంది అంటూ పాట నదీ ప్రవాహానికి తన కవిత్వాన్ని క్రోడీకరించారు పెద్దిరెడ్డి గారు. కాలాన్ని కలాన్ని నమ్ముకున్న వాణీ పొద్దుతో లేచి రాత్రి నిద్ర పోయేదాకా గడియారం ముళ్ళు ముడేసుకుని లాభనష్టాలతో పని లేని రోజుల్ని వేడుకలు వేదనల కావిడిని సమతూకంగా మోసుకుపోతూ ప్రతిరోజు మల్లీ కొత్తగా పుట్టే నాకు రోజు పుట్టినరోజు పండగే జీవిత గమ్యంతో జీవన గమనముతో ప్రయాణం చేసేవాడికి రోజు పుట్టినరోజు అంటూ పెద్దిరెడ్డి గారి కవిత ఆలోచన ఆలోచింపజేస్తుంది. సముద్రానికి నాకు మధ్య ఏదో పేగు బంధం ఉందనుకుంటా సముద్రం ముందు నిలబడతాను తన అలల చేతులతో అల్లుకొని నన్ను ఉక్కిరి బిక్కిరి చేస్తుంది అప్పుడు నాలో ఒక సముద్రం బయట ఒక సముద్రం ఆవేశంతో ముందుకు వచ్చేవి కొన్ని సంయమనంతో మధ్యలోనే వెనక్కి తగ్గేవి కొన్ని మనకు తెలియకుండానే దొంగ దెబ్బ తీసేవి కొన్ని మనుషుల నైజాలకు మారురూపాల్లా ఉంటాయి కెరటాలు నాకే కాదు సమస్త మానవాళికి సముద్రంతో పేగు బంధం ఉంది. అంటూ సముద్రంలో వచ్చే అలలు జీవితంలో ఎదురయ్యే సుఖదుఃఖాలతో మిళితమై ఉన్న జీవన సత్యాన్ని కవిత్వీకరించారు పెద్ద రెడ్డి గారు. యుగాంతపు విషగాలులు ప్రపంచాన్ని కమ్ముకుంటున్న వేళ మన ముని వాకిట ఈ పొద్దున ఉగాది చిగురుటాశ తొడిగింది అనాది కాలంలో ఎన్ని యుగాంతాలు ఉన్నాయో అన్ని ఉగాదులు ఉన్నాయి సరికొత్త మానవయ్య అద్భుత రసాయనాన్ని షడ్రుచుల ఉగాది పచ్చడిలా మేలవించి మానవాళికి అందరికీ మహాదానందంగా పంచుదాం అంటూ తెలుగు సంవత్సరాది ఉగాది విశిష్టతను జీవిత కాలచక్రంలో కష్టసుఖాలను షెడ్రుషులతో మిళితం చేసి కవిత్వీకరించారు. ఎక్కడ ఎప్పుడు ఎట్లా మొలుస్తుందో విత్తనం కాలం పొత్తిళ్లలో మొలకెత్తి చిగురు తొడుకుతుంది రంగురంగుల రెక్కల పక్షులకు స్థిరనివాసం విలాసం ఆ చెట్టు సకల చర జీవులకు ఆచర స్థావరం చెట్టు ఊరంటే మన ఉనికి ఊరంటే మన తల్లి వేరు చెట్టుకి మనిషికి ప్రకృతికి ఉన్న సంబంధాన్ని అనుబంధాన్ని తెలియజేస్తూ మన తల్లి వేరు మన చెట్టు మన చెట్టే మన ఊరు మన చుట్టూ మన ఊరు చుట్టూ చెట్టు ఉంటేనే జీవితానికి ఆనందం ఆరోగ్యం అనే విధంగా ఊరు చెట్టు కవితను రాశారు. అప్పుడప్పుడే ఊహలు పొటమరిస్తున్న బాల్యంలో ఎప్పుడో సరిగా గుర్తు లేదు కానీ ఓ లేత మృదుస్వరం పాటగా నా మీద చిరుజల్లులుగా కురిసిపోయింది అతని పాటతో నాకు ఎన్నెన్ని జన్మల బంధమో తెలియదు కానీ రుతుభేదం లేని గాన ధారలై నాపై నిరంతరము కురవాల్సిందే నేనో కొమ్మ రెమ్మల తరువై చిరువు శిరస్సు వంచి తన్మయంగా మొక్కాల్సిందే పాటకి ప్రభావమైనటువంటి తన మనసుని కవిత్వీకరించారు పెద్ద రెడ్డి గారు. పొద్దున్నే తోటలోకి ఓ పాలపిట్ట వచ్చి వాలింది వస్తూ వస్తూ ఆకాశాన్ని కాస్త చిదిమి తన రెక్కలపై పూసుకు వచ్చింది ఆటవిడుపుగా అరణ్యాలను వదిలి జనారన్యా లలోకి వచ్చిందేమో ఆకాశం ఒక రెక్క భూగోళం మరొక రెక్కగా చాచి అవధులు లేని ఆనందం అంబరాన్నే కాదు పాలపిట్టల పాలపుంతవరకు పయనం కట్టొచ్చు కదా భూమి ఆకాశాలను తన ఇష్టానుసారంగా తిరిగి వచ్చే ప్రశాంతమైన జీవనాన్ని గడుపుతున్న పాలపిట్ట యొక్క ప్రాధాన్యతను తన కవితా సంపుటిలో పొందుపరిచారు. బతుకమ్మ పండుగ0టేనే పది కాలాలు అందరూ చల్లగా బతకాలని దీవిస్తూ బతుకు నిచ్చేది బతుకనిచ్చేది రంగు రంగు పూలు రకరకాల పూలు ఒక్కచోట కొలువై ఆటపాటల పండగయ్యేది కష్టసుఖాలు కలిసి పంచుకుంటూ బ్రతుకు నిచ్చే బ్రతకనిచ్చే పెద్ద బతుకమ్మ మా ఊరు అని ఊరే ఒక బతుకమ్మ తెలంగాణ సంప్రదాయం సంస్కృతితో మిళితమైన ప్రకృతి పండుగ బతుకమ్మ పండుగ అదే మన తెలంగాణ పూరి పండగ అని రచయిత తెలంగాణ సాంప్రదాయ సంస్కృతిక వారసత్వాన్ని ఊరితో ముడి పెట్టి లోతైన కవిత్వాన్ని అందించారు. యుద్ధం ఎప్పుడు ఆగినట్లు గుర్తులేదు ఏ పక్క నుండి ఏ శత్రువు దాడి చేస్తాడో ఎటువైపు అడిగేస్తే ఏ ప్రమాదం పొంచి ఉంటుందో ఊహకందదు క్షణక్షణం అప్రమతమై చరించాల్సిందే శ్వాస ఉన్నంత వరకు సాగే యుద్ధం బ్రతికి ఉన్నంతకాలం బ్రతికే యుద్ధం అంటూ జీవితమే ఒక యుద్ధరంగం నిరంతరము మనతో మనం యుద్ధం చేస్తూనే ఉండాలి ఈ సమాజం అనబడకై అనే నినాదంతో యుద్ధం అనే కవితని జీవిత తాత్వికతతో ముడిపెట్టారు. లోపల అంతా శిథిలమై చీకట్లు కమ్మినాక పైకి తళుకులీనే తన్మయత్నం ఎట్లా కనిపిస్తుంది మహావృక్షంగా ఆకాశమంత ఎదిగిన చెట్టు లక్షణం సమస్తము దాని విత్తనంలోనే దాగి ఉన్నట్టు మన అంతరాంతరాలలో ఉన్న శుప్త చైతన్యమే జీవనోత్సాహ అనుభవమై ముందుకు నడిపేది అందుకే మన లోన ప్రయాణం ప్రశాంతమైతేనే బయటి ప్రపంచం ఆహ్లాదంగా ఉండేది మనిషి తన లోపల తనతో తాను ప్రయాణం చేస్తేనే ఈ ప్రపంచమంతా ఆహ్లాదకరంగా ఉంటుంది లేకుంటే జీవితం ప్రమాదంలో పడుతుంది జీవిత సత్యాన్ని ఈ కవితలో చాటి చెప్పారు పెద్దిరెడ్డి గణేష్ గారు. ఈ అశ్రుర స్వరం కవితా సంపుటి తల్లావజలశివాజీ కారు బండరాళ్ల మధ్య చిన్నారి మొలక అంటూ ముందుమాటను అందించారు. పేజీ కొకఒయాసిస్సు వైవిధ్య స్వరాలతో భిన్న కంఠస్వరంతో పెద్దిరెడ్డి గణేష్ కవిత యాత్రను కొనసాగించాలంటూ ఎమ్మి రామిరెడ్డి లోతైన విశ్లేషణ చేశారు. ఈ అశ్రు స్వరం కవితా సంపుటిని ప్రముఖ కవి. నాటక సినీ రచయిత, ప్రయోక్త, నటుడు, దర్శకుడు, లఘు చిత్ర నిర్మాత, శివతత్వ గాయకుడు, మరెన్నో రంగాలలో ప్రజ్ఞాశాలి, అమరికలు లేని స్నేహశీలి, అచ్చమైన స్వచ్ఛమైన మనిషి శ్రీ తనికెళ్ళ భరణి గారికి అంకితం ఇవ్వడం తెలుగు సాహిత్యానికి కవిత్వానికి పెద్దిరెడ్డి మనస్తత్వానికి ఇదొక అనిర్వచనీ యమైన సాహితీ ప్రస్థానంగా నేను భావిస్తూ పెద్దిరెడ్డి గణేష్‌కి అక్షర నమస్సుమాంజలీలు.



- పూసపాటి వేదాద్రి
కవి సాహితీ విశ్లేషకులు
9912197694

ఇంద్రవెల్లి కాల్పులకు 43 ఏండ్లు!

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదివాసీలకు రక్షణ కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ (షెడ్యూల్ ప్రాంతం) భూమి బదలాయింపు చట్టం -1959 వచ్చింది. దీనికి 1970లో మార్పులు చేశారు దీనినే 1/70 చట్టంగా పిలుస్తారు. దీని ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులకు భూ బదలాయింపులు (అమ్మకం, కౌలు, గిఫ్ట్) చెల్లకుండా చర్యలు చేపట్టారు. అడవిపై ఆదివాసీలకే హక్కు ఉండాలని ఈ చట్టం చెబుతోంది. ఆదివాసీ గిరిజనుల సంస్కృతిని, సాంప్రదాయాలను పరిరక్షించడం అంతరించిపోతున్న ఆదివాసీ తెగలను కాపాడడం కోసం 1/70 చట్టాన్ని తీసుకొచ్చింది. ఇన్ని చట్టాలు వచ్చినప్పటికీ పెద్ద ఎత్తున ఆదివాసీల భూములు అన్యాక్రాంతం అయ్యాయి. ఈ పరిణామాల తర్వాతే ఇంద్రవెల్లి సంఘటనకు దారి తీసింది. వలసదారుల దోపిడీ నిరాటంకంగా కొనసాగడం, భూముల అన్యాక్రాంతం, ఫారెస్ట్, రెవెన్యూ, పోలీస్ శాఖల ప్రాబల్యం పెరగడం వలన, జీవనాధారమైన భూములు, పుట్టిన ప్రాంతంలోనే తమ అస్తిత్వం అన్యాక్రాంతం అయ్యాయి. వ్యాపారుల దోపిడీ, కూలీ రేట్లు, అటవీ భూములు లాంటి అంశాలపై గిరిజన రైతుకూలీ సంఘం ఇంద్రవెల్లిలో ఏప్రిల్ 20, 1981 నాడు ఒక సమావేశానికి పిలుపు నిచ్చింది. మొదలు సభను ప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదు. ఆదివాసుల నుంచి వస్తున్న స్పందనను చూసి సభపై నిషేధం విధించారు. ఈ విషయం తెలియని ఆదివాసులు జన సంద్రమై అడవిని దాటుకొని ప్రవాహంలా ఇంద్రవెల్లికి వచ్చారు. అడ్డుకునేందుకు పోలీస్ బలగాలు అడవుల్లో దిగాయి. వేలాదిగా వస్తున్న నిరాయుధులైన ఆదివాసులపై పోలీసులు తూటాల వర్షం కురిపించారు.ఆదివాసీలు బాటపట్టి అడవిలో పరుగులు తిస్తుంటే, పోలీస్ బలగాలు వెంటాడి కాల్చి చంపారు. ఈ కాల్పుల్లో 60 మందికి పైగా ఆదివాసీలు మరణించగా 30 మందికి పైగా గాయపడ్డారు. దేశంలోనే అప్పట్లో ఆదివాసుల పైన జరిగిన ప్రభుత్వం దాష్టికం గా పేర్కొనవచ్చు. జలియన్ వాలా బాగ్ లో జరిగిన సంఘటన ను తలపించేది గా పేర్కొనవచ్చు. అంతకు ముందు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని మందమర్రి లో సిపిఐ నాయకులు విటి అబ్రహం, ఎండి. మునీర్ తదితరుల మీద భూస్వామి గూండాల దాడి, హత్యాప్రయత్నం కు నిరసనగా జనవరి 6, 1979 లో బొగ్గు గని కార్మికులు విధులు బహిష్కరించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఎలాంటి హెచ్చరిక లేకుండా పోలీసులు కాల్పులు జరుపగా అక్కడికక్కడే నలుగురు, ఆ తర్వాత ఇద్దరు, ఇలాంటి ఆరుగురు కార్మికులు తూటా లకు బలియ్యారు.18 మంది కి పైగా గాయపడ్డారు. సిపిఐ మాజీ ఎమ్మెల్యే, దివంగత గుండా మల్లేష్ ఈ కాల్పుల సంఘటనలో తృటిలో తప్పించుకున్నారు. ఈ సంఘటన అనంతరం 1981 లో ఇంద్రవెల్లి సంఘటన జరిగింది. దేవాపూర్ లోని మద్దిమాడ వద్ద కూడ ఆదివాసీల మీద జరిగిన కాల్పుల్లో ఒకరు మరణించగా, పలువురు గాయపడ్డారు. ఆదివాసీలు తమ హక్కుల కోసం, జల్, జమిన్ కోసం పోరాడుతూనే ఉన్నారు. ఇంకా వారి జీవితాల్లో మార్పు రాలేదు. ఖనిజాల కోసం అడవుల నరికి వేత, వారి గ్రామాల నుంచి సోకాల్డ్ అభివృద్ధి పేరిట తరిమి వేస్తున్నారు. అటవి శాఖ తో ఇంకా వివాదాలు, పోడు వ్యవ సాయం మీద ఉక్కు పాదం కొనసాగుతూనే ఉన్నది. కనీస సౌకర్యాలకు నోచని జీవితాలు, ఎక్కడ వేసిన గొంగళి, అక్కడే చందం లాంటి గ్రామాలు ఉన్నాయి. తమ హక్కుల మీద అణిచివేతలు, సంపద లో భాగస్వామ్యం కూడ లేదు. ప్రభుత్వం ఆదివాసీల కోసం తెస్తున్న పథకాలు కూడ అమలు సరిగా కాకపోవడం, వైద్యం, విద్య, ఉపాధి లాంటివి వారికి అందక పోవడం మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలి!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

తొలి నివాళి ఆతనిదే!

1981 ఏప్రిల్ 20న ఇంద్రవెల్లిలో జరిగిన పోలీసు కాల్పుల్లో వందలాది మంది గిరిజనులు చనిపోవడంతో వారి జ్ఞాపకార్థం ఇంద్రవెల్లిలో నిర్మించిన అమర వీరుల స్తూపానికి యేటా ఏప్రిల్ 20న మొదట నివాళులు సిడాం శంభుతో పాటు కుమ్ర ఈశ్వరి బాయిలు నిర్వహించే వారు. మావోయిస్టులపై ప్రభుత్వం నిషేధం విధించిన సమయంలో పోలీసులు అడ్డుకొనే ప్రయత్నాలు చేసినప్పటికి అమరవీరుల స్తూపం వద్దకు చేరుకొని నివాళులు అర్పించే వారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్పించడానికి అవకాశం కల్పించడంతో గిరిజనులు ఇంద్రవెల్లి మృతుల వీరుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పిస్తున్నారు. జల్, జంగల్, జమీన్ కోసం పోరాటాలు చేసి అమరుడైన కుమ్రం భీం ఆశయ సాధన కోసం కెరమెరి మండలం జోడేఘాట్ లో జరిగే కార్యక్రమాన్ని శంభు నిర్వ హిస్తూ ఆదివాసీ గిరిజనుల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడంలో ముందుండే వారు. సీడాం శంభు 2018 జూలై 19 నాడు అనారోగ్యంతో రాత్రి చివరి శ్వాస వదిలినాడు.

స్మారక స్థూపం ఏర్పాటు

రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఇంద్రవెల్లిలో అమరుల స్మారక స్థూపాన్ని నిర్మించారు. 1986 మార్చి 19న గుర్తు తెలియని వ్యక్తులు ఈ స్థూపాన్ని పేల్చేశారు. ప్రజా సంఘాల ఒత్తిళ్లు, ఆదివాసుల పోరాట ఫలితంగా 1987లో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ నిధులతో తిరిగి స్థూపాన్ని కట్టారు. ఇంద్రవెల్లి కాల్పుల్లో అసువులు బాసిన ఆదివాసీ బిడ్డలకు నివాళులు!

పౌరుడు

వాగె వాడు నేత
తాగె వాడు షరాబి
తాగి తూగే వాడు
మదిరా నే వాడి లోకం
తాగి తూగని వాడు
కైపురుచితెలిసిన వాడు
తాగడు వాగడు
మనిషి తత్త్వం తెలిసిన
వాడు
మత్తు మహిమ తెలిసిన
వాడు
వాడు సామాన్య పౌరుడు

రేడియమ్
9291527757

రాముడంటే ఎవరు...?

రాముడంటే...?
సూర్యవంశమున
జన్మించిన
పూర్ణ పురుషుడు...
రఘుకులములో
ఉత్తముడు...
పురుషోత్తముడు...
సీతాప్రియుడు...
సర్వగుణ సంపన్నుడు...
శుభకరుడు...
మనోహరుడు...
సత్య సంధుడు...
కరుణా సాగరుడు...
ధర్మ రక్షకుడు...
దశరథ నందనుడు...
నీలమేఘశ్యాముడు..
లోకాభిరాముడు...
రఘుకుల తిలకుడు...
పితృవాక్య
పరిపాలకుడు...
రావణ రాక్షస
శత్రుసంహారి...

పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్
9110784502

వ్యక్తి సర్వతోముఖ వికాసానికి మార్గం పుస్తకం

పుస్తకం మూడు అక్షరాలే అయిన ఎంతో మంది కలలకు, ఉజ్వల జీవితాలకు ఆధారం. పుస్తక పఠనం మనిషిలో విజ్ఞానాన్నిపెంచుతుంది . పుస్తకం సామాన్యుని ఆయుధం. "చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో ." అన్నారు కందుకూరి వీరేశలింగం పంతులు. ఆ మాటలు నేటికి పుస్తక ప్రియుల చేవుల్లో మార్మోగుతూనే ఉంటాయి. ఒక మంచి పుస్తకం వేయి మంది మిత్రులతో సమానమని అన్నారు మరో మహానుభావుడు. ఎందరో మహాను భావులు పుస్తక పఠనం విశిష్టతను ప్రయోజనాలను తెలియచేశారు.

ఒంటరి తనంలో తోడుగా ఉండే ఓ మంచి స్నేహితుడు పుస్తకం. "పుస్తకం ఓ మంచి నేస్తం. "పుస్తకం అమ్మలా లాలిస్తుంది. నాన్నలా ఆదరిస్తుంది. గురువులా హితబోధ చేస్తుంది. బాధపడే వారిని ఓదార్చుతుంది.అలసిన మనసుల ను సేద తీరుస్తుంది.అందుకే పుస్తకం అనితరమైన ఆయుధంగా నేస్తంగాఅన్ని తరాలను అలరిస్తోంది. జీవితంలో విజ్ఞానాన్ని సంపాదించుకొని ఉన్నత స్థాయికి ఎదగడానికి దోహదపడే సాధనంపుస్తకం. పుస్తకం మనోవికాసానికి మార్గదర్శి మనోవికాసానికి మార్గనిర్దేశానికి "గురువుగా" ఉపయోగపడుతుంది. పుస్తక ప్రచురణ ప్రారంభమయిన తర్వాత మానవ జీవన గమనంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. ఉదయం టీ తాగితే వచ్చే హాయి పుస్తక పఠనం తో అంత హాయి వస్తుంది అంటారు పుస్తక ప్రియులు . పుస్తక ప్రియులకు అన్నిటిని మరిపించే విజ్ఞాన, వినోద, వికాస భాండాగారం పుస్తకం. జీవితములో ఉన్నత స్థాయికి ఎదిగిన వారి విజయ రహస్యం పుస్తకం. వారు ఎదిన క్రమంలో అనుభవాలు ఎదురుకొన్నకష్టాలను అక్షర రూపంలో అందించి దైర్యాన్ని ఇస్తుంది పుస్తకం. పుస్తక పఠనం వల్ల సామాజిక అవగాహన సమస్యల పరిష్కార శక్తి యుక్తి ఇనుమడిస్తుంది. సమయానుకూల స్పందనను మెరుగైన ప్రజా సంబంధాల దృఢత్వంతో. మానవీయ విలువలు రక్షించబడుతాయి. " నా భార్య బిడ్డల కన్న పుస్తకమే నాకు ఎక్కువ నా ప్రాణం పుస్తకం" అని అంబేద్కర్ అన్నారు. పుస్తకాలకు ఆయన అంత విలువ నిచ్చే వారు. ప్రస్తుతం అన్ని వయసుల వారు పుస్తకాలకు దూరమై టి 'వి చూస్తూ, వీడియో గేమ్స్ ఆడుతూ మానవ సంబంధాలు లేకుండా ఒంటరి జీవితానికి అలవాటు పడడం శోచనీయం. ఎప్పుడు సోషల్ మీడియాలో వుంటు కాలం గడిపే దుస్థితిలో కూరుకు పోవడం వల్ల ఒత్తిడికి లోనవుతున్నారని అనేక అధ్యయనాలు తెలుపుతున్నాయి. పుస్తకాలను మ్యూజియంలో పెట్టుకొని చూడడం తప్ప చదవడానికి ఆసక్తి చూపడం లేదు.

పుస్తక పఠనంవిజ్ఞాన వికాసం

ఓ మంచి పుస్తకం చదవడంలో ఉన్న ఆనందం అనుభవంతో తెలిసివస్తుంది. పుస్తకాన్ని చదవడంతో మనోవికాసం కలిగి నూతన ఆలోచనలు జనిస్థాయి . పుస్తకం అజ్ఞాన్ని తొలిగించి విజ్ఞాన్నిఅందిస్తుంది . గురువులా బోధిస్తుంది .ఒంటరితనంలో స్నేహితుడి లాగా అక్కున చేర్చుకుంటుంది. బాధపడేవారిని ఓదారుస్తుంది .అలసిన మనసుకు సేద తీరుస్తుంది .అందుకే పుస్తకం పఠనం తరాల తరాల సంస్కృతిని అందిస్తుంది. మానవ నాగరికత చరిత్ర వారసత్వం జాతి ఔన్నత్యం పట్ల అవగాహనకు పుస్తక పఠనం "వారధిగా" నిలవడం గమనార్హం. ప్రపంచ పుస్తక దినోత్సవం పురస్కరించుకొని పుస్తక పఠనం ఒక సామాజిక ఉద్యమంగా కొనసాగాల్సిన అవసరం ఉంది.



మంచి పుస్తకం జీవితాన్ని మారుస్తుంది ఉన్నాయి.సమకాలీన సమాజంలో సామాజిక' సాంకేతిక మార్పులు ఎన్ని వచ్చిన పుస్తక ప్రియులు పుస్తకాన్ని వదలలేదు.సినిమాలు' టివి లు 'ఇంటర్నెట్ మొబైల్' మాయలు దరి చేరిన పుస్తకం విలువ తగ్గలేదు. రచయిత కాఫ్కా "మనల్ని గుచ్చి గాయపరిచి ఇబ్బంది పెట్టే రచనలు చదవాలి. మంచి పుస్తకం మనలో దాగి వున్న ప్రతిభను సృజనను తట్టి లేపాలి.పుస్తక పఠనం మనలో గడ్డ కట్టిన సముద్రాన్ని గొడ్డలి లాగా పగుల కొట్టాలి" అంటాడు ప్రముఖ "రచయిత కాఫ్కా."

పుస్తక పఠనం ఆరోగ్యానికి మేలు"లిపుస్తక పఠనం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మేధస్సు సక్రమంగా పనిచేస్తుంది పాజిటివ్ ఆలోచనలు ప్రేరేపిస్తుంది .నెగెటివ్ దృక్పథాన్ని అరికడుతుంది. పుస్తక పఠనం బహుళ ప్రయోజనాలను నూతన ఆలోచనలు సృజన శక్తి తాత్వికత శాస్త్రీయత విశ్లేషణ పరిశీలన పరిశోధన పరిష్కారం సామర్థ్యం నూతన ఆవిష్కరణలకు దోహదపడుతుంది. విశ్లేషణా సామర్థ్యాలను. పెంపొందిస్తుంది. పుస్తకంపఠనం ఒత్తిడిని తగ్గిస్తుంది అనవసర ఆలోచనలు నియంత్రిస్తుంది .శారీరక మానసిక ఆరోగ్యం చేకూరుతుంది .ఒత్తిడి నుండి విముక్తి చెందాలంటే రాత్రి పడుకునే ముందు సాహిత్యానికి సంబందించిన పుస్తకాలు చదవడం మంచిది.శారీరక మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుంది .అలాగేఏకాగ్రత చేకూరి ఒంటరి తననాన్ని దూరం చేస్తుంది.ఎదిగే పిల్లలకు ఒక్కో వయసులో ఒక్కో తరహా పుస్తకం అవసరం. ప్రారంభంలో బొమ్మలు కథలు పుస్తకాలు మొదలుపెట్టి నాగరికతలు '' పరికరాలు 'సాహస గాధలు ' మహనీయుల జీవిత చరిత్రలు ' శాస్త్రవేత్తలు' శాస్త్రవేత్తల 'పరిశోధనలు " మొదలగు అంశాల మీద అవగాహన చైతన్యం కలిగించడానికి అవసరమయ్యే పుస్తకాలు చదివే అలవాటు జీవన విధానములో బాగం కావాలి .

ఏప్రిల్ 23న ప్రపంచ పుస్తక దినోత్సవం. ప్రపంచ వ్యాప్తంగావేరు వేరు (విభిన్న) తేదీలలో జరుపుకుంటున్నప్పటికి ఇన్ని ప్రత్యేకతలు వున్న ఏప్రిల్ 23 వ తేదీని ప్రపంచ పుస్తక దినోత్సవం పాటించాలని 1955 లో యునెస్కో ప్రకటించింది. అంతే కాకుండా ప్రపంచ పుస్తక కాపీ హక్కుల దినంగా జరుపాలని రచయితలు ప్రచురణ కర్తలు పాఠకులు ఉపద్యాయులను ఈ రోజు గౌరవించాలని సూచించింది. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో "పుస్తక మహోత్సవాన్ని" నిర్వహిస్తారు ఏప్రిల్ 23వ తేదీన ప్రపంచ పుస్తక దినోత్సవం పాటించాలని పారిస్ లో 1955లో జరిగిన యునెస్కో సాధారణ సమావేశములో 23 ఏప్రిల్ ను ప్రపంచ పుస్తక కాపీ రైట్ దినోత్సవం గా ప్రకటించింది.

భారతీయులు వారానికి సగటున 10.2 గంటలపాటుపుస్తక పఠనం చేస్తారని దశాబ్దం కింద చేసిన ఒక అధ్యయనము లో తేలింది. 2013 నాటి సర్వే ప్రకారం పుస్తక పఠనం సమయం 10.4 గంటలకు పెరిగింది. టీ'వీలు సినిమాలు ఇంటర్నెట్ వినియోగం మారుతున్న జీవనశైలివల్ల పుస్తక పఠనము పై మోజు తగ్గలేదు.పుస్తక పఠనం లో భారత్ టాప్ లో వుండడం గర్వించదగిన అంశం(గమనార్హం) పుస్తక పఠనం చేసే వారి సంఖ్య మరింత పెరగాలని పుస్తక ప్రియులు కోరుకుంటున్నారు. ప్రస్తుత టెక్నాలజీ యుగంలో ఉరుకుల పరుగుల జీవితంలో పుస్తకపఠనం తగ్గిపోయింది ఆన్లైన్లో చదువుతున్నారు .పుస్తకాలు పట్టుకుని పఠనం చేయడం మర్చిపోతున్నారు . అందుకే కొన్ని స్వచ్ఛంద సంస్థలు తమకు తోచినట్టుగాపుస్తక పఠనం పట్ల ప్రజల్లో ఆసక్తి కలిగించే ప్రయత్నం చేస్తున్నాయి. అందులో భాగంగా పుస్తక ప్రదర్శన పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలపై సెమినార్లు సదస్సులు వివిధ ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించడం గమనార్హం.

పౌరసమాజం' స్వచ్ఛంద సంస్థలు ధార్మిక సంస్థలు 'మహిళా సంఘాలు 'యువజన సంఘాలు విద్యార్థి సంఘాలు' ఉద్యోగ సంఘాలు' గ్రంధాలయాలస్థాపనకు నిర్వహణకు పూనుకోవాలి.పఠనంతో పరిజ్ఞాన పరివ్యాప్తిలో క్రియాశీలక భాగస్వాములుకావాలి.పుస్తకాలు చదివే లక్షణం వాతావరణం ప్రజల్లో కలిగించాలి.పుస్తకాలు కొని చదివే సంస్కృతిని పెంపొందించడం . పుస్తకాలు ప్రపంచానికి చేసిన సేవలు గుర్తు చేసుకోవడం కొత్త తరాలను పుస్తక పఠనం వైపు ఆకర్షించడం ప్రపంచ పుస్తక పఠన దినోత్సవం సందర్భంగా యునెస్కో ఆశయాలసాధన దిశగాకృషి జరగాలి. కేంద్ర 'రాష్ట్ర' స్థానిక ప్రభుత్వాలు పౌర గ్రంధాలయాలు స్థాపనకు పూనుకోవాలి . పాటశాల కళాశాల స్థాయిలో లైబ్రరీ లలో డిజిటల్ టెక్నాలజీ ఆధునిక సమాచార సౌకర్యాలను ఏర్పాటు చేయాలి.ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి మౌలిక సదుపాయాలు కల్పించాలి. పాఠకులకు మెరుగైన సేవలు అందించాలి. మానవ వనరుల సర్వతో ముఖాబివృద్ధికిదోహదపడే బహుముఖ చర్యలుచేపట్టి లివిజ్ఞాన భారత్ లినిర్మాణానికి పటిష్ట కార్యాచరణ ప్రణాళిక తో సగ్రమైన చర్యలకు సంసిద్ధం కావాలని ఆశిద్దాం.

(ఏప్రిల్ 23 ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా)

నేదునూరి కనకయ్య
తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు
9440245771

మైండ్ గేమ్ తో ప్రజలను మా

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

- అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్
- తాహసిల్దార్ బి.విజయ్ కుమార్

కోడంగల్ ఏప్రిల్19(జనం సాక్షి):

పార్లమెంటు ఎన్నికలు పారదర్శకంగా జరగడానికి ప్రజలు సి-విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవా లని రిటర్నింగ్ అధికారి లింగ్యా నాయక్ అన్నారు. కోడంగల్ మండల తహసిల్దార్ కార్యాల యంలో మండల తహసిల్దార్ విజయ్ కుమార్‌తో కలిసి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహి ంచి, అనంతరం పోలింగ్ కేంద్రాలను పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేసినా, భయభ్రాంతులకు గురి చేసినా, బలవంతంగా ప్రభావితం చేసినా సి-విజిల్ యాప్ ద్వారా ఎవరైనా సరే సమాచారం ఇవ్వొచ్చని

తెలిపారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సమ స్యను పరిష్కరించనున్నట్లు చెప్పారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. 188, 197, 246, 248, 253, 234, 269 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు, నూతనంగా బోంరాస్ పేట్ మండల ంలో మదనపల్లి తాండ, హంసన్ పల్లి, కోడంగల్ మండలంలోని బీసీ బాలుర వసతి గృహం, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల పాత కోడంగల్, పోచమ్మ కుంట తండా, బోయపల్లి, భవనమ్మ తండా, పలుగురాళ్ల తండాలలో నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, పోలింగ్ రోజు ఓటు వేయ డానికి వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు, దివ్యాంగుల కోసం ర్యాంపు, అన్ని కేంద్రాల్లో వెలుతురు కోసం లైటింగ్, ఫ్యాన్లు, ఫర్నిచర్, తాగునీరు, మరుగుదొడ్లు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని సూచిం చారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు నవాజ్. ఎంఐఎం నియోజ కవర్గ అధ్యక్షులు ఎస్బి. గుల్షన్. తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి విజయం ఖాయం

బషీరాబాద్,ఏప్రిల్ 19 (జనం సాక్షి)

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ మొదటగా ఏకాంబరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో వివిధ గ్రామాలలో ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ఆలోచిస్తుందని అందుకే ఆరు గ్రారంటీలను ప్రవేశపెట్టామని, ఎన్నికల కోడ్ తర్వాత ప్రతి గ్యారెంటీని అమలు చేస్తామని, 200 యూనిట్ల లోపు విద్యుత్ బిల్లు వస్తే కట్టకూడదని, విద్యుత్ అధికారులు బలవంతం చేస్తే వెంటనే నాయకుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అదేవిధంగా బిజెపి పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి దండిగా డబ్బులు ఉన్న వ్యక్తి, నేను మామూలు వ్యక్తినని సభలో తెలిపారు.కరోనా సమయంలో బీదస్థులకు కూరగాయలు,గుడ్లు నిత్యవసర సరుకులను పంపిణీ చేశానని,చిన్న చిన్న వ్యాపారస్తులకు గొడుగులు పంపిణీ చేశానని మీకు ఎలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకువస్తే ఎంపీగా గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సిములు

గౌడ్, బివిజే ఫౌండేషన్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్, ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి,కరణం పురుషోత్తం రావు, వెంకటేష్ మహారాజ్, రాకేష్ మహారాజ్, ఉత్తమ్ చంద్,రాము నాయక్, సురేందర్ రెడ్డి, నర్సిరెడ్డి, మురళి గౌడ్, లక్ష్మన్ రావు, శంకర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా ఒక్క అవకాశం ఇవ్వండి

- అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా
- టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

కాప్రా, ఏప్రిల్ 19 (జనం సాక్షి)

మల్కాజ్గిరి పార్లమెంట్ ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా డివిజన్ లో బీఆర్ఎస్ పార్టీ నాయకుల సన్నాహక సమావేశం శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పార్టీ ఎన్నికల ఇన్చార్జి జహంగీర్‌తో కలిసి రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆర్య మాట్లాడుతూ.. ఓటర్లను ఆగం ఆగం కావద్దని, ఆలోచించి ఓటేయాలని పిలుపునిచ్చారు. తనకు ఎంపీగా ఒక్క అవకాశం ఇస్తే మల్కాజ్గిరిని అభివృద్ధి చేపిస్తానన్నారు. స్థానికుడ్ని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. కారు గుర్తుకు ఓటేద్దాం అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సొడుగు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్, ఉప్పల్ నియోజకవర్గం సెల్ అధ్యక్షుడు భద్రతీన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ఇంద్రయ్య, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు వేతనాలు లేక ఇబ్బందులు

బషీరాబాద్,ఏప్రిల్ 19 (జనం సాక్షి)

బషీరాబాద్ మండలం పరిధిలోని వివిధ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులు మాకు జీతాలు వెంటనే ఇవ్వాలని మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ నాలుగు నెలల నుండి వేతనాలు ఇవ్వడం లేదని,వేతనాలు లేక ఆర్థికపరంగా, ఇంట్లో నిత్యవసర వస్తువులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అందుకే శుక్రవారం రోజున మండల అభివృద్ధి అధికారికి ఈ వినతి పత్రం ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ అవినీతిని ఎండ కడుతాం

- ఇంచార్జి రాజగోపాలరెడ్డి
- ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం..

ఎల్బి నగర్ ఏప్రిల్ 19 (జనం సాక్షి)

పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాలలో భాగంగా గురువారం రోజున భువనగిరి పార్లమెంటు పరిధిలోని భువనగిరి పార్లమెంట్ కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మునుగోడు పట్టణంలో స్థానిక శాసనసభ్యులు కోమట్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేషం జరిగింది. సమా వేశానికి భువనగిరి కాంగ్రెస్ఎం పీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి భువనగిరి మ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి నాకి రేకల్ మ్మెల్యే వీరేశం తుంగతుర్తీ మ్మెల్యే సామెల్ ఆలేరు మ్మెల్యే బిర్లా ఐలయ్య యాదవ్ పాటు హాజరైన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి కుంభం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. భారీ మెజారిటీ తో చామల ను గెలిపించడం కోసం అందరు కృషి చేయాలి అని నాయకులు విజ్ఞప్తి చేసారు. బిఆర్ఎస్ చేసిన అవినీతిని ఎండగడుతాం హెచ్చరిక చేసారు. రెండవ స్థానం కోసం బీజేపీ బిఆర్ఎస్ పోటీ పడుతున్న యని అన్నారు. కోమటి రెడ్డి బ్రదర్స్ కు ఉన్న మంచిపేరును నేను కూడా నిలబెడుట అని చామల కిరణ్ కుమార్ రెడ్డి హమీ ఇచ్చారు.

ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్పొరేట్ కార్డ్‌ను ప్రారంభించిన థామస్ కుక్

ఖైరతాబాద్, ఏప్రిల్ 19 (జనం సాక్షి):

ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్పొరేట్ కార్డ్‌ను ప్రారంభించినట్లు థామస్ కుక్ కంపెనీ ప్రతినిధులు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. వారు మాట్లాడుతూ థామస్ కుక్స్ ఫారెక్స్ ప్రీపెయిడ్ కార్డ్ డేటా కార్పొరేట్ ట్రావెలర్ 50 శాతం కంటే ఎక్కువ వాటాతో వేగంగా అభివృద్ధి చెందు తున్న సెగ్మెంట్ అన్నారు. కార్పొరేట్‌లకు తమ కార్బన్ పాదముద్రను తగ్గించడంలో మద్దతునిస్తూ నే దాని మార్కెట్ వాటాను వేగంగా పెంచుకునే వ్యూహంలో, భారతదేశంలోని ప్రముఖ ఓమ్నిచా నెల్ ఫారెక్స్ సేవల సంస్థ థామస్ కుక్(ఇండియా) లిమిటెడ్, ఎంటర్ప్రైజెస్ ఎఫ్ఎక్స్ ఒక మార్గదర్శక, పర్యావరణ అనుకూల ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్పొరే ట్ కార్డ్‌ను ప్రారంభించామన్నారు. వీసా, మాస్టర్ కార్డ్ భాగస్వామ్యంతో, వినూత్నమైన ఉత్పత్తి ఆలోచనాత్మకంగా రూపొందించ బడిందన్నారు. భారతదేశం ఐఎన్సీ బహుళజాతి సంస్థలు ఎస్ఎంఈలలోని వ్యాపార ప్రయాణీకులకు సాధికారత కల్పించడానికి ప్రీమియం ప్రయోజనాల శ్రేణిని అందిస్తోందన్నారు. ఈ చొరవ ఇండియా కాఫారెక్స్ స్పెషలిస్ట్‌గా థామస్ కుక్ స్థానాన్ని పునరు ద్ఘాటి స్తుందన్నారు. ఆవిష్కరణ ఉన్నతమైన కస్ట మర్ అనుభవంపై కంపెనీ యొక్క నిరంతర దృష్టిని హైలైట్ థామస్ కుక్స్ ఎంటర్ప్రైజ్ఎఫ్ఎక్స్ కార్డ్ చేస్తోందన్నారు.

రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రకటనకు ఎంసిఎంసి కమిటీ అనుమతులు తప్పనిసరి

ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

హైదరాబాద్ సీటు, ఏప్రిల్19(జనం సాక్షి) :

ఎలక్ట్రానిక్ మీడియా,లోకల్ కేబుల్ ,సోషల్ మీడియా, ఇతర ఆన్ లైన్ మాధ్యమాలలో ప్రకటనలు, ఆడియో, ఎఫ్ఎం రేడియోలో ప్రకటనలు, బల్క్ ఎస్ఎంఎస్‌లు, వీడియో మెసేజ్‌లు, సినిమా థియేటర్లలో ప్రకటనలు, కరపత్రాల ప్రింటింగ్ అనుమతులను ఎంసిఎంసి కమిటీ ద్వారా తప్పని సరిగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సిపిఆర్ఓ కార్యాలయంలో ఎంసీఎంసి కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రకటనల కొరకు తప్పనిసరిగా ఎంసిఎంసీ అనుమతి తీసుకోవాలని అన్నారు. అందుకోసం 48 గంటల ముందు నిర్ణీత దరఖాస్త ద్వార అప్లై చేసుకోవాలని అన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థి గానీ తన ఏజెంట్ గానీ అప్లై చేసుకోవచ్చును. ప్రింటింగ్ ప్రెస్ ప్రింటింగ్ చేసిన కరపత్రాలపై పబ్లిషర్ పేరు, అడ్రస్, హ్యాండ్ బిల్ ఇతర పత్రాలు ముద్రించిన సందర్భంలో తప్పని సరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని తెలిపారు. అట్టి కరపత్రాల పోస్టర్లో ఎవ్వరి పై వ్యతిరేకంగా ప్రచారం చేయడం కానీ కులం, మతం విమర్శించడం, కోర్టు కేసులు, కోర్టు తీర్పు పై విమర్శించడం లేకుండా కరపత్రాలు ప్రింటింగ్ చేయాలని తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 127 ప్రకారంగా ఏదైనా ప్రింటింగ్ చేసిన పబ్లిషర్ పేరు అడ్రస్ ప్రింటింగ్ చేసే వ్యక్తి పేరు లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏ కరపత్రం అయిన ఎంసిఎంసి కమిటీ అనుమతి తీసుకొని ప్రింటింగ్ చేయాలనిఈ విషయంలో ప్రింటింగ్ యాజమాన్యం సహకరించాలని కోరారు. హైదరాబాద్ జిల్లాలో ప్రింటర్స్ ఇతర జిల్లాల సంబంధించిన ప్రింటింగ్ చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో అట్టి జిల్లా ఎంసీఎంసి కమిటీ అనుమతి తీసుకొన్న తర్వాతనే ప్రింట్ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

ఎర్లీ బర్డ్ 1.13కోట్లు వసూలు

జవహర్ నగర్లో రికార్డు సృష్టించిన పన్ను వసూలు

5శాతం రాయితీని సద్వినియోగం చేసుకోండి

జవహర్ నగర్, ఏప్రిల్ 19, (జనం సాక్షి):

జవహర్ నగర్ లో ఎర్లీబర్డ్ను విశేషా స్పందన లభించిందని, ఇంటి పన్నులు చెల్లించి ప్రగతికి సహకరించాలని జవహర్ నగర్ కార్పొరేషన్ ఆర్వో ప్రభాకర్ యాదవ్ అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ లో శుక్రవారం బిట్స్ ఫిలానీ, ఆర్మీకాలేజీ, సీఆర్పీఎఫ్‌లో కలసి ఒకేరోజు 1.30కోట్లు పన్ను వసూలు అయి రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా ఆర్ఓ ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం 5శాతం రాయితీతో అద్భుతమైన ఆఫర్ పెట్టించి, ఇంటి యజమానులు ఎర్లీబర్డ్ను సద్వినియోగం చేసుకోని అభివృద్ధిలో భాగస్వాములు అవ్వలని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్

రాగిడి లక్ష్మారెడ్డి

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 19 (జనం సాక్షి)

కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో, హామీలను అమలు చేయడంలో గోరంగా విఫలమైందని మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుండి తెలంగాణ రాష్ట్రం తిరుగమన దిశలో పయనిస్తుందన్నారు. బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి మినహా కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసింది ఏమీ లేదన్నారు. గత పది సంవత్సరాలలో హైదరాబాదు నగరాన్ని కెసిఆర్ విశ్వ నగరంగా తీర్చిదిద్దారన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం బిజెపి, కాంగ్రెస్ నాయకులకు రాజకీయ పునరావస కేంద్రంగా మారిందన్నారు. ప్రజా సమస్యలను పక్కనబెట్టి కాంగ్రెస్ పార్టీ రాజకీయాలను చేస్తుందని విమర్శించారు. మే 13వ తేదీన

జరిగే పార్లమెంటు ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు ,సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో తాండూరు ప్రాంతానికి ఓరుగేది ఏమీ లేదు

- ప్రతీ ఊరికి వస్తా, రచ్చబండ కాడ కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ప్రజలకు వివరించి చెప్పుదాం
- కాంగ్రెస్ 6 గ్యారెంటీలపై పోస్టు కార్డు ఉద్యమం చేద్దాం
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

తాండూరు ఏప్రిల్ 19(జనం సాక్షి)

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో తాండూరు ప్రాంతానికి ఓరుగేది ఏమీ లేదని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తాండూరులోని ఆయన నివాసంలో పెద్దేముల్, కోట్ పల్లి, తాండూరు రూరల్, తాండూరు టౌన్, యాలాల, బషీరాబాద్ మండలాల పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ తగ్గలేదని గుర్తు చేశారు. గ్రామాల్లో కొత్తగా బూత్ కమిటీలు ఏర్పాటు చేసుకుందామన్నారు.ప్రతీ ఊరికి వస్తా, రచ్చబండ కాడ కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ప్రజలకు వివరించి చెప్పుదామని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకోమ్మలన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీల పై పోస్టు కార్డు ఉద్యమం చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హక్కుల కోసం పోరాడిన కాసాని జ్ఞానేశ్వర్‌ని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మొదటి రిజిస్ట్రేషన్ చామల కిరణ్ కుమార్ రెడ్డిదే

ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 19 (జనం సాక్షి)

కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిపై వస్తున్న ఆరోపణలపై ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ రాగన్న గూడెం సర్వే నంబర్ 501లో అట్టి ప్లాట్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మొదటి రిజిస్ట్రేషన్ చామల కిరణ్ కుమార్‌ది మాత్రమే చామల కిరణ్ కుమార్ అనే వ్యక్తి అట్టి స్థలంలో ఎప్పటినుండో పొజిషన్‌లో ఉన్నాడు. మున్సిపాలిటీ నుండి అన్ని అనుమతులు ఉన్నాయని కోర్ట్ ద్వారా అవతలి వ్యక్తి కోర్ట్ రిఫర్ కేసు తీసుకువచ్చాడు. కాబట్టి పూర్తి విచారణ చేపట్టి కోర్ట్‌కి రిపోర్ట్ ఇస్తామని అన్నారు మా విచారణలో చామల కిరణ్ కుమార్ అనే వ్యక్తి 2003 సంవత్సరం లోనే ప్లాట్ కొనడం జరిగింది. పిర్యాదు దారుడు మాత్రం 2015 సంవత్సరంలో ప్లాట్ కొనడం జరిగింది అని సిఐ వివరణ ఇచ్చారు. కిరణ్ కుమార్ ప్లాట్ నంబర్స్‌కి పిర్యాదుదారుడి ప్లాట్ నంబర్‌కి సంబంధం లేద..పూర్తి స్థాయి విచారణ జరిపి కోర్ట్‌కి నివేదిక అందచేస్తామని సీఐ తెలిపారు.

వేసవి కాలం ముగిసే నాటికి వంతెనల నిర్మాణాలు పూర్తవ్వాలి

వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 19 (జనంసాక్షి)

వనపర్తి నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాల రహదారుల మధ్యన నిర్మిస్తున్న వంతెనల నిర్మాణాలను వేసవికాలం పూర్తయ్య లోపు పూర్తి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఖిల్లా ఘనపురం మామిడిమాడ-సల్కలాపురం మధ్యలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం రహదారులను అన్నింటినీ బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, వెంకట్రావు, ఖ్యామ వెంకటయ్య, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో వాహనాల విస్తృత తనిఖీలు

వనపర్తి జిల్లాలో చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న అడిషనల్ ఎస్పీ

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 19 (జనం సాక్షి)

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షితమూర్తి ఆదేశానుసారం వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ ఏఆర్ శ్రీ ఎస్ వీరారెడ్డి, పెద్దమందడి పోలీస్ స్టేషన్, మోజర్ల ఎన్ హెచ్ 44 దగ్గర వాహనాల తనిఖీ చేశారు.ఈ తనికిలలో ఒక వాహనంలో ఒక వ్యక్తి వద్ద 53400/- రూపాయలు ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున సీజ్ చేశారు. పెద్దమందడి పోలీస్ స్టేషన్ పరిధిలో బుద్ధారం చెక్పోస్ట్ దగ్గర ఒక వ్యక్తి నుండి 1, 50,000/- సీజ్ చేయడం జరిగినది ఈరోజు వనపర్తి జిల్లాలలో మొత్తం, 2,53,400/- రూపాయలు 15 లీటర్ల మద్యం పట్టుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు రూ.50వేల రూపాయల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు ఆధారాలను చూపాలని తెలిపాడు. లేని యెడల నగదు, ఇతర వస్తువులు, బంగారం ఆభరణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎన్నికలను స్వేచ్ఛ నిష్పక్షపాతముగా నిర్వహించడమే లక్ష్యంగా వనపర్తి జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తున్నదని తెలియజేశారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుకోవాలి

ఓటరు అవగాహన ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏర్పాటు చేసిన ఓటరు అవగాహన ర్యాలీని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జెండా ఊపి ప్రారంభించారు.కలెక్టరేట్ నుంచి కళా బృందం ఆలపించిన ఓటరు చైతన్య గీతాల మధ్య కొనసాగిన ఈ అవగాహన ర్యాలీ శాసన్ పల్లి రోడ్డు, మున్సిపల్ పార్క్ మీదుగా టీచర్స్ కాలనీ నాగుల కట్ట వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీని ఉద్దేశించి ఆర్డీవో మధుసూదన్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్క ఓటరు స్వేచ్ఛాయుత వాతావరణంలో

వినియోగించుకోవాలన్నారు.ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సమర్థులైన నాయకులను ఎన్నుకుందుకు ఓటు వేయాలని కోరారు.స్వీప్ కార్యక్రమ నోడల్ అధికారి, జెడ్పీ ఇన్ చార్జి సీఈవో జ్యోతి మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగంలో యువత, ముఖ్యంగా మహిళలు ముందుండాలని సూచించారు. మహిళలు ఓటు వేయడమే కాకుండా రాజకీయాల్లోనూ రాణిస్తున్నారని తెలిపారు.ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్లు డబ్బు, మద్యం, ఇతర ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత, తహాసిల్దార్ రాణా ప్రతాప్, డీ.టీ. నారాయణ, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, మహిళా సంఘాల ఆర్పీలు, చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లక్షే లక్ష్యంగా కార్మికులు పని చేయాలి

డిఎం సుధా

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

ఆర్టీసికి రోజు లక్ష ఆదాయమే లక్ష్యంగా కార్మికులు పని చేయాలని నారాయణపేట డిఎం. సుధా కోరారు.లక్షే లక్ష్యం కార్యక్రమం ప్రారంభం ఆర్టీసిని లాభాల బాటలో తీసుకురావడానికి ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశానుసారము శుక్రవారం నారాయణపేట డిపోలో ఉదయం 11 గంటలకు డిపో మేనేజర్ సుధా ఆధ్వర్యంలో లక్షే లక్ష్యం కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం పతాకఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎం మాట్లాడుతూ ఈ సంవత్సరం 20 24 ఉగాది పండుగ నుండి వచ్చే సంవత్సరం 20 25 ఉగాది పండుగ వరకు మన డిపో యందు ప్రతిరోజు లక్ష రూపాయల ఆదాయం పెంచడానికి కృషి చేయాలని కోరారు. అందుకు డ్రైవర్ కండక్టర్ మెకానికల్ సిబ్బంది, సూపర్వైజర్లకు సూచించారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్, మెకానికల్ ఇంజనీర్ , సంక్షేమ కమిటీ మెంబర్, ట్రాఫిక్ సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మరమ్మతులు పూర్తి చేయాలి

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 19 (జనం సాక్షి)

అమ్మ ఆదర్శ పాటశాల ద్వారా పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలను గుర్తించి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఐడిఒసి ప్రజావాణి హాల్లో ఇంజనీరింగ్, విద్యా శాఖ అధికారులతో అమ్మ ఆదర్శ పాటశాల కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో పాటశాలల అభివృద్ధికి అవసరమైన మరమ్మతులు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, తాగు నీటి సౌకర్యం, బోర్డులు తదితర ఏర్పాట్లు చేసుకునేందుకు ఒక సువర్ణావకాశం అని తెలిపారు. ఇప్పటికే కమిటీలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని చాలా పాఠశాలల్లో కమిటీల ద్వారా పనులను గుర్తించి తీర్మానాలు చేసుకొని స్మృటిని పూర్తి అయిన వాటికి పరిపాలన అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మండల విద్యా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, స్కూల్ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి త్వరగా పనులు గ్రౌండింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజా సమస్యలపై దీర్ఘకాల పోరాటాలు చేస్తాం

- సాగునీరు, తాగునీరు 24 గంటల కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే
- త్వరలో వచ్చేది మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వమే
- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి ఏప్రిల్ 19(జనం సాక్షి)

కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండలం చెర్కుర్,నారాయపూర్ గ్రామాల్లో ప్రజా సమస్యలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అడిగి తెలుసుకున్నారు. తక్షణమే మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకుకి ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్నినికి బుద్ధిచెప్పాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం 4 నెలల్లో పూర్తిగా విఫలమైందని ప్రజా సమస్యలు గాలికి వదిలేశారని మండిపడ్డారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాని ఛీ కొడుతున్నారని హెద్దేవ చేశారు. కాంగ్రెస్

ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమయ్య, మైసయ్య, శ్రీను, లాలయ్య కొండల్, యాదయ్య, జంగయ్య , సైదులు,సతీష్ తదితరులు ఉన్నారు.

హత్య కేసులో నేరస్తునికి యావజ్జీవ శిక్ష

- 20 వేల జరిమానా
- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

నారాయణపేట జిల్లా నర్వ మండలం పెద్ద కడ్మూర్ గ్రామానికి చెందిన భుతగాదాలో హత్య చేసిన నేరస్థుడు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ నేరస్తుడైన మొండి బాలరాజు పైన నేరము నిరూపణ అయినందున యావజ్జీవ కారాగార శిక్షతో పాటు 20 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారని నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. 15 జూన్ 2022 జరిగిన హత్య కేసును నర్వ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్సై ఎం. విక్రమ్ కేసు నమోదు చేశారు. ఈ కేసుని అప్పటి మరికల్ సిఐ రామ్ లాల్ కేసును పరిశోధించి నేరస్తునికి వ్యతిరేకంగా 18 మంది సాక్షులను విచారించి నేరస్తునిపై చార్జిషీటు కోర్టులో వేయగా పిపి ఆకుల బాలప్ప 14 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి వాదనలు వినిపించగా ప్రస్తుత మరికల్ సిఐ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం నర్వ ఎస్ఐ కుర్మయ్య కోర్టు డూటీ ఆఫీసర్ వేణుగోపాల్ సాక్షులకు సమన్సు అందచేయగా బాలకృష్ణ కోర్టులైజన్ ఆఫీసర్, కోర్టుపిసి విజయ్ కుమార్ సహకరంతో సాక్షులను క్రమ పద్ధతిలో కోర్టులో హాజరు పరచగా నేరస్తునిపై నేరం రుజువు అయిందని తెలిపారు. శిక్ష ఖరారుచేస్తూ జడ్జి తీర్పు ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ నేరస్తునికి శిక్ష పడటంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, అప్పటి సిఐ రామ్ లాల్, ప్రస్తుత సిఐ రాజేందర్ రెడ్డి, అప్పటి ఎస్సై విక్రం, ప్రస్తుత ఎస్సై కురుమయ్య, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు వేణుగోపాల్, విజయ్ కుమార్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ బాలకృష్ణ లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు చేసే ఖర్చులను నమోదు చేయాలి

నాగర్ కర్నూల్ ఎన్నికల వ్యాయ పరిశీలకులు సౌరబ్

గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 19 (జనం సాక్షి)

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేసే ఖర్చులను ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు జాగ్రత్తగా నమోదు చేయాలని నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరభ్ అధికారులకు ఆదేశించారు. నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమితులైన సౌరభ్ శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యటించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో చేసే

ఖర్చులను ఏ విధంగా లెక్కిస్తున్నారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణలో అన్ని టీంలు సమన్వయముతో ఎన్నికల విధులు నిర్వహించాలని, అనుమానస్పద ఖాతాలను చెక్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఎస్ఎస్టి, విఎస్టి, ఎస్ఎస్సి అకౌంటింగ్ టీం సభ్యులు సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. ప్రచారానికి పార్టీ ద్వారా అభ్యర్థి తరపున ఖర్చుచేసే ప్రతి పైసాను పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద జమ చూపెట్టాలని ఆదేశించారు. అనంతరం సి విజిల్ యాప్, టోల్ ఫ్రే నెంబర్ 1950 కాల్ సెంటర్, గ్రీవేన్సు కమిటీ సెంటర్, మీడియా సెంటర్ లను వ్యయ పరిశీలకులు తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిఘా కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్వాడ్, ఎస్ఎస్టీ బృందాలను కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కంట్రోల్ రూంలో ఏర్పాటు చెసిన స్క్రీన్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డిఓ రామ్ చందర్ , అదనపు ఎస్పి గుణశేకర్, అన్ని టీంల నోడల అధికారులు, ఎంసిఎంసిటీం, అకౌంటింగ్ టీం సబ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు వేసవి ప్రేరణ తరగతులు

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

వేసవి సెలవుల్లో పదో తరగతి విద్యార్థులకు ప్రేరణా తరగతులు నిర్వహించేందుకు కార్యాచరణను రూపొందించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనికి సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ వేసవి శిబిర కార్యచరణపై చర్చించారు. ఈ వేసవి సెలవులు 45 రోజుల పాటు జిల్లాలోని నారాయణపేట, మక్తల్, కోస్గి పట్టణాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులను నిర్వహించాలని, ప్రతి ప్రభుత్వ పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థుల చొప్పున ఎంపిక చేసి ఈ ప్రేరణ తరగతులకు రోజు పంపించేలా ఆయా పాఠశాలల హెచ్ఎంలు విద్యార్థుల తల్లిదండ్రులను సంప్రదించి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రేరణ తరగతులు నిర్వహించే ప్రాంతాలలో స్థానికంగా ఉన్న గణితం, సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రతీ సంవత్సరం డిసెంబర్లో నిర్వచించే ప్రేరణా తరగతుల మాదిరిగా ఈ సారి ముందస్తుగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగస్వామి

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు శుక్రవారం నారాయణపేటకు చేరుకున్నారు. 11వ మహబూబ్ నగర్ పార్లమెంటరీ పరిధిలోని అభ్యర్థుల, 73 నారాయణపేట అసెంబ్లీ నియోజకవర్గం, 77 మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ప్రచార ఖర్చులు పరిశీలించేందుకు ఎన్నికల కమీషన్ కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగస్వామి జిల్లాకు చేరుకున్నారు. కలెక్టరేట్ లోజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ అశోక్ కుమార్లతో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగస్వామికి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటు చేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్సు, వీడియో సర్వేలెన్సు, వీడియో వ్యూయింగ్ బృందాలు, మీడియా సెంటర్, ఎలక్ట్రానిక్ అండ్ సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ తో పాటు కంట్రోల్ రూమ్, గ్రివ్సెన్ కమిటీ వాటి పనితీరు తదితర అంశాలను ఎన్నికల పరిశీకులకులు పరిశీలించారు. గ్రీవెన్స్ కమిటీలో పట్టుకున్న నగదు వివరాలను ఎన్నికల పరిశీలకులకు జెడ్పీ ఇన్చార్జి సిఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, జెడ్పి ఇన్చార్జి సిఈఓ జ్యోతి, అదనపు డీఆర్డిఏ అంజయ్య, ఎక్సైజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని

అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 19 (జనం సాక్షి)

వృద్ధులకు, దివ్యాంగులకు కల్పించిన హోం ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో హోం ఓటింగ్ అంశంపై సంబంధిత టీంలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రానికి వెళ్లే పరిస్థితిలో లేని వారికి, 85 ఏళ్ల పైబడిన వారికి, పీడబ్ల్యూడి ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించిందని, కాబట్టి హోమ్ ఓటింగ్ ప్రక్రియను మే 3,4 తేదీల్లో పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. హోం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు మండలాల వారీగా రూట్ చార్ట్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. హోం ఓటింగ్ నిర్వహించే సిబ్బంది అధికారిక హోం ఓటర్ల లిస్టును, ఎలక్షన్ మెటీరియల్ను సరిచూసుకోవాలన్నారు. హోం ఓటింగ్ విధులు నిర్వహించే సిబ్బంది నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. ఓటింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ నిర్వహించడానికి ముందే రాజకీయ పార్టీలకు, సంబంధిత ఓటరుకు, తహసీల్దార్లకు బీఎల్వోల ద్వారా సమాచారం అందించాలని తెలిపారు. ఓటరు ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం పోలీసు ఎస్కార్ట్ ఆధ్వర్యంలో డ్రాప్ బాక్సును సురక్షితంగా గమ్యస్థానానికి చేరవేయాలని చెప్పారు. సమావేశంలో ఇంఛార్జి డీఆర్డీవో నాగేంద్ర, హోం ఓటింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలకు కావాల్సిన మౌలిక వసతులను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 19 (జనం సాక్షి)

జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలకు కావాల్సిన మౌలిక వసతులను ఈనెల చివరి వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ అధికారులకు ఆదేశించారు.శుక్రవారం జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డును సునిశితంగా పరిశీలించారు. పిడియాట్రిక్ వార్డ్, పురుషుల , స్త్రీల మెడికల్ వార్డ్, ఓపి, ఎమర్జెన్సీ వార్డు, ల్యాబ్, ఫార్మా వంటి ప్రతి విభాగానికి వెళ్లి అక్కడి పరిస్థితులు, రోగులకు అందిస్తున్న వైద్యసేవలను క్షణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రి రెండవ అంతస్తులో కొత్తగా చేపట్టిన నిర్మాణపు పనులను గడువులోగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ, జిల్లా ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలు, కాలేజీ ఏర్పాటుకు అవసరమైన ప్రయోగశాలలు, అధ్యాపక బృందం, బోధన, బోధనేతర సిబ్బందితో పాటు, ఔట్ పేషంట్లకు చికిత్స ఆపరేషన్లకు అవసరమయ్యే పరికరాలు, మౌలిక సదుపాయాలు జాతీయ వైద్య మండలి ప్రకారం చెక్ లిస్టు తయారు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంత మంది డాక్టర్లు, సీనియర్ రెసిడెంట్స్, టుటార్లు ఉన్నారని అడిగి తెల్సుకున్నారు. ప్రతి ఒక డాక్టర్ ఎన్ఎంసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, హాజరు రిజిస్టర్ డిపార్ట్మెంట్ వారిగా ఉండాలని, బయోమెట్రిక్ ప్రతి ఒకరు

వేయాలన్నారు. ఆసుపత్రిలో ఉన్న పరికరాలు సరిగా పని చేస్తునయా లేదా చెక్ చేసుకోవాలన్నారు. అవుట్ పేషెంట్స్, ఇన్ పేషెంట్స్ ఎంత మంది ఉన్నారో అడిగి తెల్సుకున్నారు. పేషంట్స్ ఆసుపత్రిలో ఎప్పుడు అడ్మిట్ అయ్యారని సంబంధిత చెక్ లిస్ట్‌ను తయారు చేయాలన్నారు. తాగు నీరు, మరుగుదొడ్లు, పెయింటింగ్, మరమ్మత్తులు ఏమైనా ఉంటే సరిచేయలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ పార్వతి, సూపరింటెండెంట్ కిషోర్, టిఎస్ఏంఐడిసి ఈ ఈ జైపాల్ రెడ్డి, ఎఈ రహీమ్, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలి

జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

మక్తల్ ఏప్రిల్ 19 (జనం సాక్షి)

మక్తల్ నియోజకవర్గంలో వేసవిలో త్రాగునీటి ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మాయాంకు మిత్తల్ అన్నారు. శుక్రవారం మక్తల్ తహసీల్దార్ కార్యాలయంలో త్రాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి ఇబ్బందు లేకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. అవసరమైన చోట చేతిపంపులను మరమ్మత్ చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా అందించే తాగునీరు అన్ని ఇండ్లకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో తాగునీటి ఎద్దడి లేకుండా ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మిషన్ఎం పీడీవోలు, మిషన్ భగీరథ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

బండరావి పాకుల గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 19 (జనం సాక్షి)

రేవల్లి మండలం పునరావాస గ్రామమైన కొత్త బండరావి పాకుల గ్రామం పై ప్రత్యేక దృష్టిసారించి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

పేర్కొన్నారు. శుక్రవారం బండరావికాకుల గ్రామంలో గ్రామస్తుల నిర్మించుకున్న నూతన గృహప్రవేశాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని బాలస్వామి, రాజాపురం నరసింహ, రాంరెడ్డి, శివయ్య, రమేష్‌ల గృహప్రవేశాలలో ఎంఎల్ఏ పాల్గొన్నారు.గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పర్వతాలు, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యశీల రెడ్డి, సుల్తాన్, సురేష్ గౌడ్, రాజు, బాల్రెడ్డి, తిరుపతయ్య, సురేందర్, లింగస్వామి, శేఖర్, హోటల్ మల్లేష్ దెబ్బ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి

శ్రీరంగాపూర్ ఏప్రిల్ 19 (జనం సాక్షి)

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని సేరిపల్లి జానంపేట ఉపాధి హామీ పనుల్లో భాగంగా చెరువుల పూడికతీత పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగేందర్ పరిశీలించారు. అదేవిధంగా అక్కడ ఉన్న ఉపాధి కూలీల కొలతల ప్రకారం మీరు పనిచేస్తే 300 రూపాయలు వస్తాయి ఆవిధంగా పని చేయగలరని మరియు రెండు గ్రామాల ఉపాధి హామీ కూలీలు దాదాపు 500 వరకు ఉపాధి హామీ కూలీలు పనుల్లో పాల్గొనడం జరిగినదని కూలీల కూలీలందరికీ ఉదయం 7 గంటల వరకు పనికి వచ్చి మధ్యాహ్నం 12 గంటల వరకు పనిచేయగలరని తెలపారు. ప్రతికూలి ఉదయం తొందరగా వచ్చినచో పని కూడా ఎక్కువ పని జరిగే అవకాశం ఉన్నది కాబట్టి కూలి 300 రూపాయలు వచ్చే విధంగా పనిచేయాలని తెలియజేశారు. ఉపాధి కూలీల వారందరికీ షేర్ నెట్ మంచినీటి వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఏపీవో ఘట్టయ్య, టెక్నికల్ అసిస్టెంట్ సురేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పని

గత పదిహేను సంవత్సరాలుగా స్త్రీవాదం కొన్ని విషయాలను ముందుకు తెచ్చి చర్చకు పెట్టింది. అందులో ఇంటిపని గురించి కొత్త ఆలోచనలు రేపింది. ఆ ఆలోచనతో వచ్చిన కొన్ని కథలు ఇప్పుడు చూద్దాం!

తన ఇష్టాలకు, అభిరుచులకు అనుగుణంగా జీవించడానికి తనకిష్టమైన సంగీతాన్ని అభ్యాసం చేయడానికో, సాహిత్య సభకు వెళ్ళడానికో అవరోధమవుతున్న భార్యత్వాన్ని స్త్రీలదిగా ప్రత్యేకించబడిన ఇంటిచాకిరీ స్వభావాన్ని విమర్శిస్తూ.. కొండేపూడి నిర్మల 'అతని భార్య', 'నరకంలో నాలుగు నిమిషాలు' అనే రెండు కథలు రాశారు. ఈ కథల్లో స్త్రీకి స్వంత ఉనికి లేకుండా పోవటం, సంసారమే ఒక నరకంగా మారడం సూచించారు. ఇదే విషయం 1913 ప్రాంతంలో రాసిన రచనల్లో కన్పిస్తుంది. ఇందులో స్త్రీ భక్తినీ, రక్తినీ దాటి తన గురించి తాను ఆలోచించుకోవడం మొదలైనట్లుగా ఆధారాలూ ఉన్నాయి.

"ఇంటి పనులెల్ల దీరిచి యిటకు వచ్చు
సరికి కాంస్యమగుచుండె సదయ హృదయ
నా మనోభావమును, మరి నాకు గల్గు
చిక్కులను నీ వెరుంగుదు చిన్మయాత్మ"

స్త్రీలకు ఇంటి పనులు ఆనాడు కూడా భక్తి కూటమికి వెళ్ళడానికి అడ్డంకేనన్న విషయం ఆనాడే గుర్తించింది స్త్రీ. ఆనాటి నుండీ కవయిత్రులు రచనల్లో స్త్రీ దుస్థితి గురించి కొద్దోగొప్పో రాస్తూనే ఉన్నారనడానికి పై మాటలే నిదర్శనం.

సుఖానికి నోచుకోలేకపోవడం : వి. ప్రతిమ రాసిన మరో కథ 'ఇల్లాలి సుఖం'. ఈ కథలో నాయిక బతికినంత కాలమూ అత్తింట్లో అత్తకు అణకువైన కోడలిగా, భర్తకు బదులు చెప్పని భార్యగా నడచుకొని భర్త నిష్కరుణతో, కోడలి నిరాదరణతో హిస్టీరిక్‌గా మారి మంచంలో మరణయాతన అనుభవించి చనిపోయింది.

"అన్ని విధాలుగానూ దోపిడీకి గురయిన ఆ ఇల్లాలికి ఈ మునిమాపువేళ జబ్బు చేస్తే డాక్టరు వద్దకు తీసుకెళ్ళడానికి డబ్బులేదా?" అంటూ ఈ ఇంటికి ఎంత చాకిరీ చేసినా వీరిలో చలనం లేదని ప్రశ్నింపచేస్తుంది రచయిత్రి.

అత్తింటికీ, పుట్టింటికీ నడుమ అరవచాకిరీ చేస్తూ.. కండలు కరిగించుకొని చివరికి తన గురించి తాను పట్టించుకోకుండా చనిపోయిన సుఖవేణమ్మను ఉద్దేశిస్తూ.. రచయిత్రి ఇల్లాలి సుఖం చావులోనే ఉందంటూ ముగిస్తుంది. స్త్రీ బతికుండగా సుఖపడలేదనే స్పృహను, జాలిని పాఠకులలో కల్గిస్తుంది రచయిత్రి. లెనిన్ స్త్రీలను 'గృహబానిసలు' గా పేర్కొన్నారు. ఎందుకంటే చిల్లర ఇంటిపని ఆమెను కుదిపేస్తుంది. నోటిలో మాట నొక్కేస్తుంది. నిస్సహాయురాలిని చేస్తుంది. హీనపరుస్తుంది, (వాణి రంగారావు) అన్నది ఎంత నిజమో సుఖవేణమ్మలో స్పష్టంగా బోధపడుతుంది.

దోపిడి : స్త్రీ ఆర్థికంగానే కాక సాంఘికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా దోపిడీ చెయ్యబడుతోంది. చదువులేని స్త్రీకి ఈ దోపిడీ రెట్టింపవుతోంది. చల్లపల్లి స్వరూపరాణి రాసిన 'మా చిన్నత్త' కథ ఈ విషయాన్ని స్పష్టం చేసింది.

కుటుంబం, సంఘం అనేవి స్త్రీకి ఒక నీతి అనే యినుపచట్రాన్ని తయారుచేసి ఆ చట్రంలో ఎంతో అందంగా బలవంతంగా ఇరికించి ఆమెకేదో కిరీటాన్ని తొడిగినట్లు భ్రమింపచేయడానికి ఆమె చుట్టూ పకడ్బందీగా పన్నిన కుట్రలో స్త్రీ ఎలా బలైపోయిందో 'మా చిన్నత్త' కథలో చూపించారు రచయిత్రి. ఇంటిపని, వీధిపని రెండూ తనమీద మోపి తాను మాత్రం సోమరిగా తిరుగుతూ ఇంటికే పరిమితం చేసిన సోదరుడి ప్రాణం నిలబెట్టాను. నాకు మిగిలింది నీతీ, పనీ మాత్రమేనంటూ తన మనసులో గూడు కట్టుకున్న బాధను వ్యక్తం చేస్తుంది. స్త్రీని ఇంటికే పరిమితం చేసి ఆమె మీద నీతి అనే యినుప చట్రాన్ని తగిలించారు. "కేవలం జీవిత వాస్తవాలను చిత్రించడం వేరు. వాటి వెనుక గల శక్తులను అంటే జీవితంలోని ఘోరాలకు, అనర్థాలకు, సుఖాలకు, దుఃఖాలకు గల కారణభూతాలను విశ్లేషించి సాహితీరచన సాగించడం వేరు. రెండవరకం రచనలోనే సామాజిక దృక్పథం ఉంది అంటాం" (సొదుం రామ్మోహన్). అది ఎంత నిజమో, సామాజిక చైతన్యం స్త్రీకి ఎంత అవసరమో ఇక్కడ స్పష్టంగా తెలుస్తుంది.

విశ్రాంతి లేకపోవడం : వేదుల మీనాక్షీదేవి రచించిన ఇంకోకథ దినదిన గండం. కుటుంబం – మహిళ రోజువారి చాకిరీ ఈ కథలో ప్రధానంగా ఉంది. ఇంటిలో పని ఎంత చేసిన తెమలకపోవడం, ఎటుచూసిన చిందరవందరగా ఉన్న సామాన్లు, బట్టలు ఒకవైపు సర్ది అమ్మయ్య! ఈ పూటకు ఫర్వాలేదు అనుకునేలోపు మరో వైపు పని ఎదురుచూడటం %–% దినదినగండమే స్త్రీ ఇంటిపని. "ప్రతి మనిషి 24 గంటల్లో మూడు భాగాలు చేసి ఒక వంతు శ్రమించటానికి, ఒక వంతు అనుభవించటానికి, ఒక వంతు మరునాడు శ్రమకు సిద్ధపడటానికి వినియోగించుకోవటమన్న సూత్రం ఆధారంగా స్త్రీని చూస్తే ఆమె తన శ్రమఫలాన్ని పురుషుడిలా అనుభవించలేదని, విశ్రాంతి తీసుకోదని ఇరవైనాలుగు గంటలూ పనిచేస్తూనే ఉంటుందని గుర్తిస్తే, స్త్రీ శ్రమ ఎంతగా దోపిడీకి గురవుతోందో తెలిసి వస్తుంది" (ఆచార్య కొలకలూరి ఇనాక్). ఈ మాటలు అక్షర సత్యాలని, స్త్రీకి విశ్రాంతి అనేది కరువైందనేది దినదినగండం కథ స్పష్టం చేస్తుంది.

కుటుంబ చాకిరి : పంతం అమ్మాజీ రాసిన 'స్వయం కృతాపరాధము' కథలో అత్తగారి ఆరళ్ళు, కుటుంబ చాకిరీతో స్త్రీ హింసకు గురికావడం, చివరకు శరీరంలో సత్తువపోయి ప్రాణం పోవడంతో కథ ముగుస్తుంది. డబ్బే ప్రధానంగా భావించి తన కూతురు ఇంట్లో సుఖపడుతుందో లేదోననే ఆలోచన చేయని తండ్రి లీలకు వివాహం చేస్తాడు. చిన్నప్పటినుండి గారాబంగా పెరిగిన ఆమె కాపురానికి వెళ్ళిన కొద్దిరోజుల్లోనే ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు అత్తగారికి చాకిరీ చేయడం %–% దానికి ఫలితం ఆమెకు సూటిపోటి మాటలు, సాధింపులే మిగిలాయి. తన బాధను స్నేహితురాలితో పంచుకొందన్న కోపంతో ఆమెను కొట్టి బయటికి గెంటేస్తాడు భర్త. స్త్రీకి తనకంటూ ప్రత్యేక జీవితం లేకుండా పోయింది. "సంసార రథానికి రెండు చక్రాలుగా భార్యాభర్తలిద్దరిని పేర్కొన్నా, సంసార బరువు బాధ్యతలు గొడ్డు చాకిరి నిత్యం స్త్రీవే. కానీ పైపైన చేసే అజమాయిషీనే, రెండో భాగంగా భావించే భర్తలను చూసి స్త్రీ మాత్రం సంసారాన్ని ఈదడంలో సమానంగా భాగమవుతున్నామనే 'భయాన్విత' ఆలోచనలో ఉండి దుఃఖాన్ని దరిచేరినివ్వదు" (డా. కొలకలూరి మధుజ్యోతి) అదే చేసింది లీల.

దినదినగండం, స్వయంకృతాపరాధం రెండు కథల్లోనూ స్త్రీ సమస్యల పట్ల ఒక విధమైన సానుభూతి, జాలి, దయ, నిరసన, పోరాటపటిమ కన్పిస్తాయి.

పిల్లల పెంపకం : ఐ.వి.యస్. అచ్యుతవల్లి రాసిన 'కాలుకదపని అదృష్టం' కథలో కథానాయిక తన కుటుంబంలో బండచాకిరీ చేసి అవిటిది కావడం ఇతివృత్తం. పిల్లల బట్టల దగ్గర్నుంచీ, ఎవరికి ఏమి కావాలన్నా అన్నీ తనే చేసి అవిటిది అయిపోతుంది జయమ్మ. "చాకిరీ కోసమా పెళ్ళాం? నాలుగు రూపాయలు పారేస్తే, దాసీది చేసి పెడుతుంది కదా పన్లు అన్నీను? అన్న మాటకు సమాధానంగా కార్యేషు దాసీ అన్నాడు కదటోయ్ మరీ" అంటూ భర్త ఇలా అడుగడుగునా స్త్రీని ఒక దాసిగానే చూస్తున్నాడు తప్ప ఆమెకు కొంత సాయం చేద్దామనే ఆలోచన పురుషుడిలో లేదు.

ఉద్యోగ బాధ్యత : అవిశ్రాంత జీవితంలో స్త్రీ నిర్వహించే పాత్రలు విభిన్నం. ఒకదానొకకటి పొంతనలేదు. కాలంతో పాటూ ఆలోచనలూ మారి, ఎంతో అభివృద్ధి చెందింది సమాజం. అయినా స్త్రీకి తిప్పలు తప్పడంలేదు. ఇంటిపని, ఆఫీసు పనులలో ఉక్కిరిబిక్కిరి అయ్యే

రేపటి సంచికలో

జీవన ఉత్సాహం

మన దేశంలో యోగా గురువులంటే పురుషులే కనిపిస్తుంటారు. కాని హన్సా యోగేంద్ర యోగా గురువుగా చేసిన కృషి ఎవరికీ తక్కువ కానిది. ముఖ్యంగా వయోవృద్ధులలో నైరాశ్యం తొలగి జీవన ఉత్సాహం ఏర్పడాలంటే ఏం చేయాలో ఆమె వీడియో పాఠాల ద్వారా తెలియచేస్తుంది. ఆలోచన, ఆహారం, ఆరోగ్యం ఈ మూడింటికీ మార్గదర్శి హన్సా యోగేంద్ర. ముందు మనం హన్సా యోగేంద్ర రోజువారీ జీవితం చూద్దాం. ఆమె ఉదయం 5 గంటలకు నిద్ర లేస్తారు. కాసేపు మంచం మీదే పవన ముక్తాసన వంటి ఒకటి రెండు ఆసనాలు వేస్తారు. కొన్ని నిమిషాల ప్రాణాయా మం చేస్తారు. ఓంకార ధ్వని చేస్తారు. 'ఇది సృష్టిలోని శక్తిని మీకు అనుసంధానిస్తుంది' అంటారు. అప్పుడు 'మార్నింగ్ డ్రింక్' తాగుతారు. అంటే టీ, కాఫీ కాదు. రాత్రంతా వెండిగ్లాసులో ఉంచిన నీటిని కాచి దానిలో ఉసిరి, అల్లం, మిరియాలు, పసుపు, అశ్వగంధ మిశ్రమాల పొడిని కొద్దిగా కలిపి కాస్త నిమ్మకాయ పిండి ఆ కషాయాన్ని తీసుకుంటారు. 'ఇది జఠరాగ్నికి చాలా మంచిది' అంటారామె. ఆ తర్వాత కాసేపు మత్స్యాసనం, భుజంగాసనం, శలభాసనం వేస్తారు. సరిగ్గా 8.30 అల్పాహారం తీసుకుంటారు.

అల్పాహారం అంటే రాత్రి నానబెట్టిన డ్రైఫ్రూట్స్. చివరలో పాలు. ఆ తర్వాత ఆమె యోగా వీడియోలు రికార్డు చేస్తారు. లేదంటే తమ మానసిక శారీరక బాధలు చెప్పుకోవడానికి వచ్చే అనుయాయుల సమస్యలు విని కౌన్సెలింగ్ చేస్తారు. మధ్యాహ్నం భోజనంలో ఒక రోటీ, పప్పు, ఏదైనా కూర. 'నేను భోజన బల్ల మీద నీళ్ల గ్లాస్ పెట్టుకోను. మజ్జిగ గ్లాసు పెట్టుకుంటాను. నీళ్ల కంటే మజ్జిగ మన జీర్ణక్రియకు మంచిది' అంటారామె. ఆ తర్వాత పనిలో పడతారు. సాయంత్రం కాసేపు వాకింగ్ చేస్తారు. ఉడకబెట్టిన పప్పులేవైనా తీసుకుంటారు. రాత్రి సూప్‌తోపాటు, ఇడ్లీ సాంబార్ లాంటివి భుజిస్తారు. రాత్రి సరిగ్గా 10.30కు నిద్ర పోతారు. 'జీవితం ప్రశాంతంగా గడవాలంటే సిస్టమేటిక్‌గా ఉండాలి' అంటారామె.

యోగా గురువు

హన్సా యోగేంద్ర ముంబైలో పుట్టి పెరిగింది. చిన్న వయసులోనే యోగా పట్ల ఆకర్షితురాలైంది. బిఎస్సీ, ఎల్ఎల్‌బీ చేసినా మనసు యోగా వైపుకు లాగడంతో ప్రఖ్యాత యోగా గురువు యోగేంద్ర స్థాపించిన 'ది యోగా ఇన్‌స్టిట్యూట్'కు తరచూ వెళ్లేది. అక్కడే ఆమె యోగేంద్ర కుమారుడు జయదేవ యోగేంద్ర దగ్గర యోగా నేర్చుకుంది. ఆ తర్వాత జయదేవను వివాహం చేసుకుంది. ఈ పెళ్లికి ఆమెవైపు పెద్దలు అంగీకరించలేదు. కాని తన జీవితాన్ని యోగాకు అంకితం చేయాలన్న నిశ్చయంతో ఆమె జయదేవను వివాహం చేసుకుంది. ఆ తర్వాత భర్తతో కలిసి యోగా కేంద్రాన్ని వృద్ధిలోకి తెచ్చింది. ఇప్పుడు ఆమె 76 సంవత్సరాలు. గత ముప్పై, నలభై ఏళ్లలో ఆమె సంస్థ ద్వారా తయారైన యోగా టీచర్లు, ఆమె ద్వారా కనీసం లక్షమంది ప్రపంచవ్యాప్తంగా ఉన్నారు. ఇవాళ ఆమె చేసే వీడియోలు లక్షల్లో చూస్తున్నారు. జీవితాన్ని ఆనందమయం చేసుకోవడానికి యోగా ఉత్తమ మార్గం అంటారామె.

అలవాట్లు.. ఆలోచనలు

ఆలవాట్లు. ఆలోచనల మీద నియంత్రణ అన్నది జీవితాన్ని అదుపులో ఉంచుతుందని అంటారు హన్సా. అర్థవంతంగా జీవించడం ప్రతి ఒక్కరి అవసరం అని చెబుతారు. విపరీతమైన పరుగులాట, వేళకాని వేళ భోజనం, వేళకాని వేళలో నిద్ర... ఇవి జీవితానికి, ఆరోగ్యానికి ప్రధాన శత్రువులంటా రామె. ఇవే అనవసర వృద్ధాప్యాన్ని తెస్తున్నాయని అంటారు. ప్రకృతిలో దొరికే అందరికీ తెలిసిన పదార్థాలతోనే అకాల వృద్ధాప్యాన్ని నిరోధించవ చ్చంటారు. కాఫీ, టీ వంటివి కూడా శరీరానికి అక్కర్లేదని అవి అలవాటుగా మారి నాడీ వ్యవస్థను డీలా పరుస్తాయంటారు.

'ఐదు ముఖ్యమైన ఉదయపు అలవాట్లు','మంచినీరు తాగాల్సిన పద్ధతి', 'ప్రతి స్త్రీ వేయాల్సిన ఐదు ఆసనాలు', 'స్నానం చేయాల్సిన పద్ధతి','ఎలాంటి ఆహారం తీసుకోవాలి', 'జబ్బులు రానివ్వని ఐదు ముద్రలు'... ఆమె చేసిన ఇలాంటి వీడియోలన్నీ పెద్దవత్తున ఆదరణ పొందాయి. సాత్విక ఆహారం గురించి 'ది సాత్విక్ కిచెన్' అనే పుస్తకం రాశారామె. 'ఆధ్యాత్మికత, ఆసనాలు మన జీవితానికి మార్గం చూపుతాయి.

మిమ్మల్ని మీరు తెలుసుకోండి. తెలుసుకొని ఆధ్యాత్మికంగా మీ బలహీనతలను జయించండి' అంటారు హన్సా. 'జీవితం విసిరే సవాళ్లకు సిద్ధంగా ఉండి రిస్క్ తీసుకునైనా నిజాయితీగా పోరాడితే జీవితం కచ్చితంగా మీకు సంతోషాలనే ఇస్తుంది. జీవితాన్ని అనవసర జంజాటాల్లో పడేయకండి' అంటారామె. హన్సా కుమారుడు రిషి జయదేవ్ యోగేంద్ర కూడా యోగ సాధనలో ఉన్నాడు. 'అతన్ని చూసి నేను గర్విస్తున్నాను' అంటారామె.

ఎక్స్‌ప్రెస్ రైలు ఆపాలి

- గతంలో ఇచ్చిన హామీని మరిచిన ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఎలా గెలుస్తారో మేము చూస్తాం
- ఏకమై ఎంపీ అభ్యర్థినీ నిలదీసిన గ్రామస్తులు

బషీరాబాద్,ఏప్రిల్ 19 (జనం సాక్షి) : వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బషీరాబాద్ గ్రామంలో ప్రచారం చేస్తున్న సమయంలో ఎక్స్ప్రెస్ రైలు ఆపాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని నిలదీసిన గ్రామస్తులు,గ్రామస్తుల తరఫున ఆర్.ఎం.పి డాక్టర్ జయ్ రామ్ చారి మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో నవాంద్గి రైల్వే స్టేషన్ లో ఎక్స్ప్రెస్ రైలు ఆపాలని గతంలో 25 రోజులు రిలే నిరాహార దీక్ష చేయడం జరిగింది.సభలో మా సమస్యలను విన్నవిస్తానంటే,వేదికపై ఉన్న నాయకులు నాకు అవకాశం ఇవ్వలేదని, ఎక్స్ప్రెస్ రైలు ఆపే విషయంలో నాయకులే సహకరించడం లేదని,ఐదు సంవత్సరాల క్రితం టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గా రంజిత్ రెడ్డి పోటీ చేసేటప్పుడు బషీరాబాద్ మండల ప్రజలకు గెలిచిన వెంటనే ఎక్స్ప్రెస్ రైలు ఆపి చూపిస్తానని చెప్పి,గెలిచిన తర్వాత హామీని మరిచారని,ఐదు సంవత్సరాలు పదవిని అనుభవించిన తర్వాత మళ్లీ కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీ అభ్యర్థిగా రంజిత్ రెడ్డి పోటీ చేయడంతో గతంలో ఇచ్చిన హామీని మీరు నెరవేర్చలేదు,ఎంపీగా పోటీ చేసే హక్కు మీకు లేదని మండల ప్రజలు నిలదీశారు.మీరు ఎంపీగా పోటీ చేసి ఎలా గెలుస్తారో మేము చూస్తామని ఓటర్లు అందరూ ఏకమయ్యారు.

ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనకు పాల్పడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు పట్టణ సిఐ జి.సంతోష్ కుమార్

తాండూరు ఏప్రిల్ 19(జనంసాక్షి) : ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనకు పాల్పడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని పట్టణ సిఐ జి.సంతోష్ కుమార్ వాహనదారులకు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా పట్టణ సిఐ జి.సంతోష్ కుమార్ మరియు సిబ్బంది తో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. త్రిబుల్ రైడింగ్ చేస్తున్న ద్విచక్ర వాహనదారుల పైన మరియు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇచ్చిన వారిపైన కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా పట్టణ సిఐ జి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని వాహనదారులకు సూచించారు. వాహనదారులు తప్పక లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా రోడ్డు కు వారదిగా వాహనాలు నిలపరాదని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపరాదన్నారు. సౌండ్ పోలీషన్ వాహనలపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

కాంగ్రెస్, సిపిఐ(ఎం) కలిసి పోటీ

- పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఇరు పార్టీల అంగీకారం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్, ఏప్రిల్ 19 (జనం సాక్షి) : పార్లమెంటు ఎన్నికల్లో కలిసి ముందుకెళ్లాలనీ, ప్రయాణించాలని కాంగ్రెస్, సీపీఐ(ఎం) పార్టీలు అంగీకారానికి వచ్చాయి. శుక్రవారం హైదరాబాద్ లోని ఎంబీ భవన్లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డితో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. సుమారు 45 నిమిషాలకుపైగా పలు అంశాలపై చర్చించారు. అనంతరం మీడియాతో భట్టి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లౌకికవాద పార్టీలు ఇండియా కూటమిలో ఉన్నాయని చెప్పారు. సాధారణ ఎన్నికల్లో లౌకిక ప్రభుత్వ ఏర్పాటు కోసం కృషి చేస్తామని అన్నారు. తెలంగాణకు సంబంధించి పార్టీ ఆదేశాల మేరకు సీపీఐ(ఎం) కార్యాలయానికి వచ్చాననీ, ఎన్నికల్లో కలిసి ప్రయాణం చేద్దామని కోరానని చెప్పారు. కాంగ్రెస్‌తో కలిసి అడుగులు వేయాలనీ, మద్దతు ప్రకటించాలంటూ అభ్యర్థించడం కోసం వచ్చానని అన్నారు. ఇరు పార్టీల పరంగా అభిప్రాయాలు పంచుకున్నామని వివరించారు. ఇరువురి అభిప్రా యాలపై సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానంతో మాట్లాడి శనివారం నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సాధారణ ఎన్నికల్లో కలిసి ప్రయాణిం చాలని ఇరు పార్టీలు సుహృద్భావ వాతావరణంలో ఓ అంగీకారానికి వచ్చామని అన్నారు.

మా ఆలోచనలకు అనుగుణంగానే కాంగ్రెస్ ఉంది : తమ్మినేని

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తమ పార్టీ కార్యాలయానికి రావడం, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్తో కలిసి పనిచేయాలంటూ కోరడం సంతోషకరమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చెప్పారు. ఇది తమ ఆలోచనలకు అనుగుణంగానే ఉందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, లౌకిక విలువలను కాపాడుకోవాలని చెప్పారు. బీజేపీని గద్దెదించడం కోసమే ఇండియా కూటమి ఏర్పడిందని అన్నారు. సహజంగానే కాంగ్రెస్తో కలిసి పనిచేయడం అనివార్య పరిణామమని చెప్పారు.

తెలంగాణలోనూ కాంగ్రెస్తో కలిసి పనిచేయాలన్నది తమ నిర్ణయమన్నారు. అందులో తేడా రాదని అన్నారు. కలిసి పనిచేయడమనేది ఉభయత్రా ఇచ్చిపుచ్చుకోవడాలు, గౌరవాలు కొన్ని అంశాలున్నాయని వివరించారు. సీట్లు, మద్దతు విషయంలో కాంగ్రెస్, తమ అభిప్రాయం భట్టితో మాట్లాడామని చెప్పారు. వాటిపై సీఎం, కాంగ్రెస్ అధిష్టానంతో మాట్లాడి చెప్తామన్నారని అన్నారు. శనివారం ఓ నిర్ధారణకు వస్తామన్నారు. తాము నిర్ణయించుకున్న భాగానికి పోను మిగతా అన్ని సీట్లలో కాంగ్రెస్తో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు. తాము కోరిన విషయాల్లో సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నామని చెప్పారు. పోటీ విషయంలో తమ ప్రతిపాదన పెట్టామనీ, ఆ విషయం శనివారం తేలుతుందన్నారు. మిగతా స్థానాల్లో కాంగ్రెసు మద్దతివ్వడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. కేరళలో సీఎం రేవంత్‌రెడ్డి అలా మాట్లాడి ఉండాల్సింది కాదన్నారు. అక్కడ సీపీఐ(ఎం), బీజేపీ ఘర్షణ పడుతున్నాయని చెప్పారు. వందల మంది తమ పార్టీ కార్యకర్తలను బీజేపీ హత్య చేసిందన్నారు. అక్కడ బీజేపీని నిలువరించడానికి సీపీఐ(ఎం) శాయశక్తులా కృషి చేస్తోందనీ, అందులో విజయం సాధించిందని అన్నారు. అక్కడకు పోయి బీజేపీతో సీపీఐ(ఎం) సంబంధాలున్నాయని వ్యాఖ్యానించడం సరైంది కాదన్నారు. తెలంగాణలో బీజేపీ రాకుండా కాంగ్రెస్, సీపీఐ(ఎం) కలిసి ఆలోచించాలని సూచించారు. బీజేపీ ఒక్క సీటు గెలవకుండా చూడాలన్నారు. భువనగిరి సీటుపై చర్చ జరిగిందని చెప్పారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ(ఎం) కలిసి చర్చించినపుడు తుది నిర్ణయానికి వస్తామన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చడం.. సమాజ సేవనే

మోమిన్ పేట సీఐ ఆంజనేయులు

మోమిన్ పేట ఏప్రిల్ 19 (జనం సాక్షి)

ప్రజల దాహార్తిని తీర్చడం ఎంతో గొప్ప పరిణామం పేట సిఐ ఆంజనేయులు పేర్కొన్నారు శుక్రవారం మోమిన్‌పేట పరిధిలోని ఎన్కతల గ్రామంలో వికారాబాద్ జిల్లా పోలీస్ తరఫున వేసవికాల సమయంలో బాటసారిల యొక్క దాహం తీర్చడం కోసం ఎనకతల గ్రామం మోమిన్పేట్ పోలీస్‌స్టేషన్ తరఫున చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలివేంద్రాన్ని మోమిన్పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎస్సై అరవింద్ నాయకులు మాజీ ఎంపిటి సి మల్లేశం యాదవ్ శ్రీనివాసరెడ్డి ప్రతాపరెడ్డి పాల్గొన్నారు

ఆర్గానిక్ వ్యవసాయమే ఆరోగ్యదాయకం

- భూమిని, గోవులను నమ్మితేనే వ్యవసాయ రంగం అభివృద్ధిలోకి
- రసాయనాలను వదిలిపెట్టి ఆర్గానిక్ వ్యవసాయం వైపు రైతులు చూడాలి.
- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కమల్ టోరి

శంషాబాద్, ఏప్రిల్ 19 (జనంసాక్షి) : ఆర్గానిక్ వ్యవసాయం తోనే మానవ మనుగడ సాధ్యమవు తుందిని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పంచాగావ్య విద్యాపీఠం మాజీ కార్యదర్శి కమల్ టోరి తెలిపారు. శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద షాపూర్ గ్రామంలో శుక్రవారం మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో వ్యవసాయ క్షేత్రంలో ఆర్గానిక్ పద్ధతుల ద్వారా పండించిన పంటలను పంచాగావ్య విద్యాపీఠ సభ్యులు పరిశీలించా రు. గోసంరక్షణ యాగంలో ముఖ్య అతిథి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కమల్ టోరి పాల్గొన్నారు. అనంతరం కమల్ టోరి మాట్లాడుతూ ఆర్గానిక్ వ్యవసాయం తోనే మానవ మనుగడ సాగుతుందన్నారు. రసాయన ఎరువుల ద్వారా పండించిన పంటలు తినడం ద్వారా అనేక రకాల అనారోగ్య సమస్య లు వస్తున్నాయన్నారు. ఆర్గానిక్ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తే పెట్టుబడి భారం తగ్గడంతో పాటు నాణ్యపైన పంటలను పండించవచ్చు అధిక లాభాలను ఆర్జించవచ్చు అన్నారు. సేంద్రీయ పద్ధతుల ద్వారా వ్యవ సాయం చేయడం అంటే రసాయనా లను వాడకుండా గోమాతను భూమిని నమ్ముకుని వ్యవసాయం చేయడమే సేంద్రీయ పద్ధతుల ద్వారానే వ్యవసా యంలో లాభా లు పొందుతారు. నేడు వాడే వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించే పంటలు తినడం ద్వారానే క్యాన్సర్ సంబంధించిన అనేక అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. రైతులు సేంద్రీయ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేయడం వల్ల నాణ్యత గల హారాన్ని ప్రజలకు అందించవచ్చు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆరోగ్యానికి సేంద్రియ పద్ధతులు ద్వారా పండించే పంట మేలు అన్నారు. సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేస్తే నేల శక్తి పెరుగుతు ందాన్నారు. నేలలో హ్యూమస్ నిలువలు పుష్కలంగా పెరిగి పంటకు కావలసిన పోషకాలను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ అజయ్ మిశ్రా, గోశాల ప్రతినిధులు మహేష్ అగర్వాల్, టీ కం రూపాస్, సంజయ్, సత్యజిత్, వీరారెడ్డి, విట్టలయ్య, శ్రీనివాస్, విజయ్, భారతి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

- పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరుకు అవసరమగు మౌలిక సదుపాయాల కల్పన
- సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు

తాండూరు ఏప్రిల్ 19(జనంసాక్షి) : సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహించాలని సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో తాండూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని తహసీల్దార్లకు, సెక్టార్ అధికారులకు, పోలీసు సిబ్బందికి, టీమ్ లకు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో మాట్లాడుతూ వేసవికాలం ఉన్నందున ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రంలో ఓటరుకు కావలసిన మౌలిక సదుపాయాలైన ర్యాంపు, త్రాగునీరు, టెంట్, మరుగుదొడ్లు ఇతర సౌకర్యాలు వెంటనే కల్పించాల

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
20 ఏప్రిల్ 2024
తెలంగాణ

మున్నేరు కేబుల్ బ్రిడ్జి నిర్మాణంపై మంత్రి తుమ్మల సలహాలు సూచనలు

ఖమ్మం టౌన్, ఏప్రిల్19(జనంసాక్షి)
ఈరోజు ఖమ్మం నందు తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావుని నూతనంగా నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి సంస్థ ప్రతినిధులు కలిసినారు వారికి మంత్రి తుమ్మల సలహాలు సూచనలు చేశారు.1. వర్షాకాలం రాకముందే మున్నీరు కాంక్రీట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు..2. కేబుల్ బ్రిడ్జి నందు నీటి నిల్వ కొరకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ తో సమన్వయ తీసుకొని చెక్ డాం నిర్వహించడం వలన భూగర్భ జలాలు పెరగడం కొరకు దోహదం పడతాయని మరియు పర్యావరణంగా అభివృద్ధి చెందని ఆయన సూచించారు..3. పాత బ్రిడ్జిని సుందరం కొత్తగా చేసి పర్యాటకంగా ప్రాంతంగా అభివృద్ధి చేయాలని అన్నారు..4. ట్రాఫిక్ పోలీసు వారిని సంప్రదించి వారి సలహాలు సూచనలు ప్రకారం ప్రజలకు అసౌకర్యంగా కలవకుండా ట్రాఫిక్ ని నియంత్రించి5.మొన్నేరుకు ఇరువైపులా కొత్తగా నిర్మించున్న రిటర్నింగ్ వాళ్ళ నిర్మాణ సంస్థని సమన్వయ పరచుకొని ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు.

ఖమ్మంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ హెలికాప్టర్ తనిఖీ

ఖమ్మం , ఏప్రిల్ 19 (జనంసాక్షి):
కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ను ఖమ్మంలో ఎన్నికల అధికారులు తనిఖీ చేశారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాండ్ర వినోద్ రావు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు రక్షణ మంత్రి రాజ్నాథ్ శుక్రవారం ఖమ్మం వచ్చారు. ఆయన ప్రయాణిస్తున్న ప్రత్యేక హెలికాప్టర్ నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో దిగింది. కాగా ఆయన నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన అనంతరం రక్షణ మంత్రి హెలికాప్టర్ ను ఎన్నికల అధికారులు కొద్ది సమయం పాటు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం జిల్లా సాంఘీక సంక్షేమ శాఖాధికారి కస్తాల సత్యనారాయణ నేతృత్వంలో తనిఖీలు నిర్వహించారు. హెలికాప్టర్ లోని అణువణువునూ నిశితంగా పరిశీలించారు. సుమారు అరగంట పాటు అధికారులు ఈ తనిఖీలను చేపట్టారు. జిల్లా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ సైతం ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. కాగా హెలికాప్టర్ లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని వారు వెల్లడించారు.

నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న రాజ్నాథ్..
నామినేషన్ల కార్యక్రమానికి ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఖమ్మం బీజేపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు శుక్రవారం నామినేషన్ వేసేందుకు సమాయత్తం అయ్యారు. ఆయన నామినేషన్ ప్రక్రియకు కేంద్ర రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ హాజరవడం ఒకింత అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ విషయం రాజకీయ వర్గాల్లో సైతం చర్చకు దారితీసింది. జిల్లాలో బీజేపీ ప్రభావం ఇప్పటి వరకూ జరిగిన ఎన్నికలను పరిశీలిస్తే చాలా తక్కువ. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆ పార్టీకి పది నియోజకవర్గాల్లో వచ్చిన ఓట్లు అంతంత మాత్రమే. అయితే ఆధ్యాత్మిక నేపథ్యం కలిగిన కుటుంబం నుంచి అభ్యర్థిని ఎంపిక చేయడం, నామినేషన్ దాఖలుకు కేంద్ర రక్షణ మంత్రి వంటి ప్రముఖుడు సైతం హాజరవ్వడం చూస్తుంటే తెలంగాణలో కాంగ్రెస్ కు కంచుకోటగా ఉన్న ఖమ్మం జిల్లాలో పార్టీ ప్రాభవాన్ని పెంచాలన్న వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది. అభ్యర్థి తాండ్ర వినోద రావు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకునే ముందు ఖమ్మం నగరంలో భారీ వాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో రాజ్నాథ్ సింగ్ పాల్గొని కార్యకర్తలకు, అభిమానులకు అభివాదం చేయడం ఆసక్తిని కలిగించింది.

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు..

ఖానాపురం నుండి కాంగ్రెస్లో చేరికలు..

పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి..

కోదాడ,ఏప్రిల్ 19 (జనంసాక్షి):
కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి నాయకులు తమ పార్టీలోకి చేరుతున్నారని పార్టీలోకి చెరిన వారికి ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా సమచితస్థానం కల్పిస్తామని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, ఖానాపురం గ్రామ మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు, సీనియర్ నాయకులు కనగాల లక్ష్మయ్యను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ... అనంతగిరి మండల వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, ఖానాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కనగాల వీరయ్య, మర్రి సంతోష్, గాదె రామారావు, ఉయ్యాల వీరయ్య గౌడ్, గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ పత్రాలు దాఖలు

ఖమ్మం టౌన్, ఏప్రిల్ 19 (జనంసాక్షి)
ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో రెండో రోజు ఒక నామినేషన్ స్వీకరించినట్లు ఖమ్మం రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో భారతీయ జనతా పార్టీ తరఫున తాండ్ర వినోద్ రావు ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఎన్నికల వ్యయ పరిశీలకులుగా కళ్యాణ్ కుమార్ దాస్

నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 19,(జనం సాక్షి):
నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులుగా ఐఆర్ఎస్ అధికారి కళ్యాణ్ కుమార్ దాస్ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంను సందర్శించారు.కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరి చందన తన చాంబర్లో పుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆమె గురువారం ప్రారంభమైన లోకసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను, వివిధ రకాల ఫారాలు, డిపాజిట్,తదిత అంశాలపై చర్చించారు. అంతకుముందు రిటర్నింగ్ అధికారి చాంబర్లో ఎన్నికల పరిశీలకులు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ ,డిప్యూటీఆర్ఓ నటరాజ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రవికుమార్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మితో నామినేషన్ల కార్యక్రమాన్ని పరిశీలించారు. అంతేకాక వివిధ రకాల ఫారాలు, రిజిస్టర్ లను తనిఖీ చేశారు.జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్ ఉన్నారు.

శిథిలావస్థలో మినీ స్టేడియం..

నాలుగు సంవత్సరాలు కావస్తున్న.. అందుబాటులోనికి రాని క్రీడా సామాగ్రి..

67 లక్షల ప్రజాధనం వృధా..

తుంగతుర్తి ఏప్రిల్ 19 (జనంసాక్షి):
గ్రామీణ ప్రాంతాల్లోని ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుంది, లక్షలాది రూపాయలతో నిర్మించిన మినీ స్టేడియం నేడు వాటి ఆలనా పాలనా లేక అద్వాన స్థితికి చేరుకుంది. ఎంతో ఆశయంతో యువతలో క్రీడల పట్ల ప్రోత్సాహాన్ని నింపేందుకు నిర్మించిన మినీ స్టేడియం ను అధికారులు మండల కేంద్రంలో నిర్మించి తమ చేతులను దులుపుకున్నారు. కనీసం మినీ స్టేడియంలో యువత ఆడుకునేందుకు క్రీడా పరికరాలు సైతం సమకూర్చకపోవడంతో ప్రస్తుతం మినీ స్టేడియం పిచ్చి మొక్కలతో శిథిలావస్థకు చేరుకుంది. ఈ ప్రాంత యువతకు క్రీడా ప్రావీణ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 67 లక్షల రూపాయలు ఖర్చు చేసి మినీ స్టేడియాన్ని గత నాలుగు సంవత్సరాల క్రితం నిర్మించి వదిలేశారు. మండల కేంద్రంలోని గ్రామ శివారులో సుమారు 7 ఎకరాలలో నేషనల్ హైవే పక్కన ఎంతో ఆర్భాటంగా రాష్ట్ర ప్రభుత్వం మినిస్టీడియం నిర్మించడంతో ఈ ప్రాంత యువకులు తమ క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఎంతో ఆశతో ఎదురుచూసిన వారికి చివరికి నిరాశ మిగిలింది. మినీ స్టేడియాన్ని నిర్మించి నాలుగు సంవత్సరాలు అయినా ఇప్పటివరకు అందులో క్రీడా సామాగ్రి అందజేయకపోవడంతో భవనం సైతం శిథిలావస్థకు చేరుకొని అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. దీంతో భవనం కు ఉన్న కిటికీలు తలుపులు చెదలు పట్టి అధ్వానంగా ఉన్నాయి. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన మినీ స్టేడియం నిరుపయోగంగా మారిన అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంతో వ్యయం ఖర్చు చేసి నిర్మించిన మినీ స్టేడియంలో క్రీడా పరికరాలు అందుబాటులోకి రాకపోవడంతో యువతలో నిరాశని స్పృహలో కొట్టుమిట్టాడుతున్నారు. మినీ స్టేడియం గ్రామ శివారులో ఉండడంతో సాయంత్రం కాగానే మందుబాబులకు. అసాంఘిక శక్తులు మినీ స్టేడియంలోకి ప్రవేశించి అందులో ఉన్న తలుపులు కిటికీలు ధ్వంసం చేసిన తమకేమీ పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తున్న తీరు పట్ల యువత ఆగ్రహంతో ఉన్నారు. ప్రస్తుతం మినీ స్టేడియం చెట్లు పొదలతో పిచ్చి మొక్కలతో కిక్కిరిసి ఉండడంతో ఐకెపి నిర్వాహకులు మినీ స్టేడియాన్ని శుభ్రం చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా మార్చారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మినీ స్టేడియాన్ని అధునికరించి అందులో క్రీడా సామాగ్రిని సమకూర్చి ఒక క్రీడా శిక్షకుడిని ఏర్పాటు చేసి ఈ ప్రాంత యువతకు మినీ స్టేడియాన్ని అందుబాటులోకి తెచ్చే విధంగా కురిచేయాలని కోరుకుంటున్నారు

మినీ స్టేడియాన్ని ఆధునీకరించి వినియోగంలోకి తేవాలి.. ఇస్లావత్ నవీన్... ధ్యాన్ చందు అకాడమీ ప్రధాన కార్యదర్శి..

మండల కేంద్రంలో అధికారులు 67 లక్షల నిధులు వెచ్చించి 2015 సంవత్సరంలో జిల్లా క్రీడా సాధికార సంస్థ ఆధ్వర్యంలో మినిస్ట్రీయాన్ని నిర్మించారు. కానీ అందులో క్రీడా సామాగ్రిని క్రీడా శిక్షకుడిని నియమించకపోవడంతో స్టేడియం నిరుపయోగంగా మారింది ప్రస్తుతం పిచ్చి మొక్కలతో పరిసరాలు ఉన్నాయి. స్టేడియం భవనం శిథిలావస్థకు చేరుకుంది వెంటనే అధికారులు స్పందించి స్టేడియానికి మరమ్మతులు చేసి క్రీడా సామాగ్రిని. క్రీడా శిక్షకుడిని ఏర్పాటు చేసి మినీ స్టేడియాన్ని వినియోగంలోకి తేవాలని కోరారు.

నామ గెలుపు చరిత్రలో నిలిచిపోతుంది : పువ్వాడ

విస్తృత స్థాయి సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :
అధికారంలో లేమని అధైర్యపడొద్దు...నేను ఎవరికీ భయపడను.. నన్ను మంచి మెజార్టీతో గెలిపించండి...మీకు అన్ని విధాలా అండగా ఉంటా..ఎంతటి కష్టాన్నునైనా ఎదుర్కొంటానని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యలయంలో శుక్రవారం పార్టీ పట్టణ అధ్యక్షుడు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నామ మాట్లాడారు. మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ పంపిస్తే తెలంగాణా ప్రయోజనాలు కోసం జిల్లా వాణిని గొంతెత్తి మరింత బలంగా వినిపిస్తానని అన్నారు .గతం లో మంచి మెజార్టీతో గెలిపించారని, ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేనని అన్నారు. కార్యకర్తల కష్టం వల్లనే మాకీ పదవులు అన్నారు. ప్రతి ఓటరును ఇంటింటికి వెళ్లి కలిసి కేసీఆర్ పాలనలో జరిగిన అద్భుత ప్రగతిని వివరించి, ప్రజలతో మమేకం కావాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రతి వాగ్దానం వెనుక మోసం దాగి వుందని ప్రజలు గ్రహించారని, కనితో ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రజలకు వాస్తవాలు చెప్పి, అబద్ధపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఎంపీ గా పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ప్రయోజనాలు కోసం, ప్రాజెక్టులు, నిధులు, హక్కులు,రైతులు, బడుగు, బలహీన వర్గాల వారి కోసం మాట్లాడడం జరిగిందని చెప్పారు.అడ్డగోలుగా కృష్ణా నదీ నీటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తిన్నాయని, నీటి సమస్యకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్నారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడాలంటే బీఆర్ఎస్ ఎంపీ లు గెలవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా నామ , పువ్వాడకు కేక్ తినిపించి, జన్మ దిన శుభాకాంక్షలు తెలిపి, శాలువా తో సన్మానించారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ నామ గెలుపు చరిత్రాత్మకం అవుతుందని అన్నారు.నామ గెలుపు బీఆర్ఎస్ శిఖ లో మరో కల్కితరాయిగా మిగిలిపోతుందని అన్నారు. ప్రతి సారి నామకు ఖమ్మం నియోజకవర్గం నుంచి మంచి మెజార్టీనే వస్తుందని, ఈసారి కూడా గతాన్ని మించిన అద్భుతమైన మెజార్టీ వస్తుందని స్పష్టం చేశారు. కేసీఆర్ వాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. పోరాట పటిమతో పని చేసి, నామను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు కష్టపడి పని చేసే వారికి భవిష్యత్ లో తప్పని సరిగా అవకాశాలుంటాయని చెప్పారు.పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసం నేపథ్యంలో ప్రజల్లో వచ్చిన మార్పును అందిపుచ్చుకుని విజయం వైపు పయనించాలని అన్నారు .ప్రజలతో మమేకమై నామ గెలుపునకు కష్ట పడి పని చేయాలన్నారు. నామ అజాత శత్రువు అని అన్నారు. జిల్లాలో ని జాతీయ రహదారుల వెనుక నామ ఉన్నారని చెప్పారు. రైతుకు బాసటగా నిలిచి, కేంద్రం పై పోరాడి రైతు వ్యతిరేక నల్ల చట్టాలు వెనక్కి తీసుకొనేలా పోరాడారని తెలిపారు. మనం గెలవాలంటే నిత్యం ప్రజల్లోనే ఉండాలని , అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. రాష్ట్రంలో ఖమ్మం తో సహా 8 పార్లమెంట్ స్థానాలు గెలవబోతున్నట్లు సర్వేలు వెల్లడించాయని మధు చెప్పారు.ఈ సందర్భంగా నామను, పువ్వాడ అజయ్ కుమార్ ను సన్మానించారు.ఇంకా ఈ సమావేశం లో మేయర్ నీరజ, కూరాకుల నాగభూషణం,తాళ్లూరి జీవన్, బచ్చు విజయ కుమార్, వీరూ నాయక్, మెంతుల శ్రీశైలం, బొమ్మెర రామ్మూర్తి, దోకుపర్తి సుబ్బారావు, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, మక్బూల్, కర్నాటి కృష్ణ, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు,నాయకులు,రఘునాథపాలెంమండలనా యకులు,పార్టీఅనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్సులు,తదితరులు పాల్గొన్నారు.

వినోద్ కుమార్ డైనమిక్ లీడర్, ఆయన్ని గెలిపించుకోండి : రాజ్ నాథ్ సింగ్ కామెంట్స్..

ఖమ్మం టౌన్, ఏప్రిల్ 19 (జనంసాక్షి)
వినోద్ కుమార్ డైనమిక్ లీడర్ ఆయన్ని గెలిపించుకోండి.. తెలంగాణా సాధనలో బీజేపీ పాత్ర మరువలేనిది..తెలంగాణ ఏర్పడ్డ తరువాత నీతి నిజాయితీ గల ప్రభుత్వం వస్తుంది అని ప్రజలు ఆశించారు.... కానీ అవినీతిమంతమైన ప్రభుత్వాలు వచ్చాయి ప్రజలు రోడ్డున పడ్డారు.మోడీ ప్రభుత్వం. గత 10 సంవత్సరాలు నీతివంతమైన పాలన అందించాం.. మేనిఫెస్టో ప్రకారం 370 ఆర్టికల్ రద్దు చేస్తా అన్నం. చేసాము,అయోధ్య భావ్య మందిరం. నిర్మిస్త అన్నం నిర్మించాం..ఆడబిడ్డలు ఏ మతంలో వున్న ఆడబిడ్డలే.. వారిని గౌరవించాలి.ట్రిపుల్ తలాక్ రద్దు చేస్తా అన్నం. చేసాము. ఈ సారి అధికారంలో వస్తె. కామన్. సివిల్ కోడ్ అమలు చేస్తాంగత ప్రభుత్వాలు పేదరికం నిర్మూలం చేస్తా అన్నారు కానీ అధి సాధ్య పడలేదు .మోడీ 25 లక్షల నిరుపేదలను ఉన్నత స్థానానికి చేర్చాం.అంతర్జాతీయ సమాజంలో ఒకప్పుడు భారత్ అంటే లెక్కలేదు. ఈ రోజు భారత్ చెప్పింది వినే స్థాయికి భారత్ చేరుకుంది. ప్రపంచంలో అగ్రరాజ్యాలలో భారత్ దేశం 3 స్థానానికి చేరుకుంది .ప్రేమా ,అనురాగం. ప్రజల్లో అభిమానాన్ని పెంచుతుంది. ఉక్రెయిన్ యుద్ధ సమయంలో భారత్ దౌత్యనీతి తో మోడీ భారత్ విద్యార్థులను అక్కడినుండి తరలించారు.ఆయుష్మాన్ భారత్ దేశంలోలక్షల మందికి ఉచిత 5 లక్షల ఆరోగ్యం అందించే అవకాశం వుంది..మా అభ్యర్థి వినోద్ రావు చాలా నీతివంతమైన వ్యక్తి అటువంటి. నాయకుడిని మీరు గెలిపించి డిల్లీ పంపండి..అలా పంపితే నేను. మళ్లీ వస్తా తప్పకుండా మీ సమస్యలు తీర్చడానికి. కమలం గుర్తుపై ఓటు వేసి వినోద్ రావు ను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నా..

నారాయణమూర్తి మనవడికి జాక్‌పాట్..

ఒక్క రోజులో రూ.4 కోట్లు!

జనంసాక్షి: ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుల్లో ఒకరైన నారాయణమూర్తి ఐదు నెలల మనవడు ఏకాగ్రహ్ రోహన్‌మూర్తి మరింత సంపన్నుడు కానున్నాడు. తాత బహుమానంగా ఇచ్చిన కంపెనీ షేర్ల ద్వారా ఊహ తెలియకముందే కోట్లాది రూపాయలకు యజమానిగా మారిన ఈ చిన్నారి.. ఇప్పుడు మరో రూ.4 కోట్లు ఆర్జించనున్నాడు. దేశంలోనే రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ అయిన ఇన్ఫోసిస్ గురువారం వార్షిక డివిడెండ్ ప్రకటించడమే ఇందుక్కారణం. 2023-24 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసిక ఫలితాలను ఇన్ఫోసిస్ నిన్న ప్రకటించింది. దీంతో పాటు రూ.20 తుది డివిడెండ్, మరో రూ.8 ప్రత్యేక డివిడెండ్ ప్రకటించింది. అంటే ఒక్కో షేరుకు రూ.28 చొప్పున డివిడెండ్‌గా చెల్లించాలని ఇన్ఫీ నిర్ణయించింది. ఇందుకు మే 31 రికార్డు డేట్‌గా పేర్కొంది. ఈ ఏడాది జులై 1న చెల్లింపులు చేయనుంది. అలా నారాయణమూర్తి మనవడైన రోహన్ కూడా డివిడెండ్ రూపంలో రూ.4.2 కోట్లు అందుకోనున్నాడు. నారాయణమూర్తికి ఇన్ఫోసిస్‌లో 0.40 శాతం వాటాకు సమానమైన 1.51 కోట్ల కంపెనీ షేర్లు ఉన్నాయి. అందులో 15 లక్షల షేర్లను ఏకాగ్రహ్‌కు.. నారాయణమూర్తి గత నెల బహుమానంగా ఇచ్చారు. అప్పట్లో ఈ షేర్ల విలువ సుమారు రూ.240 కోట్లు ఉంటుందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. తాత ఇచ్చిన విలువైన బహుమతితో ఏకాగ్రహ్‌కు ఇన్ఫోసిస్‌లో 0.04 శాతం వాటా లభించింది. దీంతో భారత్‌లో అత్యంత పిన్న వయస్కుడైన మిలియనీర్ల జాబితాలో చోటు దక్కించు కున్నాడు. తాజాగా డివిడెండ్ రూపంలో మరో రూ.4 కోట్లు ఆర్జించ నున్నాడు. నారాయణమూర్తి, సుధామూర్తి దంపతులకు ఇద్దరు పిల్లలు. కూతురు అక్షతా మూర్తి, కొడుకు రోహన్ మూర్తి. అక్షతా, రిషి సునాక్‌కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రోహన్ మూర్తి, కోడలు అపర్ణ కృష్ణన్‌ల కుమారుడే ఏకాగ్రహ్.



మెటా ప్లాట్‌ఫామ్స్‌లో ఏఐ..

వాట్సప్‌లో ఇక చిత్రాలూ రూపొందించొచ్చు!



జనంసాక్షి: ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో అడుగుపెట్టింది. వాట్సప్, ఫేస్‌బుక్, మెసెంజర్, ఇన్‌స్టాగ్రామ్ వేదికలకు తన మెటా ఏఐని ఇంటిగ్రేట్ చేసింది. లాలామా 3 లార్జ్ లాంగ్వేజ్ మోడల్ ఆధారంగా పని చేస్తుంది. దీంతో చాట్‌జీపీటీ తరహాలో మెటా ఏఐ చాట్‌బాట్ ఏ ప్రశ్నకైనా చిటికెలో సమాధానం రాబ ట్టొచ్చు. అంతేకాదు వాట్సప్‌లో ఇకపై ఏఐ సాయంతో రియల్‌టైమ్ ఇమేజులను రూపొందించొచ్చని మెటా చెబు తోంది."మెటా ఏఐ సాయంతో టెక్స్ట్ అందిస్తే చాలు సులువుగా ఇమేజ్ జనరేట్ చేయొచ్చు. క్వాలిటీ మిస్ కాకుండా ఫొటోలను యానిమేట్ చేయొచ్చు. ఎవబిజీ.జీతి సాయంతో వెబ్‌లో కూడా ఈ సేవలు వినియోగించుకోవచ్చు" అని జుకర్ బర్గ్ తాజాగా పేర్కొన్నారు. మెటా వెల్లడించిన దానిప్రకారం.. మనం ఊహించుకున్న చిత్రాన్ని టెక్స్ట్ రూపంలో ఏఐ అసిస్టెంట్‌కు తెలిపితే చాలు అదే ఇమేజ్‌ను జనరేట్ చేసేస్తుందన్నమాట. ఉఎఈ మార్చే ఫీచర్ కూడా ఇందులో ఉందని తెలిపింది. ప్రాంప్ట్‌లు, సూచనలను అందిస్తుందని మెటా చెబుతోంది. మరోవైపు తమ వేదికలపై అందిస్తున్న మెటా ఏఐని మరిన్ని దేశాలకు విస్తరిస్తున్నట్లు మెటా తెలిపింది. మన దేశంలోనూ కొందరు యూజర్లకు ఈ ఫీచర్ దర్శనమిస్తోంది. వాట్సప్ చాట్ మెనూలో వివిధ రంగులతో కూడిన వృత్తాకారంలో మెటా ఏఐ ఐకాన్ ఉంటుంది. దీనిపై క్లిక్ చేస్తే 'ఆస్క్ మెటా ఏఐ ఎనీథింగ్' అంటూ ఓ పాప్‌అప్ ఓపెన్ అవుతుంది. కంటిన్యూపై క్లిక్ చేస్తే మెటా ఏఐతో చాట్ మెనూ ఓపెన్ అవుతుంది. ఈ చాట్ మెనూలో వివిధ అంశాలకు సంబంధించిన చాట్‌జీపీటీ తరహాలో ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. రానున్న రోజుల్లో ఈ ఫీచర్ అందరికీ అందుబాటులోకి రానుంది.

నెస్లే ఉత్పత్తులపై ఆరోపణలు..

ఎఫ్ఎస్ఎస్ఏఐకి సీసీపీఏ ఆదేశాలు

దిల్లీ: నెస్లే ఉత్పత్తులపై ఇటీవల వచ్చిన ఆరోపణల్లో వాస్తవాలను తేల్చాలని 'ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియాను కేంద్ర విని యోగదారుల పరిరక్షణ సంస్థ ఆదేశించింది .అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే, వర్ధమాన దేశాల్లో శిశువుల కోసం తయారు చేస్తున్న ఉత్పత్తుల్లో అధిక చక్కెరను ఉపయోగిస్తోందని ఈ సంస్థపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. మరో వైపు కేంద్ర ప్రభుత్వం కూడా ఈ వ్యవహారంపై స్పందించి.. ఎఫ్ఎస్ఎ స్ఏఐకు ఆదేశాలు జారీ చేసింది. వీటిని పరిగణనలోకి తీసుకోవాలని ఈఆాంఎకి లేఖ రాసినట్లు సీసీపీఏ చీఫ్ నిధి ఖరే శుక్రవారం వెల్లడించారు. బాలల హక్కుల పరిరక్షణ జాతీయ కమిషన్ సైతం దీనిపై ఎఫ్ఎస్ఎస్ఏఐకి నోటీసులు జారీ చేసింది. మరోవైపు చక్కెరను గత అయిదేళ్లలో 30 శాతానికి పైగా తగ్గించామని ఆ సంస్థ గురువారం వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే. 'ఎప్పటికప్పుడు మా ఉత్పత్తులను సమీక్షిస్తూ, రీఫార్ములేట్ చేస్తూ చక్కెర స్థాయిలను తగ్గిస్తాం. పోషకాలు, నాణ్యత, భద్రత, రుచి విషయంలో రాజీ పడకుండా చూస్తాం' అని నెస్లే ఇండియా ప్రతినిధి వివరించారు.

గుడ్ల ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 4.1	₹ 4.12

బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

(22 క్యారెట్లు)	(24 క్యారెట్లు)
₹68,150	₹74,340

చెన్నై

(22 క్యారెట్లు)	(24 క్యారెట్లు)
₹68,900	₹ 75,160

వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹90,000

బ్రాడ్‌బ్యాండ్ సేవలందించే సంస్థల గురించి తెలుసుకోండిలా

స్మార్ట్‌ఫోన్‌కు మొబైల్ డేటా ఎలానో.. ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ కనెక్టివిటీ అంతే అవసరంగా మారిపోయింది. ఇంట్లో స్మార్ట్‌టీవీ, సీసీ టీవీ కెమెరాలు వినియోగించాలన్నా బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్ తప్పనిసరి. సాధారణంగా ఏళ్లుగా ఒకే చోట ఉండేవారికి స్థానికంగా ఏయే బ్రాండ్‌బ్యాండ్ సేవలు అందుబాటులో ఉన్నాయో తెలుసుకోవడం సులువే. అదే ఆ పట్టణానికి లేదా ఆ ప్రాంతానికి కొత్తగా వచ్చిన వారైతే ఏ సంస్థలు సేవలందిస్తున్నాయో తెలుసుకోవడం కష్టం. అందుకోసం ఇరుగుపొరుగు వారిని వాకబు చేయాల్సిందే. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంచార్‌సాథీ పోర్టల్‌లో ఈ సమాచారం లభిస్తుంది. వెబ్‌సైట్ ఓపెన్ చేసి కాస్త దిగువకు వెళ్తే నో యువర్ వైర్‌లైన్ ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ అనే ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేశాక మీ ఏరియా పిన్ కోడ్ ఎంటర్ చేస్తే ఆ ప్రదేశంలో ఏయే సంస్థలు బ్రాడ్‌బ్యాండ్ అంది స్తున్నాయో తెలుస్తుంది. కంపెనీ పేరు, ఇ-మెయిల్, సంప్రదించాల్సిన ఫోన్ నంబర్, వెబ్‌సైట్ కనిపి స్తాయి. అందులో జియో, ఎయిర్‌టెల్, బీఎస్ ఎన్ ఎల్, యాక్ట్ వంటి గృహ అవసరాలకు ఫైబర్ నెట్ సేవలందించే సంస్థలతో పాటు వాణిజ్య అవస్రాలకు కనెక్షన్లు ఇచ్చే వాటి వివరాలూ దర్శనమిస్తాయి. దాంతో సులువుగా మీకు నచ్చినది బుక్ చేసుకోవచ్చు.

నష్టాలకు బ్రేక్

599 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాల నుంచి బయటపడ్డాయి. ఉదయం ప్రతికూలంగా ప్రారంభమైన సూచీలు.. మధ్యాహ్నం తర్వాత పుంజుకున్నాయి. దీంతో నాలుగు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. పశ్చిమాసియాలో ఇజ్రాయెల్- ఇరాన్ నడుమ నెలకొన్న ఘర్షణ వాతావరణం వల్ల గత కొన్ని రోజులుగా స్టాక్ మార్కెట్లు పడుతూ వస్తున్నాయి. అయితే, తమ దేశం భూభాగంపై తాజాగా జరిగిన పేలుడు ఘటనలకు ప్రతీకార దాడులు చేయబోమంటూ ఇరాన్ పేర్కొనడంతో మదుపరులు ఊపిరి పీల్చుకున్నారు. ఇది సూచీల పరుగుకు కారణమైంది. ఉదయం 71,999.65 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. మధ్యాహ్నం వరకు అదే పంథాలో కొనసాగింది. తర్వాత ఒక్కసారిగా పుంజుకుంది. ఇంట్రాడేలో 71,999.65- 73,210.17 పాయింట్ల మధ్య చలించింది. చివరికి 599 పాయింట్లు లాభపడి 73,088.33 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 151 పాయింట్లు లాభపడి 22,147 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.46గా ఉంది. సెన్సెక్స్‌లో బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, మారుతీ లాభపడ్డాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీ, నెస్లే ఇండియా, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ, టాటా మోటార్స్ నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ రకం బ్యారెల్ చమురు ధర 86.35 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

ఓపెన్ ఏఐకి భారత్‌లో తొలి ఉద్యోగి

చాట్‌జీపీటీ మాతృ సంస్థ ఓపెన్‌ఏఐ భారత్‌లో తన తొలి నియామకాన్ని చేపట్టింది. దేశంలో తన కార్యకలాపాలను విస్తృతం చేయాలనుకుంటున్న నేపథ్యంలో ప్రగ్యా మిశ్రాను ప్రభుత్వ సంబంధాల విభాగం అధిపతిగా నియమించింది .గతంలో ట్రూకాలర్‌లో ప్రభుత్వ సంబంధాల విభాగం అధిపతిగా మిశ్రా విధులు నిర్వర్తించారు. అంతకుముందు వాట్సప్‌లోనూ ఆమె పని చేశారు. భారత్‌లో ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఓపెన్‌ఏఐ ఈ నియామకం చేపట్టడం గమనార్హం. గతేడాదిలోనే ఓపెన్‌ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్ ప్రధాని మోదీని కలిసి, ఏఐ సాంకేతికత గురించి కొనియాడారు. ఇతరదేశాల కంటే ముందుగా భారత్‌లోనే చాట్‌జీపీటీని ఎక్కువమంది ఉపయోగించడం ప్రారంభించారని తెలిపారు. మరోవైపు ఏఐ సాంకేతికత వినియోగం పెరుగుతున్న తరుణంలో దీనిపై నియంత్రణ తీసుకురావాలని ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పలు ప్రభుత్వాలు యోచిస్తున్నాయి. ఈ నిబంధనలను అమలుచేసేందుకు ఓపెన్ ఏఐ చేపట్టిన తాజా నియామకం తోడ్పడనుంది.

రాకెట్లను మనుషులపైకి వద్దు.. అంతరిక్షంలోకి పంపిద్దాం

ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణ వేళ మస్క్ శాంతి సందేశం

జనంసాక్షి: ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలతో పశ్చిమాసియాలో మళ్లీ ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ పరిణామాల వేళ ప్రపంచ కుబేరుడు, టెస్లా, స్పేస్‌ఎక్స్ సంస్థల అధినేత ఎలాన్ మస్క్ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. "మనమంతా రాకెట్లను పరస్పరం ప్రయోగించుకోవడం మాని.. అంతరిక్షంలోకి పంపించాలి" అంటూ శాంతియుత పరిస్థితులకు ఆయన పిలుపునిచ్చారు. ఓ రాకెట్ నింగిలోకి దూసుకెళుతున్న ఫొటోను దీనికి జత చేశారు. శుక్రవారం తెల్లవారుజామున ఇరాన్‌లోని అణు కార్యక్రమాలకు కేంద్రంగా ఉన్న ఇస్ఫహాన్ నగరంలో పేలుడు శబ్దాలు వినిపించాయి. దీంతో అధికారులు వెంటనే గగనతల రక్షణ వ్యవస్థలను యాక్టివేట్ చేశారు. గగనతలంలో కన్పించిన అనుమానాస్పద వస్తువులను రక్షణ వ్యవస్థ సమర్థంగా కూల్చివేసిందని, ఆ పేలుడు శబ్దాలు దానివేనని ఇరాన్ అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎలాంటి నష్టం జరగలేదని పేర్కొన్నారు. ప్రస్తుతానికి పరిస్థితులు కాస్త సద్దుమణిగినట్లు తెలుస్తోంది. టెహ్రాన్ ప్రధాన ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలను పునరుద్ధరించినట్లు అక్కడి మీడియా కథనాలు తెలిపాయి. అయితే, ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్‌కు వెళ్లే విమానాలను పలు దేశాలు రద్దు చేశాయి.



కేసీఆర్ బస్సుయాత్ర

కోసం బిఆర్ఎస్ అధికార ప్రతినిధి కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్‌ను కలిశారు. ఈ మేరకు బస్సు యాత్ర వివరాలను వికాస్ రాజ్‌కు వాసుదేవా రెడ్డి అందజేశారు. కెసిఆర్ యాత్రకు తగిన భద్రత కల్పించాలని సిఇఒను కోరారు. యాత్రకు పోలీసుల సహకారం అందించేలా చూడాలని కోరారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అవసరమైతే కేంద్ర బలగాలను మోహరించి ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని వికాస్ రాజ్‌ను కోరినట్లు వాసుదేవరెడ్డి తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని వాసుదేవా రెడ్డి సిఇఒను కోరారు. బస్సు యాత్ర ద్వారా ప్రజలకు కెసిఆర్ భరోసా కల్పిస్తారన్నారు. పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని వాసుదేవరెడ్డి ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలే ప్రధాన అస్త్రాలుగా బిఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల ప్రచారం చేపట్టనుంది. ఇదే సమయంలో పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లబ్దిని వివరించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది.

పాలస్తీనాకు అమెరికా అడ్డుపుల్ల

ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వ తీర్మానానికి వీటో పవర్ వాడిన అమెరికా

జనంసాక్షి: ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వాన్ని కల్పించాలని కోరుతూ పాలస్తీనా ప్రవేశపెట్టిన తీర్మాణాన్ని అమెరికా అడ్డుకుంది. తీర్మానంపై ఓటింగ్ సమయంలో అగ్రరాజ్యం అమెరికా వీటో పవర్‌ను వినియోగించింది. 193 దేశాలు సభ్యతం గల ఐరాసలో పాలస్తీనాకు శాశ్వత సభ్యత్వం కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానంపై గురువారం భద్రతా మండలిలో ఓటింగ్ జరిగింది. ఈ ఓటింగ్ సందర్భంగా 12 కౌన్సిల్ సభ్యదేశాలు పాలస్తీనా తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశాయి. ఇక.. బ్రిటన్, స్విట్జర్లాండ్ దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. అమెరికా వీటో ఉపయోగించటంతో ఈ తీర్మానం వీగిపోయింది. 'రెండు దేశాల సమస్య పరిష్కారానికి అమెరికా ఎప్పుడూ మద్దుతు ఇస్తుంది. ఈ ఓటు పాలస్తీనా ప్రత్యేక దేశానికి వ్యతిరేకమైంది కాదు. అయితే ఇరు దేశాల మధ్య పత్యక్ష చర్చల ద్వారా మాత్రమే సమస్యకు పరిష్కారం లభిస్తుంది' అని యూఎన్‌లో యూఎస్ డిప్యూటీ రాయబారి రాబర్ట్ వుడ్ భద్రతామండలికి తెలిపారు. తీర్మానాన్ని అమెరికా వీటో చేయటంపై పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ తీవ్రంగా ఖండించారు. 'పాలస్తీనా శాశ్వత సభ్యత్వానికి సంబంధించిన తీర్మానాన్ని అమెరికా వీటో చేయటం చాలా అనైతికం, అన్యాయం' అని అన్నారు. 'ఈ తీర్మానంపై ఆమోదం పొందలేదనే విషయం పాలస్తీనా ప్రయత్నాన్ని తగ్గించదు. అదే విధంగా పాలస్తీనా సంకల్పాన్ని ఓడించదు. మా ప్రయత్నం ఆగదు' అని యూఎన్‌లో పాలస్తీనా రాయబారి రియాద్ మన్సూర్ ఒకింత భావోద్వేగంతో అన్నారు.

స్కాట్లాండ్‌లో ఇద్దరు భారత విద్యార్థుల మృతి

విదేశాల్లో ఉన్నత చదువులకోసం వెళ్లిన భారతీయ విద్యార్థుల వరుస మరణాలు తల్లిదండ్రులకు తీరని కడుపుశోకాన్ని మిగుల్చుతోంది. తాజాగా స్కాట్లాండ్‌లో ఇద్దరు తెలుగు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. స్కాట్లాండ్‌లోని ఓ పర్యాటక ప్రదేశంలో ఇద్దరు భారతీయ విద్యార్థులు ప్రమాదవశాత్తూ నీట మునిగి చనిపోయారు. బుధవారం సాయంత్రం జరిగిన దురదృష్టకర సంఘటనలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు భారతీయ విద్యార్థులు మునిగిపోయారని వారి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని లండన్‌లోని భారత హైకమిషన్ ప్రతినిధి వెల్లడించారు. వీరిని డూండీ యూనివర్సిటీలో మాస్టర్స్ చేస్తున్న చాణక్య బొలిశెట్టి (22), జితేంద్రనాథ్ కరుటూరి (27)గా గుర్తించారు. వాటర్‌ఫాల్స్‌కు పాపులర్ అయిన లిన్ ఆఫ్ తుమ్మెల్ జలపాతం వద్ద వీరిద్దరూ దుర్మరణం పాలయ్యారు. అత్యవసర సేవల ద్వారా ఇద్దరి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. డూండీ యూనివర్సిటీలో చదువుతున్న నలుగురు స్నేహితులు ట్రెక్కింగ్ చేస్తుండగా, ప్రమాద వశాత్తూ ఇద్దరు నీటిలో పడి మునిగిపోయారు. దీంతో మిగిలిన ఇద్దరు విద్యార్థులు ఎమర్జెన్సీ సర్వీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు, అగ్నిమాపక, అంబులెన్స్‌లు ఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాయి. కాగా భారత కాన్సులేట్ జనరల్ విద్యార్థుల కుటుంబాలకు సమాచారం అందించింది వారికి తగిన సహాయాన్ని అందిస్తోంది. అలాగే ఒక కాన్సులర్ అధికారి బ్రిటన్‌లో నివసిస్తున్న విద్యార్థి బంధువును కలిశారు. అటు డూండీ విశ్వవిద్యాలయం కూడా తగిన సాయాన్ని హామీ ఇచ్చింది. పోస్ట్‌మార్టం అనంతరం వారి మృతదేహాలను భారత్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు

జాతీయం అంతర్జాతీయం

జనంసాక్షి

నాలుగు నెలల్లో 80 మంది మావోయిస్టుల మృతి

125 మంది అరెస్టుకేంద్ర హోం శాఖ నివేదిక వెల్లడి

దిల్లీ: ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది దాదాపు 80 మంది మావోయిస్టులు మృతిచెందారని, 125 మందికి పైగా అరెస్టు కాగా, 150 మంది లొంగిపోయారని కేంద్ర హోంశాఖ గురువారం తెలిపింది. దేశంలో 2004-14తో పోలిస్తే 2014-23లో వామపక్ష తీవ్రవాద హింస 52 శాతం, మరణాల సంఖ్య 69శాతం తగ్గాయని పేర్కొంది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు ఆపరేషన్‌లు చేపట్టాలని గతేడాది కేంద్ర మంత్రి అమిత్ షా భద్రతా బలగాలకు నిర్దేశించడంతో శక్తిమంతమైన మావోయిస్టు వ్యతిరేక కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో డీజీపీలు, సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్‌ల డైరెక్టర్ జనరల్‌లు, ఇండో-టిబెటియన్ బార్డర్ పోలీసులు, ఇంటెలిజన్స్ బ్యూరో అధికారులున్నారు. ముందస్తు ఆపరేషన్‌ల ఫలితం ఇప్పుడు కనిపిస్తోందని అధికారి ఒకరు తెలిపారు.

మళ్లీ తడబడ్డ బైడెన్

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు బైడెన్ మళ్లీ తడబడ్డారు. రెండో ప్రపంచ యుద్ధంలో తన మావయ్యను నరమాంస భక్షకులు తినేశారంటూ ఆయన చేసిన ప్రసంగంతో మరోసారి బైడెన్ జ్ఞాపకశక్తిపై సందేహాలు లేవనెత్తుతున్నాయి. బుధవారం పిట్స్‌బర్గ్‌లో అధ్యక్షుడు మాట్లాడుతూ తన మావయ్య సెకండ్ లెఫ్టినెంట్ ఆంబ్రోస్ జె. ఫినెగన్ జూనియర్‌ను పపువా న్యూగినియాలో నరమాంస భక్షకులు తినేశారని పేర్కొన్నారు. 1944లో న్యూగినియా ఉత్తరతీరంలో ఆంబ్రోస్ ప్రయాణిస్తున్న విమానం కూలింది. ఆ ఘటనలో ఆంబ్రోస్‌తో పాటు మరో ఇద్దరు చనిపోయారు. మృతదేహాలు లభ్యం కాలేదు. దీనిపై బైడెన్ "న్యూగినియాలో అప్పట్లో నరమాంస భక్షకులు చాలా మంది ఉండేవాళ్లు" అని అన్నారు. అమెరికా సైనిక రికార్డులు మాత్రం ఈ విషయాన్ని ధ్రువీకరించడం లేదు.



జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
20 ఏప్రిల్ 2024
తెలంగాణ

బండి సంజయ్‌కి ఈటెల వర్గం సహకరించేనా...?

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19 (జనంసాక్షి): కరీంనగర్ పార్లమెంటు భాజపా అభ్యర్థిగా బరిలో ఉన్న ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ గెలుపుకు హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటెల రాజేందర్ వర్గం సహకరిస్తుందా లేదా చూడాలి. బండి సంజయ్ ఈటెల మధ్య విభేదాలు రావడంతో హుజురాబాద్ నియోజకవర్గంలో కొంతమేర ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుంది.హుజరాబాద్ నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసుకున్న ఈటల రాజేందర్ ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నప్పటికీ తన సొంత నియోజకవర్గంలో తన పాత క్యాడర్ను కాపాడుకుంటున్నాడు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం నుండి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ ప్రజల్లో ఆయనపై అభిమానం తగ్గలేదు. ఆయన ఎమ్మెల్యేగా ఓటమి చెందగా ప్రస్తుతం బిజెపి పార్టీ నుండి మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిగా తన ప్రచారాన్ని ముమ్మరంగా చేస్తున్నాడు.కరీంనగర్ బిజెపి ఎంపీ అభ్యర్థిగా ఉన్న బండి సంజయ్ కూడ ప్రచారంలో దూసుకు వెళ్తూ గెలుపు లక్ష్యంగా ముందుకు వెళుతున్నాడు. నియోజకవర్గంలో సుమారు రెండు లక్షల పైచిలుకు ఓట్లున్న ఈటెలకు సుమారు 80 వేల నుండి లక్ష వరకు ఓటు బ్యాంకు వుంది. ప్రస్తుతం పరిస్థితుల్లో కేంద్రంలో మోడీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా బండి సంజయ్ ఉండాలని యువత బలంగా కోరుకుంటుంది.

అయితే ప్రత్యర్థుల బల బలాలు అంచనా వేయడం అంత తేలిక కాదు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న పరిస్థితుల్లో ఏ గ్రామంలో చూసినా అంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారు. రోజు రోజుకి కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుండి కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకుంటూ పార్టీ బలిష్టంగా తయారవుతుంది. ఈ క్రమంలో బండి సంజయ్ లాంటి నాయకుడు ఎంపీ ఎన్నికల్లో గెలవాలంటే గ్రామస్థాయి నుండి క్యాడర్ పని చేయాల్సి ఉంటుంది. ఈటల, బండి సంజయ్ మధ్య భేదాభిప్రాయాలు తారా స్థాయికి చేరాయి. హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపికి ఎక్కువ శాతం ఓట్లు నమోదు కావాలంటే ఈటల మద్దతు ప్రకటిస్తేనే బండి సంజయ్ కి ఈ నియోజకవర్గంలో మెజార్టీ ఓట్లు వస్తాయని స్థానిక రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న క్రమంలో కార్యకర్తల్లో అయోమయ పరిస్థితిలో వున్నారు. ఈటెల రాజేందర్ తన కేడర్ కు ఎలాంటి సూచనలు చేయకపోవడం, తాను మల్కాజిగిరి స్థానంలో పోటీ చేస్తున్న క్రమంలో అక్కడే తను సమయం కేటాయిస్తూ ప్రచారం నిర్వహించుకుంటున్నాడు. బిఆర్ఎస్ పార్టీ నుండి బోయినపల్లి వినోద్ కుమార్ తన ప్రచారాన్ని స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తో కలిసి ప్రచారం నిర్వహిస్తున్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన చోట మోట నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారే పరిస్థితి ఏర్పడుతుంది.కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ అంతా తానై నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ గెలుపు కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు.

బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు
మద్దతుగా భారీ రోడ్ షో ర్యాలీ

పెద్దపల్లి, ఏప్రిల్ 19 (జనంసాక్షి) : పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి బి అర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం(2) నామినేషన్ సెట్లు జిల్లా రిటర్నింగ్ అధికారి ముజామిల్ ఖాన్ కు దాఖలాలు చేశారు. కొప్పుల ఈశ్వర్ నామినేషన్ సందర్భంగా పెద్దపల్లి లోని అంబేద్కర్ చౌరస్తాలో భారీ రోడ్డు షో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్, పెద్దపల్లి జెడ్పీ చైర్ పర్సన్ పుట్ట మధుకర్,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, ఎం ఎల్ సి భాను ప్రసాద్ రావు, మాజీ ఎంపీ బాల్క సుమన్, పెద్దపల్లి నియోజకవర్గం నాయకురాలు దాసరి ఉష మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, కోలేటి దామోదర్ గుప్తా, రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు, చిరుమల్ల రాకేష్, గంట రాములు యాదవ్ కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడిచిన ఇచ్చిన హామీలు అమలు చేయలేదని రైతులకు రెండు లక్షలు రుణమాఫీ 500 బోనస్ ప్రకటిస్తామని , మహిళలకు 2500 రూపాయలు, కళ్యాణ లక్ష్మి కులం బంగారం, పింఛన్లు నాలుగు వేలు పెంచుతామని ఉచిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల తరుణంలో మళ్లీ కాంగ్రెస్కు ఓటేయాలని ఇలా అడుగుతారు అన్నారు. ఇప్పటికైనా ప్రజలు మోసపోవద్దని అప్పుడు తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలిచిందని, పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.అనంతరం కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ నేను సింగరేణి కార్మికునిగా పనిచేసి ప్రజలకు సేవ చేసే భాగ్యం లభించిందని తెలంగాణ ఉద్యమంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తో ఉద్యమంలో పాల్గొని ప్రత్యేక తెలంగాణ సాధించిన ఉద్యమ కెరటం కెసిఆర్ అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఎన్నో పథకాలు పెట్టి , ప్రజల మనిసు గెలిచారని రైతులకు 24 గంటలు కరెంటు, పేద ప్రజలకు పెన్షన్లు, రైతులకు నష్టం జరగకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి చివరి గింజ వరకు కొన్నాం. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం రైతులకు కరెంటు, పంటలు ఎండిపోవడం రైతులను అపార నష్టం చేస్తున్న కాంగ్రెస్ కు ఓటేసి మరొకసారి మోసపోవద్దని తెచ్చుకున్న తెలంగాణలో సుపరి పాలన జరగాలంటే కారు గుర్తుకు ఓటేసి పార్లమెంట్ అభ్యర్థిగా నన్ను గెలిపించాలని సూచించారు.

సమస్త మానవాళికి మార్గదర్శకం ఖురాన్
ఘనంగా ఈద్ మిలాప్ వేడుకలు

పెద్దపల్లి,ఏప్రిల్ 19(జనంసాక్షి) : మానవ జీవన పరమార్థం,సర్వ మానవ సోదర్భావం, సౌభ్రాతృత్వం, రంజాన్ నెలలో ఉపవాసాలు,తదితర విషయాల పై జమాత్-ఇ- ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు ముజామిల్ ఇర్ఫాన్ అధ్యక్షత న పట్టణ అధ్యక్షుడు ఎం.ఎ.హెచ్ జావీద్ ఆధ్వర్యంలో స్థానిక ఎంబీ గార్డెన్ అవరణలో ఈద్ మిలాప్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, జమాత్-ఇ-ఇస్లామీ హింద్ రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ ఆరీఫ్ ఇర్ఫాన్ హాజరయ్యారు.ముందుగా రంజాన్ మాసంలో ఖురాన్ విశిష్టతపై నిర్వహించిన పోటీల్లో గెలిపొందిన ముస్లీం విద్యార్థినీలకు గడ్డం వంశీకృష్ణ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు.అనంతరం జమాత్-ఇ- ఇస్లామీ హింద్ విద్యాశాఖ రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ ఆరీఫ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ భారత దేశము కుల మతాలకు అతీతంగా మానవులు అంతా సమానమేనని,అందరు కరుణ,దయాగుణం, క్షమాగుణంతో మెలగాలని పవిత్ర ఖురాన్ గ్రంధము భోదిస్తున్నదని తెలియపరిచారు. ఈపవిత్ర రంజాన్ మాసంలో రోజూ ఉపవాసం ఉండటం వలన ఆరోగ్యంతో పాటు, దైవభక్తి,ఇతరులపై సమాన భావం కలుగుతుందని పేర్కొన్నారు.పవిత్ర ఖురాన్ గ్రంధము సమస్త మానవాళికి మార్గదర్శకమని వారు తెలిపారు.

కాకా స్ఫూర్తితో
అన్నివర్గాల ప్రజలకు సేవలందిస్తా
పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ

పెద్దపల్లి,ఏప్రిల్ 19(జనంసాక్షి) : భారత దేశంలో మాత్రమే సర్వమత సమ్మేళనం ఉంటుందని,విభిన్న మతాలు మరియు సంస్కృతుల గురించి తెలు సుకోవడానికి మరియు వివిధ రంగాల నుండి కొత్త స్నేహితులను ఏర్పరుచుకోవ డానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.మాజీ కేంద్ర మంత్రి గడ్డం వేంకట స్వామి (కాక) నాలుగు సార్లు పెద్దపల్లి ఎంపీగా,కేంద్ర మంత్రిగా ఈ ప్రాంత ప్రజలకు ఎనలేని సేవలందించారని గుర్తుచేశారు.కాకా స్ఫూర్తితో ఈ ప్రాంత ప్రజలకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజల దాహార్థిని తీర్చేందుకుగాను బోరుబావులను నిర్మించడం తోపాటు అనేక సేవాకార్యక్రమాలను చేపట్టామన్నారు.తాము అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల మద్యే ఉంటూ ప్రజా సేవాచేస్తూనే ఉంటామన్నారు.అన్నివర్గాల ప్రజలకు సేవలందిచాలనే పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచానని ఈ ప్రాంత ప్రజలు తనను ఆదరించి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జమాత్-ఇ-ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షులు ఎం.ఎ.హెచ్.జావీద్,సయ్యద్ అయాజ్,ఇక్బాల్ ఉస్సేన్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్య,కాంగ్రెస్ నాయకులు మందల సత్యనారాయణ రెడ్డి,తాడూరి శ్రీమన్నారాయ,ఎరుకల రమేష్,డాక్టర్ మల్లేశం,ఘన్ శ్యాం శారదా,సయ్యద్ మస్తత్,బొంకూరి కైలాసం,న్యాయవాది మల్లారెడ్డి, రామచంద్ర మిషన్ శిక్షలు రవిందర్ రెడ్డి, బాలసాని సతీష్ గౌడ్, ఉనుకొండ శ్రీధర్ పటేల్ తోపాటు పెద్ద సంఖ్యలోముస్లీంలు,ముస్లీం మహిళలు,హిందూ సోదరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ డిప్లామా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్

పెద్దపల్లి,ఏప్రిల్ 19(జనంసాక్షి) : మే 18 లోపు అర్హత పరీక్ష లేకుండా శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థలో పాలిటెక్నిక్ డిప్లోమా కోర్సులో ప్రవేశం కొరకు అనాథ, నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థ, హైదరాబాద్ నందు పాలిటెక్నిక్ డిప్లమో కోర్సులకు 2024-2025 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పూర్తి చేసినటువంటి తల్లిదండ్రులు కోల్పోయిన (అనాథ) బాలికలు, తల్లి గానీ, తండ్రిని కోల్పోయిన బాలికలు (పాక్షిక అనాథ), నిరుపేద బాలికలకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని,3 సంవత్సరాల పాటు డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఎంపికైన బాలికలకు ఉచిత విద్య, వసతి కల్పించనున్నట్లు తెలిపారు.ఆసక్తి, అర్హత గల బాలికలు కుల, ఆదాయ (అనాథ బాలికలకు అవసరం లేదు), మరణ దృవీకరణ పత్రములు (అనాథ బాలికలకు మాత్రమే) బోనఫైడ్, స్టడీ సర్టిఫికేట్, 2 పాస్పోర్ట్ సైజు ఫొటోలతో దరఖాస్తు ఫారంనకు సంబంధిత దృవపత్రాలను జతచేసి పెద్దపల్లి పట్టణం నందు శ్రీనివాస థియెటర్ ఎదురుగా గల బాల రక్షా భవన్ కార్యాలయంలో మే 18వ తేదిలోగా దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 9032427241 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి..
నగరపాలక కమిషనర్ శ్రీనివాస్..

గోదావరిఖని, ఏప్రిల్ 19, (జనంసాక్షి) : రానున్న లోక్ సభ ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ కోరారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ వైద్య కళాశాల, ఆర్ఎఫ్సిఎల్ సంస్థ ప్రాంగణాల్లో వేర్వేరుగా స్వీప్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం, వర్గం, కులం, జాతి , భాష ప్రలోభాలకు, ఒత్తిడులకు లోనుకాకుండా నిర్భీతిగా, నిజాయితీగా ఓటు వేయాలని సూచించారు. ప్రతి ఎన్నికల్లో తాము నిర్భయంగా ఓటు వేయడంతో పాటు తమ తల్లిదండ్రులను , ఉపాధ్యాయులను, బంధు మిత్రులను ఓటు హక్కు వినియోగించుకునేలా అభ్యర్థిస్తామని ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థినీ, విద్యార్థులతో పాటు ఆర్ఎఫ్సిఎల్ ఉద్యోగులు, కార్మికులతో ఈ సంధర్భంగా ప్రతిజ్ఞ చేయించారు.

ఇటుక బట్టీల అక్రమాలపై అధికారుల నిర్లక్ష్యం..
- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య ధ్వజం..

గోదావరిఖని, ఏప్రిల్ 19, (జనంసాక్షి) : అనుమతులు లేని ఇటిక బట్టీలు పట్టించుకోని మైనింగ్ శాఖ అధికారులు, అక్రమంగా మట్టి తరలింపు కళ్ళు మూసుకున్న రెవెన్యూ శాఖ వలస కార్మికులను పట్టించుకోని కార్మిక శాఖ అధికారులు రామగుండం మండలం గోదావరిఖని పరిధిలోని గోదావరినది ప్రక్కనే ఇటుక బట్టీలు, ఉనుక మట్టి, కట్టెలు కాల్చడంతో కలుషితమైన నీళ్లు ఇష్టాను సారంగా ఎలాంటి అనుమతులు లేకుండా పెద్ద మొత్తంలో మట్టి తరలించి పెద్దపెద్ద ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికారులూ పట్టించుకోవడం లేదని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కపురి సూర్య ఆరోపించారు. కోట్లల్లో బిజినెస్ చేస్తున్నారు..కానీ ప్రభుత్వా ఆదాయానికి మాత్రం గండికొడుతున్నారు. అనుమతులు పత్రాలు లేకుండా,అట్టి భూమిని నాల కన్వర్షన్ చేయించకుండా యదేచ్ఛగా వ్యాపారం నిర్వహిస్తూ ఇతర రాష్ట్రాల నుండి వలస కార్మికులను తీసుకొచ్చి చిన్నపిల్లలతో పాటు పనిచేయిస్తున్న యజమాన్యం పట్టించుకోని కార్మిక శాఖ అధికారులు వారికి సరైన సదుపాయాలు విద్య వైద్యం పిఎఫ్ ఈఎస్ఐ జీత పట్టిక రేకుల షెడ్ల నిర్మాణం ఇలా ఎలాంటి సదుపాయాలు లేకుండా వారిని నాన కష్టాలు పెడుతూ వారిపై పని భారం మోపుతూ వారి కష్టాన్ని రక్తంలా దోచుకుంటున్న బట్టి యజమాన్యాలు లారీలల్లో ట్రాక్టర్లలో దూర ప్రాంతాలకు ఇటిక తరలిస్తున్న, ఎలాంటి ట్యాక్సీలు లేకుండా తరలిస్తున్న కళ్ళు మూసు కొని చూస్తున్న అధికారులు. ప్రభుత్వానికి రావాల్సిన కోట్లాది రూపాయల ఆదాయాన్ని గండి కొడుతున్న యజమానియాలపై సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇకనైనా అధికారులలో చలనం కలిగి సంబంధిత బట్టీలపై యజమాన్యంపై సమగ్ర విచారణ జరిపి క్రిమినల్ కేసులు పెట్టి వలస కార్మికులకు న్యాయం చేసి ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని కాపాడుతారని మార్కపురి సూర్య ఆశాభావం వ్యక్తం చేశారు.

రిటైర్డ్ కార్మికులకు వెంటనే సీఎంపీఎఫ్ డబ్బులు చెల్లించాలి..
సింగరేణి సీఎండీకి టీఆర్ఎస్‌కేఎస్ లేఖ..

గోదావరిఖని, ఏప్రిల్ 19, (జనంసాక్షి) : సింగరేణిలో రిటైర్డ్ కార్మికులకు సి.ఎం.పి.ఎఫ్. నుండి రావలసిన మొత్తం డబ్బులు, పెన్షన్ వెంటనే చెల్లించేలా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ రీజనల్ సింగరేణి కార్మిక సంఘం (టి.ఆర్.ఎస్.కే.ఎస్.) కేంద్ర అధ్యక్షులు కట్కూరి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేసారు.ఈ మేరకు ఆయన సింగరేణి సి.ఎం.డి.కి ఒక లేఖను సమర్పించారు.కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సి.ఎం.పి.ఎఫ్.ఓ) ఫిబ్రవరి నెల నుండి మొదలుపెట్టిన ఆన్ లైన్ విధానం వల్ల సింగరేణిలో వివిధ కారణాల చేత రిటైర్డ్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆ లేఖలో తెలపారు. సి.ఎం.పి.ఎఫ్. అధికారులు, సింగరేణి అధికారుల మధ్య సమన్వయం లోపించడంతో గత మూడు నెలలుగా సి.ఎం.పి.ఎఫ్. డబ్బులు, పెన్షన్ అందక ఆర్థికంగా ఇబ్బందులకు ఎదుర్కోవడమే కాకుండా మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అయన ఆ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు సంబందించిన క్లైమ్స్ ను ఫిబ్రవరి నుండి ఆన్‌లైన్‌లో సమర్పించాలని నిర్ణయించిన సి.ఎం.పి.ఎఫ్. సంస్థ అందుకు సంబందించిన సాంకేతికత పరమైన సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని ఆయన ఆ లేఖలో విమర్శించారు. సింగరేణి యాజమాన్యం కుడా ఉద్యోగుల క్లైమ్స్ ను ఆన్ లైన్ లో సమర్పించడానికి కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేసుకోవడంలో సరిఅయిన శ్రద్ధ చూపలేదని పర్యవసనంగా మాజీ ఉద్యోగులు ఇబ్బందుల పాలవుతున్నారని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులు పదవీ విరమణ చెందిన రోజుననే వారికి రావలసిన టర్మినల్ బెనిఫిట్స్ చెల్లించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ప్రచారం చేస్తున్న యాజమాన్యం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించి రిటైర్డ్ అయిన కార్మికులకు వెంటనే సి.ఎం.పి.ఎఫ్. డబ్బులు, పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌ను ఆయన ఆ లేఖలో డిమాండ్ చేశారు.

గంజాయి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం
- నెల రోజుల్లో 17మంది అరెస్ట్
-మూడు కిలోల గంజాయి స్వాధీనం
-గోదావరిఖని ఏసీపీ మడత రమేష్

యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 19(జనంసాక్షి) : గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో గంజాయి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ అన్నారు. గురువారం రాత్రి టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ బీ. రవీందర్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గంజాయి పండించే రైతుతో పాటు గంజాయి విక్రయిస్తున్న యువకున్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. నెల రోజుల్లో కాలనిలో గంజాయి అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఈ నెల వ్యవధిలో 17మందిని వివిధ ప్రాంతాల్లో ఆదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా గధేగూడ మండలం లకారి గ్రామానికి చెందిన కోవా నాగోరావును, పాలకుర్తి మండలం గుంటూరుపల్లి గ్రామానికి చెందిన గొడిసెల శివ ఆలియస్ రూట్ శివలను అరెస్ట్ చేసినట్టు తెలిపారు. వీరి వద్ద నుండి 85వేల రూపాయల విలువగల మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. యువత గూట్కా, గంజాయి, మద్యపానం వంటి చెడు వ్యసనాలకు అలవాటు పడి చెడు మార్గంలో వెళ్లుతున్నారని అన్నారు. ఇలాంటి నిషేధిత మత్తు పానీయాలపై గట్టి నిఘా ఏర్పాటు చేసి ఆదుపులోకి తీసుకవస్తున్నామన్నారు. అలాగే యువతకు మోటార్‌బైక్‌లు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. యువత ట్రిబుల్ రైడింగ్‌లో పట్టుబడితే మోటార్‌బైక్‌తోపాటు కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఆనంతరం తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కో టిక్స్ బ్యూరో పోస్టరు ఆవిష్కరించారు. గంజాయి విక్రయేత ముఠాను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన ఎస్సైలు సీహెచ్. సనత్ కుమార్, ఎస్. వెంకటేష్, సిబ్బంది ఓడేటి కృష్ణారెడ్డి, జే. రమేష్, కే. వెంకటస్వామి, సీహెచ్. రాంచందర్‌లను ఏసీపీ అభినందించి బహుమతులు అందజేశారు. ఎన్నికల సందర్భంగా కోడ్ అమలులో వున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనవసరంగా గొడవలు పెట్టుకోవద్దని, సోషల్ మీడియాలో అనవసరమైన ఏలాంటి రాజకీయ పోస్టులను, అవమానపరిచే విధంగా పోస్టులను చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కమాన్‌పూర్ ఎస్సై చంద్రశేఖర్, సిబ్బంది ఎఎస్సై జలీల్, రాజయ్య, ఎం. సంజీవ్, ఎండీ ఇమ్రాన్, ఎన్. నరేష్, ఇమ్రాజో,పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగాల ద్వారా దిగుబడి అంచనా
ముఖ్య ప్రణాళిక అధికారి జి.రవిందర్

పెద్దపల్లి,ఏప్రిల్ 19(జనంసాక్షి) : పంట కోత ప్రయోగాల ద్వారా దిగుబడి అంచనా వేయడం జరుగుతుందని ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్ తెలిపారు.శుక్రవారం డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ ఉప సంచాలకులు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వరి పంట కోత ప్రయోగాలను ధర్మారం మండలంలోని రాచపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 397 లోని పి.లక్ష్మయ్య పొలంలో నిర్వహించడం జరిగింది.పంట పొలంలో ఎంపిక చేసిన భూభాగంలో వరి పంటను 5 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పుతో పంటకోత ప్రయోగం నిర్వహించడం జరిగిందని, ఇందులో 24 కిలోల 250 గ్రాముల దిగుబడి వచ్చిందని అన్నారు.అనంతరం గ్రామంలో ఐకెపి సెంటర్ ను పరిశీలించి దిగుబడుల వివరాలు, తేమ శాతం, ధరల వివరాలు తెలుసుకొన్నారు.అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న ఆటోమేటిక్ వెథర్ స్టేషన్ ను పరిశీలించడం జరిగింది. అంతేకాకుండా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో ఉపగణాంక అధికారులు, మండల ప్రణాళిక అధికారులతో సమావేశం నిర్వహించి అన్ని పంట కోత ప్రయోగాలు సూపర్విజన్ చేయాలని, ఇందులో వెరైటీలు, ధరలు అడిగి తెలుసుకోవాలని ఇట్టి ధాన్యము వినియోగం ఏ విధంగా జరిగిందో కూడా తెలుసుకోవాలని, యాన్యువల్ సర్వే ఆఫ్ ఇండియా ఇండస్ట్రీస్ కు సంబంధించిన సర్వే ప్రగతి నివేదికలు పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉపగణాంక అధికారులు శ్యాంసుందర్, నగేష్, లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, గురువయ్య, షబానా,మండల ప్రణాళిక, స్టాటిస్టిక్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

'స్కిల్ డెవలప్మెంట్ ఉచిత కోచింగ్'ను..
- సద్వినియోగం చేసుకోండి ఆర్‌జీ-1 ఏరియా జీఎం శ్రీనివాస్..

గోదావరిఖని, ఏప్రిల్ 19, (జనంసాక్షి) : సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో 'స్కిల్ డెవలప్మెంట్' కోర్సులపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఇందుకు సంబంధించిన అర్హత గల నిరుద్యోగుల యువతి, యువకుల నుండి దరఖాస్తులను కోరడమైనదని ఆర్‌జీ-1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. సింగరేణి పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొత్తం 38 వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వబడునని, ఇందులో కాస్మోటాలజీ (మహిళలు), డ్రోన్ టెక్నీషియన్, సోలార్ టెక్నీషియన్, సెల్ టెక్నీషియన్, టూవీలర్ మెకానిక్, ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ డిటిపి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కోర్సులతో పాటు మొత్తం 38 కోర్సులకు దరఖాస్తు కోరటం జరిగింది. కాస్మోటాలజీ కోర్సుకు ఏలాంటి విద్యా అర్హత అవసరం లేదని, ఇతర కోర్సులకు డిగ్రీ, డిప్లామా

నాకు ఆ రూల్ నచ్చలేదు: రోహిత్ శర్మ

ఐపీఎల్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌పై భారత సారథి, ముంబై ఇండియన్స్ సీనియర ఆటగాడు రోహిత్ శర్మ షాకింగ్ కామెంట్స్ చేశాడు. 2023 నుంచి ఈ రూల్ అమలు చేస్తున్న విషయం తెలిసిందే. కాగా దీని వల్ల ప్రతీ జట్టు మ్యాచ్ పరిస్థితిని బట్టి ఇంపాక్ట్ ప్లేయర్‌ను ఆడిస్తారు. పిచ్ అనుకూతను బట్టి ఇంపాక్ట్ ఆటగాడిగా తీసుకుంటారు. అయితే ఈ నిబంధన వల్ల చాలా జట్లు ప్రయోజనం పొందుతున్నాయి. కానీ ఈ రూల్‌పై రోహిత్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఆల్‌రౌండర్లు బౌలింగ్ చేయలేకపోతున్నారు.. ఈ మేరకు తాజాగా దీనిపై మాట్లాడిన హిట్ మ్యాన్.. ఈ నిబంధన వల్ల శివమ్ దూబె, వాషింగ్టన్ సుందర్ వంటి ఆల్ రౌండర్లు బౌలింగ్ చేయలేకపోతున్నారని చెప్పాడు. ఇది భారత క్రికెట్‌కు అంత మంచిది కాదన్నాడు. 'ఆల్‌రౌండర్ల ఎదుగుదలకు ఈ రూల్ అడ్డంకిగా మారిందని భావిస్తున్నా. ఎందుకంటే క్రికెట్‌ను ఆడించాల్సింది 11 మందితోనే. 12 మంది కాదు. నాకు ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ నచ్చలేదు. ప్రేక్షకులకు వినోదాన్ని అందించడం కోసం ఇలా చేస్తున్నారు. కానీ, క్రికెట్ కోణంలో పరిశీ లిస్తే.. సరైనది కాదు. నేను మీకు చాలా ఉదాహరణలు చెప్పగలను. వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబె వంటి వారు బౌలింగ్ చేయడం లేదు. ఇది మాకు (భారత జట్టు) మంచిది కాదు' అని రోహిత్ అన్నా డు. ఇదిలావుంటే ఈ సీజన్‌లో ముంబై ఆటతీరుపై స్పందిస్తూ.. 'ఇన్నేళ్ల ఐపీఎల్ చరిత్రలో ముంబైకి ఇలాంటి పరిస్థితి కొత్తేమీ కాదు. ఈ సీజన్‌లో పేలవంగా ఆరంభిం చినా ప్రస్తుతం పరిస్థితులు మారుతున్నాయి. కొత్త ఆటగాళ్లు జట్టు లోకి వచ్చినప్పుడు ఇలా జరుగుతుందంటూ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.

హార్థిక్ పాండ్యాను పట్టించుకోని ఆకాశ్ మధ్వాల్

ఐపీఎల్-2024లో పంజాబ్ కింగ్స్- ముంబై ఇండియన్స్ మధ్య మ్యాచ్ ఆఖరి వరకు తీవ్ర ఉత్కంఠ రేపింది. చివరి ఓవర్ వరకు ఇరు జట్ల మధ్య విజయం ఊగిసలాడిన ఆఖరికి ముంబై వైపు మొగ్గు చూపించింది. ఫలితంగా హార్దిక్ సేన ఈ సీజన్‌లో ఎట్టకేలకు మూడో విజయాన్ని నమోదు చేసింది. అయితే, గురువారం నాడు జరిగిన ఈ మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో చోటు చేసుకున్న ఓ ఆసక్తికర ఘటన సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. కాగా, చండీగడ్‌లోని ముల్లన్‌పూర్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ తొలుత బౌలింగ్ చేసింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై సూర్యకుమార్ యాదవ్ హాఫ్ సెంచరీ(78) సాధించగా.. రోహిత్ శర్మ (36), తిలక్ వర్మ(18 బతుల్లో 34-నాటౌట్) రాణించడంతో ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. ఇక, లక్ష్య ఛేదనకు దిగిన పంజాబ్ కింగ్స్ 14/4 స్కోరుతో తేలికగా మ్యాచ్‌ను ముంబైకి ఇచ్చేస్తుంది అనుకునే సమయంలో పంజాబ్ హీరోలు శశాంక్ సింగ్(25 బంతుల్లో 41), అశుతోశ్ శర్మ(61) రెచ్చిపోవడంతో.. ముంబై జట్టుకి చెమటలు పట్టించారు. ఓ దశలో మ్యాచ్‌ను పంజాబ్ వైపు తిప్పేశారు అనే అనుమానం వచ్చింది. టెయిలెండర్ హర్‌ప్రీత్ బ్రార్(21) పోరాడిన ఫలితం లేకపోయింది. చివర్లో హర్షల్ పటేల్(1 నాటౌట్)తో పాటు కగిసో రబడ క్రీజులో ఉండగా ఆఖరి ఓవర్‌లో పంజాబ్ విజయ 12 పరుగులు కావాల్సి వచ్చింది. ఈ క్రమంలో ముంబై ఇండియన్స్ సారథి హార్దిక్ పాండ్యా పేసర్ ఆకాశ్ మధ్వాల్ తో బౌలింగ్ వేయించాడు. చావో రేవో తేల్చుకోవాల్సిన స్థితిలో.. తీవ్ర ఒత్తిడి నడుమ ఆకాశ్ మధ్వాల్ ఫీల్డ్ సెట్ చేసే సమయంలో మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ దగ్గరకు వెళ్లి సలహాలు తీసుకున్నాడు. కానీ, అదే సమయంలో హార్దిక్ పాండ్యా ఏదో చెప్పడానికి ప్రయత్నిస్తున్నా ఆకాశ్ పెద్దగా పట్టించుకోలేదు.. రోహిత్‌తో చాలా సేపు ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది.

ధోని బ్యాటింగ్‌కు వస్తే టీవీలు పగిలిపోతాయ్

చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని గురించి సౌతాఫ్రికా స్టార్ బౌలర్ డేయిల్ స్టెయిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 42 ఏళ్ల వయసులోనూ తగ్గేదేలే అంటూ అద్భుతమైన బ్యాటింగ్ చేస్తున్నాడని పేర్కొన్నారు. ఇక, వింటేజ్ ధోనిని గుర్తుచేస్తూ ఐపీఎల్-2024లోనూ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో విరుచుకుపడుతున్నాడు.. నిజానికి ఎంఎస్ ధోనిని చూసేందుకే చాలా మంది స్టేడియాలకు వెళ్తున్నారు.. ధోని బ్యాటింగ్‌కు వస్తున్నాడంటే టీవీలకు అతుక్కుపోయేవాళ్లు కోట్ల మంది ఉన్నారు.. అందులో నేనూ కూడా ఒకడినే అని డేయిల్ స్టెయిన్ చెప్పారు. ఐపీఎల్‌తో ఇక్కడ మాత్రమే కాదు.. సౌతాఫ్రికాలో నాలాంటి ఎంతో మందికి ఎనలేని సంతోషాన్ని ఇస్తున్నాడు అని డేయిల్ స్టెయిన్ పేర్కొన్నారు. నిజంగా చెప్పాలంటే నేను ఎక్కువగా టీవీ చూడను.. ఐపీఎల్ సమయంలో మాత్రం సీటుకు అతుక్కుపోతానన్నారు. కానీ నా గర్ల్‌ఫ్రెండ్ టీవీ పగిలిపోతుందని అంటుంది.. ఎందుకంటూ ఎప్పుడూ అది.. ఐపీఎల్‌కు స్టక్ అయిపోయి ఉంటుంది లెండి అని అతడు చెప్పుకొచ్చాడు. నేను ఎంఎస్ ధోని షాట్లు చూస్తూ ఎంజాయ్ చేస్తున్నాను.. ఓ అభిమానిగా ఆ కోణంలోనే ధోని ఆటను ఎంజాయ్ చేస్తున్నా.. అతడు కొట్టే ప్రతీ షాట్‌ను ఆస్వాదిస్తాను.. నిజం చెప్తున్నా తన ఇన్నింగ్స్ చూసినప్పుడల్లా నాకు ఎంతో ఆనందం వేస్తుందని స్టెయిన్ తెలిపారు. అయితే, ధోనిని మిడిలార్డర్‌లో బ్యాటింగ్ కు తీసుకు వస్తే ఇంకా బాగుంటుంది కదాని డేయిల్ స్టెయిన్ కోరారు. ఇక, ఇవాళ లక్నో సూపర్ జెయింట్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్ తలపడబోతుంది.. స్టెయిన్ వ్యాఖ్యలకు ఫిదా అవుతున్న మహేంద్ర సింగ్ ధోని అభిమానులు.. మా మనసులోని మాట నువ్వు చెప్పావు అని కామెంట్స్ చేస్తున్నారు. తలా ఫినిషర్‌గా కాకుండా మిడిలార్డర్‌లో వస్తే మరిన్ని మెరుపులు చూడొచ్చని పేర్కొంటున్నారు. అయితే, అదే సమయంలో ధోని మోకాలి నొప్పిని గుర్తు చేసుకుంటూ.. తలా అలా క్రీజులోకి వచ్చి ఒక్క షాట్ ఆడినా సంతోషమేనంటున్నారు. సీఎస్‌కే ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఆడిన ఆరు మ్యాచ్‌లలో నాలుగు గెలిచి పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోంది.

ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా బుమ్రా చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులు గెలుచుకున్న పేసర్‌గా అతను రికార్డు సృష్టించాడు. బుమ్రా, ఉమేష్ యాదవ్‌లకు తలో 10 అవార్డులు గెలుచుకున్నారు. ఏబీ డివిలియర్స్ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను గెలుచుకున్నాడు. అతని పేరు మీద 25 అవార్డులు ఉన్నాయి. పంజాబ్ కింగ్స్‌పై ముంబై ఇండియన్స్ అద్భుత విజయం సాధించిన తర్వాత జస్ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. ముంబై విజయం తర్వాత, అతను తన పేరిట ఒక భారీ రికార్డు సృష్టించాడు. ఐపీఎల్ 2024 33వ మ్యాచ్‌లో ముంబై 9 పరుగుల తేడాతో పంజాబ్‌ను ఓడించింది. ఈ సీజన్‌లో ముంబైకి మూడో విజయం. 21 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసిన బుమ్రా ముంబై విజయంలో హీరోగా నిలిచాడు. 32 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టిన గెరాల్డ్ కోయెట్జీ నుంచి అతనికి పూర్తి మద్దతు లభించింది. తన అద్భుతమైన బౌలింగ్‌తో బుమ్రా ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. దీంతో అతను పర్పుల్ క్యాప్ హోల్డర్‌గా కూడా మారాడు. పర్పుల్ క్యాప్ రేసులో అతను 7 మ్యాచ్‌ల్లో 13 వికెట్లతో అగ్రస్థానానికి చేరుకున్నాడు. టోర్నీలో అత్యుత్తమ పేసర్ విషయానికి వస్తే తనకు దగ్గరగా ఎవరూ లేరని మరోసారి నిరూపించుకున్నాడు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా బుమ్రా చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులు గెలుచుకున్న పేసర్‌గా అతను రికార్డు సృష్టించాడు. బుమ్రా, ఉమేష్ యాదవ్‌లకు తలో 10 అవార్డులు గెలుచుకున్నారు. ఏబీ డివిలియర్స్ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను గెలుచుకున్నాడు. అతని పేరు మీద 25 అవార్డులు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 192 పరుగులు చేసింది. అయితే, ముంబై ఇచ్చిన లక్ష్యాన్ని ఛేదించిన పంజాబ్ జట్టు 19.1 ఓవర్లలో 183 పరుగులకు ఆలౌటైంది. బుమ్రా, కోయెట్జీ అద్భుతాలు చేశారు. వారిద్దరూ అశుతోష్ శర్మ తుఫాన్ ఇన్నింగ్స్‌ను చెడగొట్టారు. అశుతోష్ 28 బంతుల్లో 61 పరుగులు చేసి పంజాబ్‌ను తిరిగి పోటీలోకి తీసుకువచ్చాడు. అయితే కోయెట్జీ అతనిని పెవిలియన్ చేర్చి, పంజాబ్ ఆశలకు ముగింపు పలికాడు.

చరిత్ర సృష్టించిన జస్ప్రీత్ బుమ్రా

నాకు ఆర్సీబీ తరపున ఆడాలని ఉంది

ఐపీఎల్ 2024లో లక్నో సూపర్ జెయింట్ కెప్టెన్ కేఎల్ రాహుల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రవీచంద్రన్ అశ్విన్ కు సంబంధించిన యూట్యూబ్ ఛానల్ లో క్రికెట్‌కు సంబంధించిన పలు అంశాలపై ఇద్దరూ చర్చించుకున్నారు. ఈ సందర్భంగా టీమ్ గురించి, అలాగే, హోం గ్రౌండ్ చిన్నస్వామి స్టేడియంలో ఆడటం గురించి ఆసక్తిర విషయాలను తెలిపారు. కర్ణాటకకు చెందిన ఆటగాడిని కావడంతో ఆర్‌సీబీ తరపున ఆడాలనే కోరిక ఉంది అని తన అభిప్రాయాన్ని కేఎల్ రాహుల్ వ్యక్తం చేశాడు. అయితే, ఐపీఎల్ లోకి 2022లో కొత్తగా వచ్చిన లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు సారథ్య బాధ్యతలను కేఎల్ రాహుల్ నిర్వహిస్తున్నారు. టీమ్ ఐపీఎల్ లోకి ఎంట్రీ ఇచ్చిన తొలి ఏడాదే ప్లేఆఫ్స్ కు జట్టును చేర్చి.. తనలోని కెప్టెన్సీగా సత్తా చాటాడు. అయితే, దీనికి ముందు అతను పంజాబ్ కింగ్స్‌కు సారథిగా వ్యవహరించారు. అయితే, 2022లో ఎల్ఎస్‌జీలో కెప్టెన్‌గా చేరాడు. రెండు సీజన్లలో జట్టుకు నాయకత్వం వహించినప్పటికీ.. అతను బహుశా ఈ ఫ్రాంచైజీతో సంతోషంగా లేడు అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవలి కేఎల్ రాహుల్ అశ్విన్ యూట్యూబ్ ఛానల్ లో ప్రకటనతో అర్థం అవుతుంది. ఇక, కేఎల్ రాహుల్ 2013లో ఆర్సీబీ తరపున అరంగేట్రం చేసాడు.. ఆ తర్వాత అతను 2014, 2015లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో కొనసాగాడు. దీని తర్వాత, 2016 సంవత్సరంలో అతను మళ్లీ ట్రేడ్ ద్వారా ఆర్సీబీకి వచ్చాడు. అయితే 2017వ సీజన్‌లో గాయం కారణంగా దూరమయ్యాడు. దీంతో 2018లో ఆర్సీబీ అతడ్ని వేలంలోకి వదిలేసింది. ఇక, పంజాబ్ కింగ్స్ కేఎల్ ను తమ జట్టులో చేర్చుకుంది. 2018 నుంచి 2021 వరకు పంజాబ్‌కు కెప్టెన్ గా ఉన్నారు.. ఆ తర్వాత 2022 సంవత్సరంలో కొత్త ఫ్రాంచైజీ లక్నో సూపర్ జెయింట్స్ రాహుల్‌ను తమ జట్టుకు కెప్టెన్‌గా చేసింది. అప్పటి నుంచి కేఎల్ రాహుల్ లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఐపీఎల్ ఆడుతున్నారు. అతను ఇప్పటి వరకు 124 ఐపీఎల్ మ్యాచ్‌లలో 4, 367 పరుగులు చేయగా.. ఇందులో 4 సెంచరీలు ఉన్నాయి.

సిఐపై విచారణ షురూ

ఖమ్మం, ఏప్రిల్ 19,(జనం సాక్షి): గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో పాటుగా మాజీ డిసిపి బోస్ చెప్పినట్లుగా అనేక తప్పుడు కేసులు బనాయించి వివాదాలు కొని తెచ్చుకున్న సీఐపై విచారణ షురూ అయినట్లు తెలుస్తోంది. "ఆ సిఐ సంగతి మరిచారా" అనే శీర్షిక జనం సాక్షిలో ప్రచురితమైన కథనానికి స్పందించిన జిల్లా పోలీస్ బాస్ దీనిపై సమగ్ర విచారణ కు ఆదేశించినట్లు సమాచారం. ఇప్పటికే స్పెషల్ బ్రాంచ్ అధికారులు వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. ఆ సిఐ వేధింపులకు గురైన బాధితులకు ఫోన్ చేసి వివరాలను సేకరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనిపై మల్టీ జోన్ వన్ ఐజి రంగనాథ్ ఆరా తీస్తున్నట్లు వినికిడి. త్వరలోనే దీనికి సంబంధించిన సమగ్ర సమాచారం ఫైల్ రూపంలో పొందుపరిచి జిల్లా పోలీస్ బాస్ కు ఎస్ బి అధికారులు నివేదికను అందించే అవకాశం ఉంది. అదే జరిగితే ఆ సీఐపై శాఖ పరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నారు.

పార్క్ లో వాకర్సుతో సమావేశమైన
మధుయాష్కి గౌడ్, పట్నం మహేందర్ రెడ్డి

ఎల్బీనగర్ ఏప్రిల్ 19 (జనం సాక్షి) : మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి గారికి మద్దతుగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ గారు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి గారితో కలిసి ఈరోజు ఉదయం సరూర్నగర్ చెరువు వద్ద ఉన్న ప్రియదర్శిని పార్క్ లో మార్నింగ్ వాకర్స్ తో కలిసి వాకింగ్ చేశారు. వారితో సమావేశమై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతు న్న సంక్షేమ పథకాలను వివరించారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. దుర్గంధ భరితమైన సరూర్నగర్ చెరువులో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్ టి పి)ని పునరుద్ధరించి శుద్ధి చేస్తామని, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని వారు వాకర్స్ తో పేర్కొన్నారు. అనంతరం దిల్ షుఖ్ నగర్ కోణార్క్ థియేటర్ గల్లీలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రోడ్ , టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి , పార్టీ నేత ముద్దగోని రామ్మోహన్ గౌడ్ , , శ్రీపాల్ రెడ్డి నాయకులు వెంకటేష్ యాదవ్ , వేణుగోపాల్ యాదవ్, ప్రేమ్ నాథ్ గౌడ్ , శాలిని , శ్రీధర్ గౌడ్, దయానంద్, శ్రావణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం

- లారీని ఢీకొట్టిన కారు
- మహిళ అక్కడికక్కడే మృతి
- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

శంషాబాద్, ఏప్రిల్ 19 (జనంసాక్షి) : ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె. నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కర్నూలు జిల్లా బృందావన్ కాలనీకి చెందిన మాలతి (50)అనే మహిళ తన కూతురు మౌనికతో కలిసి ఎలక్ట్రికల్ కార్ బుక్ చేసుకుని పెద్ద అంబర్పేట్ వెళ్లి అక్కడి నుంచి కూకట్ పల్లి వెళ్తున్నారు. సాయంత్రం 4 గంటలకు హమీదుల్లా నగర్ రెవెన్యూ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు కారులో గచ్చిబౌలి వైపు వెళ్తున్నారు . అయితే శంషాబాద్ సమీపంలోని కిషన్ కూడా వద్ద చట్ట విరుద్ధంగా లారీ టిఎస్ 08 యుఇ 8448 ఆగి ఉంది. గమనించకుండా ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టడంతో. కారు పూర్తిగా ధ్వంసం అయ్యింది. అందులో ప్రయాణిస్తున్న మాలతి అనే మహిళ కారులోని ఇరుక్కుపోయి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె కూతురు మౌనిక డ్రైవర్ నర్సింహా రెడ్డికి తీవ్ర గాయాలు కావడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సమీప శంషాబాద్ లోని హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. కారులో ఇరుక్కున్న శవాన్ని అతి కష్టం మీద బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. వీరంతా కలిసి పెద్ద అంబర్పేట్ లోని అనాథ ఆశ్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎంపీ అభ్యర్థి కాసాని తరపున
కుటుంబ సభ్యుల నామినేషన్ దాఖలు

రాజేంద్రనగర్, ఏప్రిల్ 19 (జనంసాక్షి) : చేవేళ్ల పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి బీ.ఆర్.ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గారి తరపున ఈరోజు శుక్రవారం ఆయన కుమారులు కాసాని వీరేష్, కాసాని సాయి రాజేంద్ర ప్రసాద్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు జి.నాగేందర్ గౌడ్, చినంగి వెంకటేశం ముదిరాజ్, మేకల భిక్షపతి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక ఒక సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు.

మరో రెండు దఫాల్లో నామినేషన్ వేయనున్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేరు మీద ఈ రోజు శుక్రవారం మంచి ముహూర్తం ఉన్నందున ఆయన తరపున కుమారులు కాసాని వీరేష్, సాయి రాజేంద్రప్రసాద్ ఒక సెట్ నామినేషన్ను రాష్ట్ర విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ జి.నాగేందర్ గౌడ్, కేంద్ర మత్స్యకారుల బోర్డు డైరెక్టర్, మాజీ ఎంపీపీ చినంగి వెంకటేశం ముదిరాజ్, సీనియర్ నాయకులు మేకల భిక్షపతి ముదిరాజ్ లతో కలిసి రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంకకు అందేశారు. కాగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మరో దఫాలో ఈ నెల 22న రెండో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ నెల 25న పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు ర్యాలీతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేసేందుకు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు బీఆర్ ఎస్ పార్టీ వర్గాలు తెలిపాయి.

తెలంగాణ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సాయిబాబా

వికారాబాద్ రూరల్ ఏప్రిల్ 19 (జనంసాక్షి) : తెలంగాణ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేద్దామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా పేర్కొ న్నారు శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయి విద్యుత్ ఉద్యోగుల సర్వ సత్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు కరోనా వంటి కష్టకాలంలో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులంద రికీ రక్షణ కల్పించాల్సి న బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు ఈ సందర్భంగా వికారాబాద్ తాండూర్ ప్రాంతాలకు నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు వికారాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్గా యాదగిరి రీజినల్ సెక్రటరీగా మధు అశోక్ రాజు ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భాస్కర్ రెడ్డి వెంకన్న నీలకంఠ రావు జిల్లాలోని ఉద్యోగులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

ఎన్నికల ప్రచారంలో జోరు పెంచిన రంజిత్ రెడ్డి

- ఒకే రోజు ఎనిమిది ప్రదేశాల్లో క్యాంపెయిన్ ఎర్రటి ఎండలోనూ ప్రజల చెంతకు
- తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండలంలో విస్తృత ప్రచారం
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, స్థానిక నాయకులతో ముందుకు సాగుతున్న రంజిత్ రెడ్డి

తాండూరు, ఏప్రిల్ 19 (జనంసాక్షి) : చేవెళ్ళ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి జోరు పెంచారు. టికెట్ ప్రకటించిందే ఆలస్యంగా పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రతి ఊరు, వాడ తిరుగుతున్నారు. ఇప్పటి వరకు అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలు చుట్టేయగా.. దాదాపు ప్రతి నియోజకవర్గంలో బూతు కమిటీల మీటింగ్. ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తూ ముందుకు వెళుతున్నారు. శుక్రవారం తాండూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డితోపాటు బషీరాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో రంజిత్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు బషీరాబాద్ మండలంలోని ఏకాంబరేశ్వర స్వామి వారి దేవస్థానంలో పూజలు నిర్వహించి న తర్వాత స్ట్రీట్ కార్నర్ మీటింగులలో పాల్గొన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని మైల్వార్,ఏక్మమై దామర్చేడ్, నవల్గ, గొట్టిగ కుర్థు కాశింపూర్, మంతటి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించగా.. కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి రంజిత్ రెడ్డి ప్రసంగించారు.

రానున్న రోజుల్లో జరిగే పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని, కాంగ్రెస్ పార్టీ విజయంలో భాగస్వామ్యం కావాలని స్పష్టం చేశారు. కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లు గెలుస్తుందని, ఆ వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటికి ఆరు గ్యారంటీలు తీసుకువస్తుందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని గుర్తు చేయాలన్నారు. కాగా, ఎన్నికల కోడ్ అయిపో యిన వెంటనే రైతులకు రుణమాఫీ జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటూ కష్టపడుతూ చేవెళ్ల నియోజకవర్గం ప్రగతి బాటలు వేస్తామన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభ, ఎంపీపీ అరుణ ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజాపాలనలోకి ప్రకాష్‌గౌడ్

నేడు కాంగ్రెస్ పార్టీలో చేరనున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే?

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 20 మంది టచ్ లో ఉన్నారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్న 24 గంటలలోపే బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే పలువురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. తాజాగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. శుక్రవారం ప్రభుత్వ ముఖ్య సలహదారు వేం.నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. క్యాడర్‌లోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఫోన్ చేస్తూ ఆయన నివాసానికి తరలివెళ్లారు. ఎమ్మెల్యే తో పాటు రాష్ట్ర మైనార్టీ రెసిడెన్షియల్ విభాగం చైర్మన్ ఫయిమ్ ఖురేషి కూడా ఉన్నారు.శుక్రవారం సాయంత్రం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు.

– రాజేంద్రనగర్, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :

రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓటమి తర్వాత పలు ఎమ్మెల్యేలతో పాటు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ప్రతిపక్ష పాత్రలో ఇముడడం ఇష్టం లేక అధికార పార్టీ వైపు మొగ్గు చూపారు. గత ప్రభుత్వంలో పదేండ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న ఆయన జనవరిలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే నివాసంలో భేటీ అయ్యారు. ఆ తర్వాత జనవరి 28న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసారు. ఆ సమయంలోనే ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నట్లు వినిపించిన ఆరోపణలొచ్చాయి. అనంతరం ఆయన తాను పార్టీని వీడబోనని, కేసీఆర్‌తోనే ఉంటానని చెప్పుకొచ్చారు. ఇటీవల కేసీఆర్ చేవెళ్ల బహిరంగ సభకు ముందు బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశంలోనూ పార్టీని వీడబోనని, పార్టీ కష్టకాలంలో ఎంపీ రంజిత్‌రెడ్డి పార్టీ మారడం ఏంటని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే శుక్రవారం రేవంత్ రెడ్డిని కలవడంతోనే నియోజకవర్గం ప్రజలు విస్మయమయ్యారు. గురువారం పలు మీడియా ఛానల్స్‌లో ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే భేటీ కావడంపై ముఖ్యనాయకులు కార్యకర్తలు ఆయన నివాసానికి తరలి వెళ్లారు. సాయంత్రం ఎమ్మెల్యే ఆయన నివాసంలో ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

క్యాడర్‌తో చర్చిస్తా

ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి తనకు ఫోన్ చేయగానే వెళ్లి ఆయనతో భేటీ అయ్యానని, క్యాడర్ లో చర్చించిన తర్వాత నిర్ణయం ప్రకటిస్తానని తెలిపారు. ముఖ్య నాయకుల సమావేశంలో పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే వెంటే ఉంటామంటూ మద్దతు తెలిపినట్లు తెలిసింది. దీంతో శనివారం లేక ఆదివారం బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సమాచారం.

గెలుపే లక్ష్యంగా..

రాష్ట్రంలో అధిక పార్లమెంట్ స్థానాలు సాధించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నారు. కొన్ని రోజుల క్రితం ఎంపీ రంజిత్ రెడ్డి తో మంతనాలు జరిపి స్వయంగా ఆయన నివాసానికి వెళ్లి కాంగ్రెస్ ఎంపీ టికెట్ కేటాయించారు. రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా అందులో నాలుగు బిఆర్ఎస్ స్థానాలు, మూడు కాంగ్రెస్ స్థానాల్లో నలుగురు బిఆర్ఎస్ ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ లోకి చేరడంతో చేవెళ్ల పార్లమెంటుకు బలం చేరే అవకాశం ఉందని రాజకీయ చర్చ జరుగుతోంది. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో 7అసెంబ్లీ స్థానాల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తర్వాత ఆరు లక్షల పైగా ప్రజలున్న ఓట్లతో రాజేంద్రనగర్ నియోజకవర్గం గెలుపులో కీలక పాత్ర పోషిస్తుందని రాజకీయ నాయకులు అంచనా వేస్తున్నారు.

బీజేఎంసీ బీఆర్ఎస్ క్యాడర్‌కు అందని ఆహ్వానం

శుక్రవారం ఎమ్మెల్యే అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ క్యాడర్‌లోని డిప్యూటీ మేయర్‌తో సహా కార్పొరేటర్లకు సీనియర్ నాయకులకు ఆహ్వానం అందలేదు. దీనిపై ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టడంతోనే కొన్ని రోజులుగా బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో బిజెఎంసి బీఆర్ఎస్ క్యాడర్‌పై వారికి పిలుపు లేదని నియోజకవర్గంలోని క్యాడర్ లోని నాయకులు చర్చిస్తున్నారు.

ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న
మోడీని ఓడించాలి

సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) కేంద్ర నాయకులు గోకినపల్లి వెంకటేశ్వరరావు

మహబూ బాబాద్, ఏప్రిల్ 19 (జనంసాక్షి) : ఎన్నో పోరాటాల ఫలితంగా, మరెందరో త్యాగాల స్ఫూర్తితో ఏర్పడిన ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న మోడీ సర్కార్ ను ఓడించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) కేంద్ర నాయకులు గోకినపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. మహబూబాబాద్‌లో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల ఎన్నికల జనరల్ బాడీ సమావేశం జరిగింది. జిల్లా నాయకులు పూనెం ప్రభాకర్, చిర్ర సూరి ల అధ్యక్షతన జరిగిన జనరల్ బాడికి ముఖ్య అతిథిగా హాజరైన వెంక టేశ్వరరావు మాట్లాడుతూ మూడోసారి మోడీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగం అది ఇచ్చిన హక్కులు రద్దు చేయబడ తాయని, మధ్యయుగాల నాటి మూఢవిశ్వాసాలను పెంచే మను:ధర్మాన్ని తీసుకురానున్నారని అన్నారు. పెరిగిన శాస్త్ర సాంకేతిక రంగాల అభి వృద్ధిని చూడ నిరాకరించే అందభక్తులను తయారు చేయడమే మోడీ లక్ష్యమ ని అన్నారు. రాజ్యాంగ సంస్థలైన ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ, దర్యాప్తు సంస్థ లను నిర్వీర్యం చేసి హిందూ భక్తులతో నింపి వేశారని అన్నారు.ప్రతిపక్ష పార్టీలలో ఉన్న నాయకుల ను బెదిరించడానికి అవి నీతి ముద్రలు వేస్తూ, అరెస్టులు చేస్తూ జైలుకు పంపటం సర్వసాధారణం గా మారిందని అన్నారు. ఎంత అవినీతిపరులైన బిజెపిలో చేరితే నీతి మంతులుగా మారు తున్నారని వారిపై ఎలాంటి విచారణలు లేవని తెలిపారు. రాజకీయ రంగంలో ఓటు ద్వారా బిజెపిని ఓడించ గానే సరిపోదని దాని మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ అది చెస్తూన్న విషపు ప్రచారాన్ని అడ్డు కోవాలని ప్రజాస్వామ్య లౌకిక భావాలను పెంపొం దించాలని పిలుపు నిచ్చారు. విప్లవం ద్వారానే ప్రజల సకల సమస్యలు పరిష్కారం అవుతాయి తప్ప ప్రత్యామ్నాయ మార్గాలు లేవని చెప్పారు. సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న, గడ్డం సదానం దం లు మాట్లాడుతూ దేశ సహజ సంపాదను లూటీ చేసి అంబానీ,ఆదానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. వనరుల లూటీకి అడ్డుపడుతున్న ఆదివాసీలను ,నక్సలైట్లను బూటకపు ఎన్ కౌంటర్ల పేరా చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా సహాయ కార్య దర్శి కొత్తపల్లి రవి, జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న,బిల్లకంటిసూర్యం, బోట్ల రాకేష్,బి నరసింహా రావు, మైదంపాణి, అర్వం అశోక్, కె. శివ,డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, ఉడుగుల రాములు, అశోక్, పసునూరి రాజు, ఈక బిక్షం,కత్తుల కొమరయ్య, కె భాస్కర్ రెడ్డి, ఆవుల కట్టయ్య, సేగ్గం యాక య్య, జక్కుల యాకయ్య ఇరుగు అనిల్,ఈరెళ్ళి మల్లేష్, అలవాల నరేష్ ఫైండ్ల యాకయ్య తదితరులు ప్రసంగించారు. మొదట రెండు నిమిషాలు మౌనం పాటించి.అమర వీరులకు జోహార్లు అర్పించారు.

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులను నమోదు చేయాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పకడ్బందీగా నమోదు చేయాలని వరంగల్ ఎస్సి పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమితులైన ధీరజ్ సింగా శుక్రవారం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఐడిఓసి కార్యాలయంలో పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా ఎన్నికల నిర్వహణకు జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ప్రచారాలను టెములు ద్వారా నిశితంగా పరిశీలిస్తున్నామని అన్నారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన అన్ని టీంలు పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. అనుమానాస్పద బ్యాంక్ ఖాతాలపై నిఘా ఉంచామని తెలిపారు. ఎస్ఎస్టి, వివిస్టి, ఎఫ్ ఎస్ టి, అకౌంటింగ్ టీం అధికారులు విధుల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించి నిర్వహించాల్సిన విధులపై అవగాహన. కల్పించామని తెలిపారు. అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతి పైసాను పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద జమ చేయనున్నట్లు ఆయన తెలిపారు. సి విజిల్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ సెంటర్, గ్రీవెన్సు కమిటీ సెంటర్, మీడియా సెంటర్ ఏర్పాటు తదితర విషయాలపై వివరించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ, వివిస్టీ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎంసిఎంసి ద్వారా చెల్లింపు వార్తలు (పెయిడ్ న్యూస్) ప్రకటనలకు, కరపత్రాలు, పోస్టర్లు తదితర ప్రచార సామాగ్రి వ్యయాలను నమోదు చేయాలన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా ప్రతి రోజు దినపత్రికలలో వచ్చే పెయిడ్ న్యూస్ పై దృష్టి సారించాలని సోషల్ మీడియాపై పటిష్ట నిఘా ఉండాలని సూచించారు.

నేడు మెదక్‌కు సీఎం రేవంత్

- **కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామినేషన్ కోసం రాక**
- **మీటింగ్‌ను సక్సెస్ చేయాలి : మంత్రి కొండ సురేఖ**

మెదక్, ఏప్రిల్ 19 (జనంసాక్షి) : మెదక్‌లో శనివారం నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీటింగ్ ను సక్సెస్ చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ ఇన్చార్జి కొండా సురేఖ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సీఎం రేవంత్ రెడ్డి మొదటిసారిగా జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్నారు. సీఎస్ఐ గ్రౌండ్ లో సీఎం రాక కోసం హెలీ ప్యాడ్ స్థలం,రామదాస్ చౌరస్తాలో జరిగే మీటింగ్ ఏర్పాట్లను ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, మల్కాజ్‌గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు తో కలిసి శుక్రవారం పరిశీలించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్ల పనులపై ఆరా తీశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే ధ్యేయంగా తాను మెదక్ ఇన్చార్జి బాధ్యతలు తీసుకున్నానని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎంపీలను గెలిపించేందుకు ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ, రాజ్యసభ సభ్యుడు కేసీ వేణుగోపాల్ మిషన్-15 ఆపరేషన్ గా ముందుకెళ్లాలని ఇదివరకే సూచించారని తెలిపారు. అందులో మెదక్ అభ్యర్థి గెలుపు కూడా ఒకటి అన్నారు. రేపటి సీఎం సభ నీలం మధు గెలుపుపై ప్రభావం చూపనుందన్నారు. సీఎం సభ విజయంతానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి పార్టీ నేతలు నాయకులపై ఉందన్నారు. నామినేషన్ కార్యక్రమంతోపాటు ముఖ్యమంత్రి సభను సక్సెస్ చేయాలని కోరారు. మైనంపల్లి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని అన్నారు. మెదక్ సెగ్మెంట్లో కూడా ఆ పార్టీ మూడో స్థానంలో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం ఎంపీ అభ్యర్థి మధు విజయానికి సంకేతం అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, వివిధ నియోజకవర్గాలు మండలాల కాంగ్రెస్ నేతలు నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్‌లో
పారమిత విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 19 (జనం సాక్షి) : ఇటీవల జరిగిన ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ (ఐటిఓ)లో స్థానిక కొత్తపల్లి మండలం పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అవార్డుల ను కైవసం చేసుకున్నారు. గణితం లో రాష్ట్రస్థాయిలో వెల్ది.హర్షిణి (7వ తరగతి) స్టేట్ 4వ ర్యాంకు, అర్హాన్ లతీఫ్ (8వ తరగతి) స్టేట్ 4వ ర్యాంకు, సామాన్యశాస్త్ర విభాగంలో రాష్ట్రస్థాయిలో యన్.రుషిక (9వ తరగతి) స్టేట్ 7వ ర్యాంకు సాధించి పతకాలు, బహుమ తులు గెలుపొందారని అదేవిధంగా అయిదుగురు విద్యార్థులు స్ఫూర్తి(గణితం), జి.సహస్ర, యస్.సిరి (సామాన్యశాస్త్రం), యశ్మిత్ పటేల్, రిధి పబ్బతి (ఆంగ్లం)లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యా యులు రితేష్ మెహతా తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, రాకేష్, వియుయం ప్రసాద్, వినోద్ రావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్ రాము, గైడ్ టీచర్లు ప్రదీప్ కుమార్, చంద్రమౌళి శర్మ, హరీష్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

15 మంది మైనర్ డ్రైవర్లకు రిమాండ్

- **జువైనల్ హోంకు తరలించిన ట్రాఫిక్ పోలీసులు**

వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 19 (జనం సాక్షి) : ఎలాంటి లైసెన్స్ లు లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 15మంది మైనర్ డ్రైవర్లకు ఒక రోజు జువనైల్ హెూమ్ కి తరలించాల్సిందిగా కోర్టు తీర్పు ఇచ్చింది. వివరాల్లోకి వెళితే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో ఎలాంటి లైసెన్సు లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 38 మైనర్ డ్రైవర్లు గుర్తించి న్యాయమూర్తి ముందు హాజరు పరచగా 15 మంది మైనర్ డ్రైవర్లకు ఒక రోజు జువనైల్ హెూం కు తరలించాల్సిందిగా న్యాయమూర్తి తీర్పును వెల్లడించగా, మరికొద్ది మందికి జరిమానాలు విధించడం జరిగింది. అలాగే గత సంవత్సర కాలంగా ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో ఇప్పటి వరకు 113మంది మైనర్ డ్రైవర్ల ను జువనైల్ హెూమ్ కి తరలించడం జరిగిందని ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ తెలియజేశారు. ఇకనైనా వాహనదారులు తమ పిల్లల యోగక్షేమాలతోపాటు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వాహనాలు అందజేయవద్దని... ఇలాంటి చర్యలకు మైనర్ డ్రైవర్లతో పాటు తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ట్రాఫిక్ ఏసీపీ తెలిపారు.

హుస్నాబాద్‌లో పిచ్చాసుపత్రిని
ఏర్పాటు చేయించండి

- **పొన్నం మతి స్థిమితం లేకుండా మాట్లాడుతున్నారు**
- **కాంగ్రెస్ నాయకులు కూడా భయపడే పరిస్థితి నెలకొంది**
- **బండి సంజయ్‌కు వినతి పత్రం ఇచ్చిన హుస్నాబాద్ తాజా మాజీ సర్పంచులు**

కరీంనగర్, ఏప్రిల్ 19 (జనంసాక్షి) : హుస్నాబాద్‌లో పిచ్చాసుపత్రిని ఏర్పాటు చేయించాలని హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు తాజా మాజీ సర్పంచులు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్‌ను కోరారు. కరీంనగర్ కు విచ్చేసిన పలువురు తాజా మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు బండి సంజయ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.

"అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తరువాత నుండి హుస్నాబాద్ నియోజకవర్గంసహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతూ ఘర్షణ వాతావరణాన్ని స్రుష్టిస్తున్నారు. ముఖ్యంగా మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే శ్రీ పొన్నం ప్రభాకర్ గారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పిచ్చి పిచ్చి చేష్టలతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. రాయలేని భాషలో బూతులు తిడుతున్నారు. సొంత పార్టీ నేతలు కూడా పొన్నం ప్రభాకర్ వద్దకు వెళ్లాలంటనే భయపడే పరిస్థితి నెలకొంది. తన వద్దకు వచ్చే వాళ్లను కూడా కొడుతూ భయపెడుతున్నారు. పొన్నం ప్రభాకర్ తీరును చూస్తుంటే ఆయన మతి స్థిమితం కోల్పోయినట్లుంది. ఆయన మెప్పు పొందేందుకు మరికొందరు కాంగ్రెస్ నేతలు కూడా ఇదే తీరులో వ్యవహరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు.. ఇలాంటి వారికి మానసిక చికిత్స అవసరమని భావిస్తున్నాం. కరీంనగర్ జిల్లా సమీపంలో ఎక్కడా మెంటల్ ఆసుపత్రి లేదు. ఈ నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను ద్రుష్టిలో ఉంచుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలో మెంటల్ ఆసుపత్రిని ఏర్పాటు చేసేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాల్సిందిగా మనవి" అని వినతిపత్రంలో పేర్కొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105